77752

శ్రీరస్తు

దోమకొండ సంస్థానాధిప

రాజా రాజన్న భూపాల శేఖరాస్థానకవిపుంగవ

రాపాక లక్ష్మీపతి కవి విరచిత

శ్రీకృష్ణవిలాసము


ఇది

శ్రీమంతః రాజా రాజేశ్వర రావు బహద్దరు వర్మ

సంస్థాన్ దోమకొండగారి యాజ్ఞానుసారము

గోలకొండ ముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడి
ప్రకటింపఁ బడియె.

౧౯౨౫



పీఠిక

శ్రీకృష్ణవిలాసంబను యీ మహాప్రబంధము దోమకొండసంస్థానాధీశ్వరుల పూర్వీకుఁడు కామినేని వంశభూషణుఁడు రామాళ్ళగోత్ర పవిత్రుఁడు పెద్దారెడ్డి పౌత్రుఁడు రాజభూపాల పుత్రుఁడగు రాజన్నచౌదరిభూపాలశేఖరుని యాజ్ఞానుసారము ఆస్థానకవిపుంగవుండైన రాపాక లక్ష్మణకవీశ్వరగారిచే రామారెడ్డిపేట శ్రీరామచంద్రస్వామికి సంకీర్తనంబుగా రచింపబడినది. ఈ కవిశేఖరుఁడు కామినేనిరాజభూపాలమౌళి దివ్యాజ్ఞచే రచించిన భద్రాయురభ్యుదయ శ్రీకృష్ణవిలాసములయందలి యీ క్రింది పద్యములవలన శంకరవిజయము సీతాపరిణయము శ్రీమదమరావ్యాఖ్యానము అను గ్రంథములను రచించినవాఁడనియు శ్రీమద్రామచంద్ర సాంద్రప్రసాద ప్రాప్తాంధ్ర భాషాకవితా ధురంధరుండై యు రాపాక వంశ సంజనితుఁడనియు భరద్వాజ గోత్ర పవిత్రుఁడైన లింగనార్యుని పుత్రుఁడనియు దెలియుచున్నది.

సీ. అద్వితీయాపరో • క్షానుభూతి ప్రసి
దాశరథ్య విజయమహాం • ప్రాంచితముగ
ఘనజగజ్జన్మాది • కారణశ్రీదుమా
వ్యాఖ్యానము తెనుఁగు • నైదలిర్ప
లలితపదార్థాద్య • లంకార సహితసీ
తాపరిణయము సము • ల్లాసకుమార
కృతులు మెచ్చంగ శ్రీ • కృష్ణవిలాసంబు
జనమనోహరముగ • మునురచించి

గీ॥ మించియున్నట్టి నిన్నువ • ర్ణించదరమె
ప్రబల రాపాక వంశసం • భవనవీన
జనకవన ప్రభవనభా • షావిశేష
లక్ష్మణ ప్రతిభాధుర్య • లక్ష్మణార్య.

గద్యము॥ ఇది శ్రీమద్రామ చంద్ర సాంద్ర కరుణా కటాక్ష వీక్షణ ప్రసాద ప్రాప్తోభయ భాషా విశేష కవిత్వ తత్త్వ నిర్మాణ కర్మఠ చాతుర్య ధుర్య పరాశర గోత్ర రామక లింగ నార్య పుత్ర లక్ష్మీపతి కవిప్రణీతంబైన శ్రీకృష్ణ విలాసంబను మహా ప్రబంధంబునందు ప్రథమోల్లాసము సంపూర్ణము.

ఈకవి పుంగవుని కవిత్వము సలక్షణమై శబ్దాలంకార భూయిష్ఠమై ద్రాక్షాపాకస్వర్ణ నాకినమై నవరసంబులకు నికేతమై శబ్దాలంకారంబులు నాలంకారంబై నిర్గళ వియద్గంగా ప్రవాహము వలె పవిత్రమై యలరారు చున్నది. కవితా శైలి జూపుటకై స్థాలీపులాక న్యాయముగా రెండు పద్యములు సూత్రాము ఇటను దాహరించుచున్నాము.

సీ. కలితా కలంక ... • కా చంద్ర బింబంబు
లాలిత స్థిర చంచ • లాల తికయు
పిచ్ఛిల పంకా శభిజ్ఞ • మృణాళముల్
సంతతా విశ్లేష • చక్రయుగము
నిత్య వికస్వరనీల • రజియుగళముల్
స్ఫురి తాతి మా • ద్గవ కరి కరములు
కీరముఖాస్పర్శ • చారుబింబఫలంబు
చికిలిచా యందగు • ముకురములును

గీ॥ నెనయఁద గునేమొ ముఖముల • ననుపుతోడ
హాస్యములతోడ నత్కోరు • హములతోడ
నెడదకన్నులతోడ బెం • దొడలతోడ
నా తెఱఁగొ చెక్కులతోనల • నాతి నరె.

శ్రీకృష్ణవిలాసము

సీ॥ సముదాతిశయపయః • ప్రమదాతత కరాగ్ర
సముదాతత పలాశ • కుముదములును
స్పందమానా మరంద • బృంద పాన మిళింద
నంద దాన మహార • విందములును
నానా వినీతప్ర • సూనా వృతాంతరీ
పానీత హీరసోపా • నములును
లోలాను వేలాను • కూలాను వేలక
ల్లోలాను సర కోక • ...లములును

గీ॥ దనరనాంత ?తల పాతి • త ప్రమాణ్యకీ
రక్త గ్రహణ నై గన ద్యోద • క ప్రకార
పూరితోదర దీర్ఘికా • వారములగె
రాము భూపాలు పేటలో కన్యముగను॥ భద్రాయురభ్యుదయము.

ఇట్టి మహా ప్రబంధములను రచించిన రామరాజ లక్ష్మీపతి ... ములు రచింపఁజేసిన కామినేని రాజన్న చౌదరి భూపాల శేఖరుండు నేనూరు శతాబ్దమున నుండిన వారలో దెలిసికొనుట మనశక్తికి ... యున్నది ఆ శతాబ్దములలోని సంవత్సరమున నుండిన వారిని నిరూపించుటకు వీలు లేకపోయినను యున్నవ శతాబ్దమున నుండిన వారలని మాత్రము నిక్కముగ ఆధారములతో నిర్ణయింప వచ్చును.

గీ॥ కలరు బిక్కన వోలి శ్రీ • కామి రెడ్డి
భూమి విభు నాశ్రయింపి న • బుధులు నిజము
శాలి వాహన శక వర్ష • సంఖ్య పదియు
నైదు నూర్లైన వర్త్తమా • నాబ్దములను

అను బ్రహ్మోత్తర ఖండాంత మౌళిక సీసగీతి వలన బిక్కన వోలు కామా రెడ్డి ధరణీశ్వరేశ్వరుండు శా. ౧౫౦౦లో నుండినటుల నిశ్చయింప వచ్చును, కామినేని రాజుల వంశానుక్రమణి కారసారము గాఁ జూచిన యెడల కామా రెడ్డి భూపాల శేఖరునకు బిమ్మట రాజన్న చౌదరి భూమీశ్వరుండైదవ తరమువాఁ డగును గాన యొక్కొంటికి ౨౦ సంవత్సరముల చొప్పున లెక్క బెట్టిన నైదు తరములకు ౧౦౦ సంవత్సరము లగును కావున రాజన్న చౌదరి వసుమతీశ్వరుండు ౧౬౦౦ సంవత్సరముల ప్రాంతమున నుండినవాఁ డనఁగా క్రీ శ ౧౬౭౮ ప్రాంతమున నుండిన వాఁడని నిర్ణయింప వచ్చును.

ఈకృష్ణ విలాసము భద్రాయురభ్యుదయమును రచింపఁ జేసి తనకీర్తి దిగంత విశ్రాంతముగా జేసిన రాజన్న చౌదరి ధరణీశ్వరుని వంశంబుననే వారి పూర్వులగు కామారెడ్డి నృపాగ్రగణ్యుఁడు నిజాస్థానకవియగు పట్టమెట్ట సోమనాథ సోమయాజి కవిచే సూతసంహిత వాశిష్ఠ లింగ పురాణములను యెల్లారెడ్డి ధరణీ కాంతుండు బ్రహ్మోత్తరఖండము బాల భారతము కిరాతార్జునీయమును గ్రంథత్రయమును రచింపఁ జేసి ధన్యులైరి. వీరిసోదరుఁడగు మల్లారెడ్డి భూపాల కవి శేఖరుండు స్వయముగా షట్చక్రవర్తి చరిత్రము శివధర్మోత్తరము పద్మ

పురాణ మను గ్రంథత్రయము నిలవేలుపగు చిక్కానవోలు శ్రీసిద్ధరామేశ్వరస్వామి కంకిత మొనరిగి రచించి తన జన్మము సార్థకము జేసికొనుటయే గాక తన కీర్తి గ్రంథ రూపమైన శాశ్వతముగ వెలయ జేసెను. ఈ గ్రంథ రాజములలో సూత సంహిత (బ్రహ్మోత్తర ఖండము) షట్చక్రవర్తి చరిత్రము, పద్మ పురాణము భద్రాద్రియ రభ్యుదయమను గ్రంథము లిదివరలోనే కామినేని వంశదీపకులగు దోమకొండ సంస్థా నాధీశులచే ముద్రింపబడినవి. ప్రస్తుతము రాజరాజేశ్వర రావు బహద్దరు సంస్థాన్ దోమకొండ గారు తమ పూర్వులైన రాజన్న చౌదరి భూపాలుండు రచింపజేసిన ఈ శ్రీకృష్ణ విలాసమును ముద్రణంబొనరించి రాజభూపాలుని కీర్తి యాచంద్రార్కముగా విరాజిల్ల జేసిరి.

ఇట్టి సద్గుణాగ్రణి విద్యాభిమానులైన శ్రీరాజవారికిం దత్పుత్రులకు నిర మాత్మునిను రక్షించుగాత.

ఉమా బాగ్

నాంపల్లి స్టేషన్

హైదరాబాద్ (దక్కన్)

పెద్ద మందడి వేంకట కృష్ణకవి

సంస్థాన్ దోమకొండ



శ్రీశుభమస్తు



శ్రీకృష్ణ విలాసము

అవతరణిక

శా॥ శ్రీ విష్ణుం డఖిలామరాధిప సదాజేగీయ మానప్రభా
వావిర్భూతకృపా కటాక్షమున సన్యప్రాప్తి మద్దానర
క్షావృత్తిన్ గనుపట్టజేయు క్రియ నాఁ గాంక్షించి ప్రార్థించునా
శ్రీ విద్యాకృతి లక్ష్మమత్కృతిని సుశ్రీనొందగాఁ జేయుతన్ ॥౧॥

చ॥ సరస విహారుఁడై తనరుసారసనేత్రుఁ డొకానొకప్పుడా
క్క రొకరి కన్నొరంగి పెనగన్మదిఁదల్చి ఫణాగణంబులన్
స్ఫురిత గృహాంతరంబులుగ శోభిలఁజేసి చెలంగి పొంగున
య్యురగ కులాగ్రగణ్యుఁడు మదుక్తులఁ బ్రోవుత సమ్మదమ్మునన్ ॥౨॥

మ॥ జలజాక్షుం డొకవేళ రాక్షస జిగీషన్ దెల్ప వేగన్ మహా
బలవక్షస్స్థల చర్మమూతగను నాబ్రహ్మాండ మే భేరియై
నలరన్ గాలముదండమై దనరఁ జంద్రాదిత్యు లుద్యద్రవో
జ్జ్వలతాళంబులుగా నొనర్పగల విష్వక్సేనుఁ గీర్తించెదన్. ॥౩॥

శా॥ నానా వర్ణ విభేద మేర్పడక నానందించు విష్ణుండొగిన్
నానా వర్ణ విభేదమొందు మము సన్మానింపడా యంచునా
శ్రీ నాథాంఘ్రిసరోజ చింతనమునన్ జీవించు సంవిత్సుధా
పానుల్ మానులునైనవారిఁ దలతున్ బన్నిద్ద రాళ్వారులన్ ॥౪॥

మ॥ హరివక్షస్స్థితిఁ జెంది సింధుసుత, నైజాంగంబులన్ మామక।
స్థిరలావణ్యముఁబూని నన్ను సధరస్థేమంబుగాఁ జూచె నీ।
విరసంబెట్టుల దీర్చుకొందునని యా విశ్వాత్ము నాత్మప్రభా।
కిరునింగా నొనరించు కౌస్తుభము మత్కావ్యంబుఁనుం బ్రోవుతన్ ॥౫

చ॥ దరకరమైన యాత్మని నవశ్రవణంబున భీతిఁజెందునా।
మురసురవైరి జీవితము ముందుగ దాహరియించి పేరు శ్రీ।
హరి కొనరించి మించియు నిశాధిపసన్నిభమై వెలుంగు సుం।
దరతర పాంచజన్యము వదామధుదార మృదూక్తి బ్రోవుతన్ ॥౬

మ॥ యతు లొకప్పుడు భక్తిచే నిజసహస్రారంబులన్ శ్రీశ యం।
పతిఁ బూజించుట దెంతనే సతతమున్ ద్వాత్మను సంతర్పహ।
స్థితునిం జేసి తదాజ్ఞచే నసురయోషిత్కంఠ కైవల్యక।
ల్యత వృత్తిన్ జరియుంతునంచను సహస్రారంబుఁ దల్తున్మదిన్ ॥౭

మ॥ తన చేతన్ హతులైన దైత్యులను స్వస్థానంబు నొందించి వా।
రి నిజేచ్ఛన్ జననిచ్చు శస్త్రపతి నారిం జెప్పగానేల ది।
ర్ఘుప మాత్రంబుననే సుఖంబొసఁగుపెన్ శస్త్రంబు నేనేయ నా।
ఘునసందంబగు సంకేంబొసఁగు మత్కావ్యైక్కన్ సౌఖ్యమున్ ॥౮

మ॥ వలయా భూతలమై చతుర్దశ జగద్వ్రాతంబు లొప్పన్ మహా।
చలసంకాశతను త్రివిక్రమకరాబ్జప్రస్ఫురన్మూర్తి భా।
సిలు సాళ్వాదృత కామినీకు చతట శ్రీగంధ చర్చాప నో।
వల సద్వీర్యగదా మహాయుధము మద్వాక్యంబులన్ బ్రోవుతన్ ॥౯

చ॥ త్రిగుణము లేక రూపమయిఁ దేజము నొందుగతిం ద్రివక్రతల్।
సొగసు వహింప శౌరికి రశోభితమైదిగి భేంద్రదకర్ణముల్।
బగులగఁజేయు నాదమునఁ బట్టగు దుస్తరత ప్రతాప భా।
గ గణితమూర్తి శార్ఙ్గము మదంచిత వాక్కృతిఁ బ్రోచు గావుతన్ ॥౧౦

క॥ భావ భవజనక వక్షు।
స్స్రవధియనఁ దనరి రత్నశేఖర హారా।
ద్యావాహానమె వెలసిన।
శ్రీవత్సము మాకు మేలు సేయుత నెప్పుడున్ ॥౧౧

సీ॥ కణ ( ) భుక్ప్రణీతి పరాకాష్ఠచే వర్తించి
పశ్యత్పదోక్తి ప్రపంచమెంచి.
ఫణభృదాఖ్యాత ప్రభావంబున నటించి
భట్టార్యులననుక్తిఁ బరిణమించి.
సమ్యగంతస్తంత్ర సౌ[ ]వంబు వహించి
ప్రాభాకరోదిత ప్రతిభ గాంచి.
కాపిలగ్రంథ ప్రకాశతఁ జరియించి
ఘనపతంజలిసూత్ర గణనమించి.

గీ॥ జైమిని వ్యాసరచనా విచారసంచి
తార్థ తాత్పర్య ధుర్యతనను వదించి
తేజరిలె రామభద్రేంద్ర దేశికేంద్ర
వాణి నిగమాగమాహ్నిక వర్తనమున ॥౧౨॥

సీ॥ అనుదినానిత్య దేహాత్మ భావాది చా
ర్వాకమతాహార్య వజ్రధార
సంతతక్షణిక విజ్ఞానాత్మ సంవాది
బౌద్ధమత ధ్వాంత భాస్కరంబు.
క్షోభిష్ఠ విజ్ఞాన గుణకాత్మ వాదిప్ర
తర్క మహారణ్య తరలవాగ్ని.
సరస తేతర నిరీశ్వరవాది మీమాంస
కాభి మత్తేభ పంచాననంబు.

గీ॥ చండ పాషండ సౌగత జటిల చటుల
వికట కాపాలి కక్షపణక మతాభ్ర
దీప్త పవమాన మగుచుండు దేశికేంద్ర
రామభద్రేంద్రసూక్తి ధీరమ్యయుక్తి ॥౧౩॥

। చిదచిదీశ్వరశేష శేషి సంబంధాది
భేదదర్శనవాది నాదరించి.
భాషితేష్టప్రాణ భావభక్త్యుపసా
దమహేశశైవ సిద్ధాంతమెంచి.
అద్వైతీ య్యాప్రమే య్యాప్రతి బద్ధాప
రోక్షసాక్షాత్కార రూఢిఁగాంచి.

పరరహస్యస్వరూప విమర్శనీయోగి
నీహృదయ గ్రంథనియతిఁ గాంచి.

గీ॥ భారతీంద్రాశ్రమ సరస్వతీ రసజ్ఞ
తీర్థవరుల సాంప్రదాయ పథీవిధిజ్ఞ
ధీరుఁడగు రామ భద్రేంద్ర దేశికేంద్రు
పాదపద్మంబు లాత్మలో బ్రస్తుతింతు ॥౧౬

సీ॥ చైతన్య చిచ్ఛక్తి (చిచ్ఛృతి) సం విద్విమర్శహృ
దయపరాసూత్ర సందర్భమరసి.
నరసారుణశ్వేత సమ్మిశ్ర నిర్వాణ
చరణ సంజ్ఞల రహస్యంబుఁ దెలిపి.
యాజ్ఞవల్క్యాగస్త్యాగమూర్ధ భార్గవరామ
ఖండతాత్పర్య సంగతి వచించి.
నిస్సంశ యోగము నిగమాంత రాద్ధాంతి
తైకత్వ తత్వ సంప్రాప్తిఁ జెలఁగి.

గీ॥ కుశలియగు రామ భద్రేంద్ర గురువరుండు
సలలిత పరాపర రహస్యములనుఁ దెల్పి
రాజభూపాలుఁ డవని సామ్రాజ్యపూజ్యుఁ
డగుచు వర్తించెననిదల్తు ననుదినంబు ॥౧

సీ॥ ఖిల్లపల్లీ సముద్వేల్లి ద్రధిరఝురీ
లోలకల్లోల వాచాలమగుచు.
బలిపురస్సర తలాతల పటహారవా
రంభసంరంభ ధీరంబు నగుచు.
ప్రాగ వాగాది దిగ్భాగా నభిజ్ఞాన
దిక్పాలజాల సందీప్ర మగుచు.
కందుకాయిత ఘనాఘన ఘటావిఘటిత
దుర్వారపర్వత స్తోమమగుచు.

గీ॥ సంతతేత స్తతః పతత్సార సోద్భ
వాండభాండ పరంపరాఖండ మగుచుఁ

బరఁగుపతగేంద్ర పత్రోద్ధ పటుసమీర
మస్మదమి తాఘతూలంబు నడఁచుగాత ॥౧౬॥

క॥ దోషనిబంధన రంధ్రా।
న్వేషణ మొనరించుకుకవివితతుల నెల్లన్।
దూషించి. సుకవులను సం।
తోషంబున నభినుతింతు దోరపు బత్తిన్॥

వ॥ అనియిష్టదేవతా నమస్కారంబును సుకవిపు రస్కారంబును కుకవి తిరస్కారంబునుం గావించి, యొక్క పుణ్యశ్లోకుదర్శనంబు సేయం దలంచి ॥౧౭॥

శా॥ శ్రీమచ్చందిగ సుందరోపలన భస్స్ప్రృస్సౌధ వీధ్యాపగ।
శ్యామోద్యత్కుచ కుంభసంభరిత గంధామోదనామోదితా।
భామద్వీపవతీ సరోజకుహర భ్రామద్విరేఫంబు శ్రీ।
రామారెడ్డి పురంబు రంజిలు రమారామాభి రామాకృతిన్ ॥౧౮॥

సీ॥ వేదవిద్విమతా [లా] ను వాదజిచ్ఛాస్త్రాను
మోదకృద్విప్రప్రముఖ్యమగుచు
విగ్రహాగ్రహ రిపోదగ్ర విగ్రహదీప్తి
నిగ్రహానుగ్రహన్నృపతియగుచు
సార్థాదరణధుర్య పూర్తాక రౌదార్య
వార్తాచరణ వర్యవైశ్య యగుచు
హలవిగాహిత భూమితల విమోహిత భుజా
బలసమీహితకృషీ వలయు నగుచు.

గీ॥ నిభృత పరభృత పరిషద్వనీపనీప
తరుసు మఫలప్రవర్ధన ధనద ధనద
చిత్రచైత్ర రథోద్యాన సేవ్యమగుచు
శ్రీఁ దలిర్చెను శ్రీరామ నృపు నిపురము ॥౧౯

వ॥ మఱియు నప్పురంబునఁ జిత్రకర్మంబులవర్ణ సంకరంబులు, గాన విద్యలమూర్ఛనలు, వల్మీకంబులద్విజిహ్వాగ సంచారంబులు, ఆనందంబుల బాష్పోదయంబు, ఛత్రచామరంబులఁ గనక దండంబులు, రతులబంధ విశేషంబుల

అంగసంగతంబుల పీడనంబులు, అధరోష్ఠంబుల మధువిశేషంబులు, కుచం
బుల కాఠిన్యంబు, యోషిన్నయనంబుల చాపల్యంబు, చూపుల పక్షపా
తంబు, భ్రూయుగంబుల వక్రతలు, మదవతీగతుల జాడ్యంబులు. ప్రణయ క
లహంబుల విప్రయోగంబు, నితంబంబుల మేరమీరుటలు, మధ్యంబు లక్షా
మదశీలు, ధ్వజంబుల ప్రకంపంబు, రతంబుల కేశగ్రహణంబులు, గీతప్రబంధం
బుల రాగపిపాసితంబులు, మఱియు శ్రీకంఠు నివాసంబన దుర్గావరణభూషితంబై,
గగనంబన ఇనసుత బుధకవిరాజమిత్రంబై, భానుమండలంబన ప్రభాభాసురం
బై, అలకాపురంబన విధానధామాశ్రితంబై, మానసహూణోరింబన నసమా
యుధ భరితంబై, రత్నాకరంబయ్యున భంగసంగతంబు, విబుధాప్సర స్థానం
బయ్యు ధరణీతల విలసితంబు, వినకుల పాలితంబయ్యు భీమవిజయ ధర్మరా
జ రాజితంబును, పద్మాకరంబై విషసంగ వర్జితంబునునయ్యె రామ సభా
సదనంబన కుశలవన్యాయ భరతానుమోదితంబైయొప్పె మఱియు ||౨౦||

క॥ ఆ నగరంబున భాగ్య।
శ్రీనాథుండగుచు రాజశేఖరుఁ డలరున్।
నానాజనతానావన।
దానావనతాబ్జ బంధు తనయుండగుచున్ ||౨౧||

క॥ ఆధరణిపుఁ డత్యంతా।
సాధారణ సుగుణగణవ సన్మానసుఁడై।
మేధావిసమేధావిత।
బోధామిత చిత్స్వరూప పూర్ణత నసరున్ ||౨౨||

మ॥ వర రాజన్య నృపాలమౌళి వసుధోద్వాహంబు దీపింపభూ।
సురసంరక్షణ దక్షుఁడౌట పనిబూ భూపాలకుల్ స్థేయమా।
గురుపాదార్పిత వీటికల్ నిజపదాంగుష్ఠంబులన్ రాయగాఁ।
బరివారంబులు గొల్వన ప్రముఖులై వర్తించిరయ్యుయ్యెడన్ ||౨౩||

చ॥ పటుతర కామినేనికుల పావనరాజ నృపాల మౌళివి।
స్ఫుట కరశాత హేతిరణ భూస్థల రక్తని షిక్తమైమదో।
త్కట వికమార్త హాసకర కాళిక రాళ కటాక్షణ ప్రభా!
పటలముఁ బూని శోభిలె విభావిభవంబు దలిర్చు చుందగన్ ||౨౪||

మ॥ విదితార్థ ప్రదకామినేస్వభిజనాన్వీత ప్రభావోదయా।
స్పదరాజన్న నృపాల శేఖరు యశశ్చంచత్సి తాంభోజమిం।
పొదవర్ వర్ధిల నీలశాలిన భసుద్యోత ద్విరేఫస్థితిం।
బొదలెర్ లోక విలోచనంబులకు సొంపుల్ బుట్టుచుండర్ దగర్ ॥౧౫॥

సీ॥ కాళింది! పల్కవే ఘటసముద్భవ! యేమి?
జలనిధినేను మచ్ఛాత్రునామ
మేరీతి నుడివితే? విద్ధమానస! గాత
మిని నేను నాన పత్నినిఁ దలంచి
దానిపేరును నన్నుఁ బూని పిల్చితివన్న?
నతఁడిట్టులనియె నోయజ్జవదన
మాలిన్యమువహించు మతమేమి యన్న నన్న
దీలలామంబును ధీర! వినుము

గీ॥ నిగ్రహానుగ్రహుఁడు కామినేసిరాజ
శేఖరుఁడు క్రోధమూర్తియై చెలగుచుండు
నతనిశత్రు నితంబిని సాంజనాక్షి
వారిచేనిట్టి కాంతికా ధారనైతి ॥౧౬॥

క॥ రాకాశశి నీకాశశి।
వాకాశ శిరస్సరి ద్విహారణ తరంగా।
స్వీకార శుభాకార।
శ్రీకారములయ్యె రాజశేఖరు ఘనుతుల ॥౧౭॥

సీ॥ విక్రమప్రక్ర మోపక్రమ ప్రక్రియా
ధ్యక్షు రాజన్న దేశాయిదనర.
నత్రత్య నీకభూధవుల పట్టణముల
సంచరించు కిరాత శబరసతులు.
కీర్ణ సద్వర్ణ సంకీర్ణ రత్నంబుల
ఖాదిరాంగార శంకనుగ్రహించి.
సింధుగావించి శ్రీఖండ కాండంబులఁ
దగ్రపత్నములనిండఁ దవిలి పేర్చి.

గీ॥ దరము కుళితాత్ములగుచు ఫూత్కరణ మొనర
నెనసి తమశ్వాస వాసనా కృష్ణభసల
వినరమును ధూమ సముదయ విభవముగను
జేయుదురు ముగ్ధభావంబు జెలఁగుచుండ. ॥౨౮॥

మ॥ రసికాగ్రేసర పూజ్యమానుఁడగు నారాజన్న దేశాయియుర్।
వసుధాపాలన భూరివైభవమునర్ వర్తింప కైలాస సం।
వసథంబుర్ విడనాడి వాసుకి నిజావాసంబు వేజేరినై।
జనతీరత్నముతోడ గూడుకొనియోర్ సంతోష మింపొందగార్. ॥౨౯॥

సీ॥ మానితశ్రీ కామినేని రాజన్న భూ
పాలుండు నిజబాహుబలము మెరయ
చతురంబుధి పరీత సర్వసర్వంసహాక
భరియింపు చుండగఁ బ్రముదమొనఁగ
లలిత శుద్ధాంత కాంతలు గీతమొనరింప
శిరములన్నియు నూచె శేష భోగి.
విమలకచ్ఛప రాజ విపుల వక్షస్థలి
దర్శనంబునలక్ష్మిఁ దనరఁజేసె.

గీ॥ సరస హరిదంతర స్థాన కరివరములు
కర నికరములఁ జూచి సౌఖ్యంబుమీర
విరహమొందు కరేణుకా వితతికృశత
వదలఁజేయుచు ముదమునఁ బొదలె మిగుల. ॥౩౦॥

సీ॥ ప్రకుపిత ప్రతిభద [దా] ప్రతిహత ప్రథితాస్త్ర
శస్త్రసంఘట్టన స్ఫార ఘోర.
విస్ఫులింగంబులు పరిస్ఫుటంబులు గాఁగ
విధి సముభ్యర్చిత ప్రధనభూమి.
స్త్యాసప్రస రదసృక్త రసాస్థి ఖండ సం
ఘాతోజ్జ్వ లాంగారకము లుగాఁగ.
కృత్తమత్త ద్విపసన్నృస్యత్క బంధముల్
సుమహితస్కంధ బృందములుగాఁగ

గీ॥ సప్రతిహత ప్రతాప ప్రభాభిరామ
సర్వధుర్వహరాజన్న సార్వభౌమ
విక్రమోద్భట భటరౌద్ర విభవకోప
దీపగోగంధన [స] ఖంబు తేజరిల్లె ౩౧.

ఉ॥ శ్రీరుచి కామినేని కులశేఖరు రాజ నృపాలు రాజితా।
వారితదూరితారితర వారిలతాగ్రగణింజూచి శాత్రవుల్।
కూరిమిఁ గౌగలించుకొని గొంతుకలక్కులు చెక్కులంటగాఁ।
జేరిచి సానురక్తులయి చెందిరి సౌఖ్యము సంభ్రమింపుచున్ ౩౨.

ఉ॥ ఏకసమాఖ్య సప్తిపయి నెక్కి మహా మహిమాన్వితప్రభా।
స్తోక తరప్రతాపమున శోభిలు రాజ నృపాల మౌళి,త।
న్నాకిన శత్రుపైఁ గదియఁదఱిణ మాత్రను సప్తసప్తితోఁ।
దీకొనెఁ దద్వరోధిగతిఁ దెల్పగ నేటికి భూతలంబునన్ ౩౩.

గీ॥ నిపుణుఁడైనట్టి శ్రీకామినేనిరాజ
నృపతి యభయంబు వేడిన రిపులనెల్ల
గాచి రక్షించు వీడడే కాలమందు
నంచు వినుతింప జనులెల్ల నలరెఁ దనర ౩౪.

సీ॥ వనజాక్షు నుదరంబునను చరాచర రూప
మగు ప్రపంచంబెల్ల నలరుచుండు.
నవ్వనజాక్షుండు నహిరాజు మీదను
శయనించుచుండును సంతతంబు.
నయ్యహివర్యుండు నబ్ధిలోఁ నొకప్రదే
శంబున వర్తించి సంతసించు.
నయ్యకూపారంబు నయ్యగస్త్యమహర్షి
చుళుకంబు లోపల సొంపుఁజెందు.

గీ॥ నయ్యగస్త్యుండు ఖద్యోతమయ్యె దివిని
నద్దివము కామినేన్యన్వ యాధ్యుఁడైన
రాజనృపుకీర్తి కాంతాభి రామదివ్య
కర్ణనీలోత్పలంబయి కానసయ్యె ౩౫.

మ॥ ధర రాజన్న నృపాలు శత్రుభయ కృద్ధాటీ సమాటీకన
త్స్ఫురణం బెన్నఁ డు వైరికాంత లహహా సొంపొందునస్మత్పయో
ధరదుర్గంబులఁ గర్కశత్వమిడి మత్పాదార విందంబులన్
గురుకాఠిన్య మొసర్పడాయె ననుచుం గోపింతురయ్యబ్జజన్ ౪౫.

గీ॥ నీలగళగళు గరళసాన్నిధ్య మొంది
హారభుజ గేంద్రుఁడ సితాంగుఁడగుచు ధర్మ
నిపుణుఁడైనట్టి శ్రీకామినేనిరాజ
నృపునికీర్తిని సితవర్ణనియతిఁ జెందె ౪౬.

మ॥ సరసుండై తగురాజ భూవరు విపక్షస్త్రీ కదంబంబు దు
ర్భరవన్యంబగు పండుటాకుల నితంబశ్రేణి కాచ్ఛాదనా
చరముల్ గా సవరింపఁబోయి స్వకర ప్రాప్తారుణ ద్యోతమా
నరపర్ణంబులనిండ నిబ్బరముతో వర్తింతురయ్యయ్యెడన్ ౪౭.

సీ॥ తలవాకిట మెలంగు వెలఁది వేసవినూచి
వెలిమేను మెకము చెక్కలగలంచి
బూచులయెకిమీని పోలుచు కుత్తుకఁబట్టి
వెలియాలపోతు ముక్కలరనొక్కి
తపసి కన్నాప చొక్కపుటక్కు దట్టించి
కటిచీరఁగట్టిన దొరనురోసి
చలిమిరిమలపాదు, గలయంగఁ గదలించి
పులుగు తత్తడిరాతు మేలకువరసి.

గీ॥ నేలనింగి యనకనన్ని నెళవులరసి
యొక్కచోట వసించుట నొప్పనంచు
కామినేని కులాబ్ధిరాకాశశాంక
రాజమౌళినిఁ జేపట్టె రమ్యకీర్తి ౪౮.

సీ॥ శుభ్రాఖిలాంగంబు జూపట్ట జరియించు
నీవెవ్వరన కామినేనిరాజ
నృపయశోరాశిని నీసమీపంబున
నరుణకాంతిచ్ఛటా భరణుఁడగుచు

వర్తించు నాతఁ డెవ్వఁ డసమత్సఖుం
డనదత్ప్రితాపాఢ్యుఁ డరసి చూచి
తెలిసె నీకువాఁదముల్ జలజముల్ మీాస్వరూ
పంబులు నెఱిగించెఁ బలుకపలదు.

ఆ॥ చంద్ర సూర్యులార స్వాగతంబా మీాకు
సవధి కుధరవరము నగుదునేను
నింతమన్కువృత్తి నిగుడ జేయుంబనల్
మత్స్యదేశభూమి మహిమఁ జెంది ౨౯.

చ॥ సతతము కామినేని కులసంభవరాజ మహేశ్వరుండు, ని
ర్జితరిపు పట్టణుండు, బుధసేవ్యుఁడు సంతత సర్వమంగళా
న్వితుఁడు కుమార సంయుతుఁడు వీరగణావృతుఁడుల్ల సద్వృష
స్థితిమతి, రాజ మౌళియనశీర్షిని వహించి చరించు నిచ్చలున్ ౩౦.

సీ॥ నృపతి సన్నుతకామి, నేని రాజన్నభూ
పాలుండు సామ్రాజ్య భరము జెంద
దత్ప్రత్య నీకాబ్జ దళవిశాలాక్షాస్య
ములనుహోరావాప్తు లలరుచుండ
నయనంబులను కంకణంబులు సవరించి
యతిసితంబములఁ బత్రాళినుంచి
విలసిల్లు పాణులఁ దిలకంబుల నొనర్చి
విహిత వర్తనముల వెలయుచుండ.

గీ॥ విభ్రమావస్థల సపూర్వవేషము లవ
హించి భర్తృగ వేషణా న్వీతగతినిఁ
సవ్యకాత్యాయి నీసేవనంబు బూని
మెలగుచుండిరి జనులెల్ల గలసి చూడ ౩౧.

గీ॥ అవని జిష్ణుండు రాజభూధవుఁడు విభుఁడు
నిజభుజాస్త్రం భజృంభిత నిసితశస్త్రుఁ
డగుట భూభృత్తులార! మీాయఖిలపక్ష
బలము కృశియించెనని జనుల్ బలికెఁ గలిమి ౩౨.

సీ॥ కల్యాణ వాహిపంగతి విలోకింపుచుఁ
గరవినిర్జిత వసుంధరుఁడు నగుచు
సంభ్రమం బలరంగ సంపూర్ణ కాముఁడై
కర్ణవృత్తులను విఖ్యాతుఁడగుచు
గటువచోర హితుఁడై గనుపట్టుచును చిత్ర
పాకాను భావిమై బరగుచుండు
నారసిచూడఁ గోశాపేక్షియగుచుండి
బహుళకభాగమార్గార్థ పరుఁడు నగుచు.

గీ॥ సతతలోక వినోదంబు సలుపు కామి
నేనిరాజన్న నృపతితో నెనయవచ్చి
తత్పరుండగు నృపుఁ () కార్యస్థలముఁ నఁ
బాద్య మొందెను దత్పరి పాటిలేక ౧౩.

సీ॥ ప్రథన ప్రమథిత దుష్పృథ్వవైరి సంచార
రాజభూపాల విభ్రాజమాన
చైత్ర యాత్రారంభ సంరంభ గంభీర
భేరికాభయ దభాంకారరవము
దూరంబు నవ్విని తూర్ణకర్ణోజ్వరో
ద్దీర్ణవివర్ణతా కీర్ణమగుచు
విస్తర ప్రస్తర ప్రస్తోపల శిలోచ్చ
యముల మహారణ్య సముదయముల

గీ॥ వెసఁ బ్రవేశించి తద్వైరి వితతులధిక
కంటకాకృష్ట కేశులై కావుడింక
వి... వుడనుచును ప్రతివీర వితతభీతిఁ
బాదపంబులఁ బ్రార్థింతు రాదరమున ౧౪.

గీ॥ రాజభూపాలు వాహిను లాజిలోన
సర్వతోముఖసంభ్ర మస్థానులగుచు
చండకాండ పరికాండాది సాగరంబు
తో లిక బంధాఢ్యముగఁ జేయదురు కడంగి ౧౫.

మ॥ రమణీయాస్యానన పూర్ణచంద్రుఁడగు నారాజన్న దేశాయిధీ।
ర మనోరంజిత కీర్తిహంస విజయారంభంబులం భోగవ।
త్య మలాంబుప్లవమై భగీరథత నూజాప్లావమై భవ్యసా।
ర మహౌఘన్యవగాహమైతగు పత్రత్యాగ దానాప్తమై ౫౬.

క॥ రాజన్న నృపతి కీర్తివి।
రాజితమై సకలశత్రు రాజులతోవి।
భ్రాజద్దిగంతములను।
తేజితమై విస్తరించె ధీరులు పొగడన్ ౫౭.

శా॥ శ్రీవిద్యానిధిరాజ భూవిభునికీర్తి స్ఫూర్తి విస్తారమై।
ద్యావాభూముల నాక్రమించిన చకోరౌఘంబు నక్తందివ।
ప్రావిర్భూత శశాంకదీప్తి మనుకాహారంబుగాఁ జేసెరా।
జీవప్రోద్భవుఁడంచుఁ దోషిత మతిన్ సేవించు లోకంబులన్ ౫౮.

సీ॥ వానవావాసంబు వదలివచ్చుట కేమి
హేతువో గోపాల! యిదివచింపు
నావిని కామధుక్కైచి కీప్పుత్రికిఁ
దృణమునకై ధరిత్రినిఁ జరింపఁ
జనియెదననిన దస్తన్య మేమాయరా?
యనతి స్తనము లెండెనన నదెట్లు
ధీరుఁడౌ రాజన్న దేశాయి దాతృత్వ
మహిమచే క్రీడాభి మానములను.

గీ॥ శుష్కకాష్ఠత్వమొందె మత్పురభిదాని
వలన పాలీడ్చుకొనిపోవ వత్సమొందె
నన నగుచు దివ్యముని యోరి యతనిపైడుఁ
లవని తృణమంతయును మెక్కెరనిన మతలె ౫౯.

సీ॥ సద్యఃప్రవహ్యాద్య విశ్లథమేఖలాప్తియై
మృద్విస్మయై పులకించు మేనుఁదాల్చి
రాగంబు జెన్నొందరమణీయ్య రాజభూ
పాల హస్తోద్యత్కృపాణ లతికఁ

కాంతాత్మ విద్విషత్కంఠ గ్రహణతమీ
రంగతద్యోగాను రక్తభావ
వివశత్వమోహాసు విధ్వత్వ సంమిళాలి
తాఙిత్వ మలర శూనాంత్యంతరంగు.

గీ॥ లైవచింప వరంబుగా నట్టిదివ్య
భావసంసిద్ధి భజియించి బహువిధముల
వినుతిసేయుచు తన్మహావిక్రమంబు
సంతతంబు వలంచి రుత్సాహ మెసఁగ ౬౦

క॥ నిరుపమరాజ మహీపతి।
తరవారిసవాంబుదంబు ధారాహతిచే।
నరిసత్త్వతాపవహ్ని
స్ఫురణంజల్లార్చి పుడమిఁ బొదలగఁ జేసెన్ ౬౧

క॥ వర జయలక్ష్మీ యుతమగు।
నిరుపమ గుణరాజమాళి నృపభట ధుర్యో।
త్కరముఁగని వైరికాంతల।
శిరోరుహంబులను ముండ్లచెట్లీడ్చి వడిన్ ౬౨

గీ॥ కామినేని కులాబ్ధి రాకావిధుండు
నంశమిచ్చి చరింపఁద దంభవత్వ
మొందనాతనిచేత సొంపొందుచుండు
నలకు వలయు సముల్లాస మలరె నపుడు ౬౩

చ॥ చెలుగుచు రాజశేఖరుఁడు చెల్వువహించి నిజాం గణంబులన్॥
మెలగుచుఁ గాంతకాంతల నిమేషగతిన్ గనవారి గన్గొనల్।
వెలసిసతత్పురంబు ప్రతివీధుల నల్లన నల్లకల్వగుం।
పులుగల తోరణంబు సిరిఁబూనెనసన్ విలసిల్లు నిచ్చలున్ ౬౪

వ. మఱియు నా రాజ భూపాలుండు.

వ॥ ఋగ్యజుస్సా మాథర్వణామ్నాయ పాఠపద క్రమజటా వర్ణనిర్ణయ దురధిగమ ని
మశరః ప్రముఖ మర్మపారగ సదాచార నిష్ఠాగరిష్ఠ వరిష్ఠులగు బ్రాహ్మ

శ్రేష్ఠులు, న్యాయమీమాంసా సాంఖ్యయోగ భాట్ట ప్రాభాకర భాష్యక య్యట కయ్యటోజ్జీవిని వ్యాఖ్యా ప్రఖ్యాత పరవాదిఖండన పండితులగు పండితులు, హృద్యాన వద్యపద్య వైశారద్యోద్యద్ద్రాంధ్ర సంస్కృత ప్రాకృత మాగధి శౌరసేని చూళికా పైశాచిక్య పభ్రంశ భోగావళి, తారావళి, బిరుదావళి, ముఖ కవితాకరులగు కవివరులును, సోమసూర్య సిద్ధాంత బృహజ్జాతకకాలామృతాదిజ్యోతిశ్శాస్త్ర షోడశకర్మ ప్రయోగకృత్య దక్షనిజప్రభుసంతతశ్రేయస్సంపాదకతాత్పర్య ధుర్యనిపుణ పురోహితులగు రాజపురోహితులును, విశల్య సంధాన సావర్ణ్య సంజీవకరణి సద్యశ్శావికల సకలౌషధకరణ సత్యధన్వంతరి సమానసమస్త జనరక్షణ ధౌరంధర్య హృద్యులగు వైద్యులు, భావాశ్రయ నృత్యతాళలయాశ్రయనృత్త నాటక ప్రకరణభాణ ప్రహసన వ్యాయోగ సమవాకార వీథ్యంకే హామృగడిమ రూపకేతిహాసనిబద్ధ ప్రఖ్యాతకల్పితోత్పాద్య సంకరాయత్త మిశ్రితోపక్షేపపరికర పరిన్యాస ( ) విలోభసయుక్తి ప్రాప్తిసమాధాన విధాన పరిభావనోద్భేద భేదకరణ ముఖసంధివిలాస పరిసర్ప విధూత శమనర్మ నర్మద్యుతి ప్రగమన నిరోధన పర్యుపాసన వజ్రపుష్పోపన్యాస వర్ణసంహార ప్రతిముఖసంధ్య భూతాహరణమార్గ రూపోదాహరణ క్రమసంగ్రహానుమాన తోటకాధిబలోద్వేగ సంభ్రమాక్షేపగర్భ సంధ్యపవాద సంఫేట విద్రవద్రవ శక్తిద్యుతి ప్రసంగ ఛలన వ్యవసాయ విరోధన పురోచన విచలనాధార విమర్శసంధి విరోధప్రధననిర్ణయ పరిభాషణ ప్రసాదానంద సమయకృతి భాషోపగూహన పూర్వభావోప సంహార ప్రశస్తముఖ నిర్వహణసంధినాందీముఖ సూత్రధారరంగ వాదులగు నాటకవేదులు, సమాసోక్తి పర్యాయోక్త్యాక్షేప వ్యాజస్తుత్యుపమేయోపమానన్వయాతిశయోక్తి పరికరాప్రస్తుత ప్రశంసానుక్త నిమిత్త విశేషోక్తి రూపక పరిణామ సందేహభ్రాంతి మదుల్లేఖాపహ్నోత్ప్రేక్షాస్మరణ తుల్యయోగితా దీపక ప్రతివస్తూప మాదృష్టాంత సహోక్తి వ్యతికర నిదర్శనశ్లేష రసవత్ప్రేయోర్జస్వి సమాహిత భావిక భావోదయభావ సంధిభావశబలితా వినోక్త్యర్థాంతరన్యాస విరోధవిభావన నిమిత్త విశేషోక్తి విషమ సమచిత్రాధికాన్యోన్య కారణమాలైకావళివ్యాఘాతా మాలాదీపక కావ్యలింగానుమానుసార యథా సంఖ్యార్థాపత్తి పరిసంఖ్యా వికల్పసముచ్చయ సమాధి ప్రత్యనీక ప్రతీపవిశేషమాలన సామాన్య తద్గుణ సంగతి వ్యాజోక్తి వక్రోక్తి స్వభావోక్తి భావికార్థా లంకార యమకవృత్త్యను ప్రాసచ్ఛేకాను ప్రాసలాటాను ప్రాసాది శబ్దాలంకార తజ్ఞులగు అలంకార జ్ఞులును, ఉత్తానితస్థి (స్త్రి) మితానిత జృంభితశూలచిత శరఫణిపాశ కార్ముక పరివర్తనోన్నతపద మ

ర్కటజాను కకూర్పరసింహ విక్రమ ద్వితలావలంబిత వ్యానతద్రైనుక విహంగ మందపీడిత, చక్రసంఘట్ట నో,రుపీడితబాడ బస్ఫురిత, వేణుధారణ ప్రేంఖో (ఖా) ళిత, పద్మాసనాదిబంధ విశేషగతి రహస్య సిద్ధాంత పంచక రహస్యాను మొదులగు కళావేదులుస్వామ్య మాత్య సుహృత్కోశ రాష్ట్రదుర్గబలసంధి విగ్రహాది సాంగ్య సప్తశక్తి త్రయచతు రోపాయ సహాయాది పంచాంగ నిర్ణయ రాజ్యాంగ తంత్రులగు మంత్రులును, అశ్వలక్షణ గజలక్షణ, వాస్తులక్షణ, కన్యావాద బలావాద రసవాద ధాతువాద మాయావాదేంద్రజాల గజకర్ణ గోకర్ణ పరీగుమత భేతాళమత మోహనస్తంభన వయస్తంభన జలస్తంభన సిద్ధమంత్ర సిద్ధిఖేచర గమన పరకాయ ప్రవేశాది ప్రయోగులగు యోగులు వాహన శిక్షానైపుణ్యసు ధర్మాన్వాప్తి సుందరీనయ నానందకరత్వ సకల భూజాతాను మోదశాస్త్రాభ్యాస పాటవన లజయంత వసంతకంతు కుమార సుకుమారులగు కుమారులును, సంబంధ నిబంధ నానుబంధులగు బంధువులు, హిత విహితకార్య ధుర్యతేజోమిత్రులగు మిత్రులు వికస్వరన ప్తస్వర రాగోప రాగాభోగ షడ్జమధ్య మాంద్రగ్రామ విశేష తానమాన హేతుభూతగానమాధురీర సాతివేలా స్వాదన మోదనాగత సారగాయకులగు గాయకులును, ఘాళంఘళనిన దాభీల కాలాయసశిలా ఫాలతలఘటిత మకుటతనుత్రాణ కూర్పర ప్రసర్పత్ఖడ్గ పిధానవిధాన వేత్రసమాన యూపక్రయసింధు పారశీక యవన కాంభోజా రట్ట ఘోట్టాణ కారోహణ కరభరిత తరవారి ధారాళ ధారాధళధళ త్వ భావిభవాభి భూతశత్రుముఖ రాహుతులగు రాహుతులు, ప్రచండతర దోర్దండమండ నాయమానోద్రగ మహోగ్రద్విపదగ్రయుగ్ర సనవ్యగ్ర మండలాగ్రాగ్ర్య ధారణోద్భటభట పరివార నాయకులగు నాయకులు, హావభావ విలాస విభ్రమ శృంగార భావభవశరని కరమణి మయవిశంకటచ్ఛ విస ముత్కటకటక ఝణం ఝణాత్కార నినాద సభామోద కారిణులగు చామరధారిణులు పతాకత్రిప తాకార్ధ పతాకకర్త రీముఖ మాయురార్ధ చంద్రారాళ శుకతుండ ముష్టిశిఖరకపిద్ధ కటకాముఖ సూచీముఖ పద్మకోశపాణి సర్పశిరో మృగశీర్ష సింహముఖ లాంగూలారపల్లవచతుర్భ్రమర హంసాస్యహంస పక్ష సుదంశ ముకుళతామ్రచూడాకర్ణనాభి హస్తాద్య సంయుత హస్తాంజలి కపోత కర్కట స్వస్తికపోల పుష్పపుట ఉత్సంగ టకానర్థ మూంగబంధాదులను సంయుత హస్తప్రశస్త మనోభావహస్త భావనేత్రభావ సాపకారగవార ముఖ్య ప్రఖ్యాతాభి నయాభావ సూచన చణరణన్మంజు మంజీరచరణ తలత్కేంకార నాదమేదుర! కంకణకర విన్యాస సప్తస్వర ప్రపంచ విపంచికాసంచ యోదం చితమానన. మానసభవ నిశితసాయక కటాక్ష వీక్షాచ్ఛిద్రిత హృదయ నయ

ష్ఠ (హర్ష) సంభావ నారంభ సంరంభ గంభీర హేవాకాది సుభగంభావుకలగు రూపజీవికలు, విదేశక విదూషక ఫణిహారక సూర్దంగిక మారజిక పాణవిక వైణవిక వైణిక వైతాళిక చాక్రిక ఘాంటిక శాక్తిక నైస్త్రింశిక యాష్టిక పారశ్వధిక కౌంతిక ప్రాసిక వైజయంతిక వందిజనాం దోళికా పల్యంకిక డోలిక మాలికాది ధరులుగొలువ సారతర హీరహార విహార శృంగార రసలాలన మదన శరాయిత కళింగాంగనా విజిత సువర్ణ వర్ణనీయ శాటికా విలసనుండు సకల కేళీకలాప సక్త వివిక్త ముక్తాఫల తాటంకాంకిత కపోల తల కర్ణాటక వధూటీ సమర్పిత విఘటికాల సమానుండును, గణనీయ నవ మణిగణ కాంచనాంచిత చతుర్విధా లంకార నిరంకుశ మహారాష్ట్ర సీమంతవతీ స్థాపిత కనత్కనక పాదుకా విరాజమానుండు, నవయవ్వనోద్భావ హావభావ విలాస విభ్రమ కాంభోజాంభోజ ముఖీప్రదర్శి తాదర్శ విభ్రాజ మానుండు సకలావయవ రామణీయ కాగణ్యబంధ విశేషసుర తనిరతాంధ్ర పురంధ్రీకర ప్రసారిత పరీవాహ భాసమానుండును. నిరాకృత సంక్రందన నందనుండు నిర్భర్త్సిత రాజరాజత నూజుండును, నిందిత వసంతుండును, నిష్కాసిత వీరసేనతన యుండును జాంబూనదాంబురాడంబరోత్క్షిప్త ముక్తాఫల కర్ణాభరణ సాంద్ర చంద్రహార కేయూరావల యాంగుళీయకాది భూషణ భూషితుండునై మాక్తికాచ్ఛగుచ్ఛ సమేతపట్టవసనవితాన సంధానితంబు, చిత్ర విచిత్రయవనికాభా రస్ఫటికాభిత్తి కాంచితంబు. మృదుల మృదిత హంసతూలికా నల్పతల్ప సంయుక్తైకాంత వాసగృహంబు. కుండలితావర్ణనీయపర్ణ పూగీఫలఖండమండిత మరకత భాజనరాజి విరాజితంబు. ప్రశస్త కస్తూరి ముఖపరిమళ ద్రవ్యఘుమఘుమిత వాసనావాసిత కరండ ప్రదేశంబు. కించిద్వికచ కుసుమసము దయవ్యజన వ్రజంబు. బిసవిసరతంతు సంతతి సమాబద్ధ కుసుమ దామసందోహ సుందరంబు. ఆమోద సూచకమౌ చకాగరు ధూపధూపితంబు. ను మంజుశింజాన శారికా కీరపారావత సమంజస పంజర రంజితంబునగు నాస్థాన లక్ష్మీవిలాసంబునం గొలుచు కేళీలగంబున నుండి.

శా॥ అంకోట్టంకణ వృత్తిరీతి రసశయ్యాశ్లేష పాకాదిని
శ్శంకాతంక నిరంకుశాంధ్ర కవితాశ్లాఘాని రాఘాటితా
లంకర్మీణ విశంకటోత్కట జటాల స్పర్ధశబ్దోభయా
లంకారఘనిస్తూ (సూ) యమానునను బిల్వాన్పంచి పల్కెన్నృపన్ ౬౫

సీ॥ అలరు శ్రీరామచంద్రాకృతి వహియించు
రాజేశ్వరుండు విభ్రాజితుండు
సతనికి భద్రాయురభ్యుదయ ప్రబం
ధము సమర్పించితి నమలమతిని
భక్తి రామాయణ పారాయణంబుగా
వించితృప్తుండనైతి సంచితముగ
వరిత శ్రీభాగవత పురాణంబుదై
నందిన శ్రవణంబునను మెలంగి

గీ॥ యున్నవాడను నేనుం దుభయమార్గ
నిర్గళ దనర్గళ పరాపవర్గలక్ష్మి
ఘనతం జెన్నొందు నాత్రివర్గ నకంటె
ననుచు పెద్దలు వచియింతు రనవరతము.

క॥ కావున శ్రీమత్కృష్ణక। థావిర్భాతా శయామృతా స్వాదసుఖ
ప్రావీణ్యంబువడదగు మా। ద్భావము రామార్పితప్రబంధము గోరెన్ ౬౬

క॥ శ్రీకృష్ణ లీలాసంబను। నాకృతి శ్రీరామ విభుని కర్పించుటమే
లేకృతియైనన కలలో। నాకృతి రామప్రభుండు నరయుచునుండున్ ౬౭

వ॥ అది యెట్టిదనిన క్వచిద్రస ప్రాధాన్యంబు, క్వచిదలంకార ప్రాధాన్యంబు క్వచిద్వస్తు ప్రాధాన్యంబు క్వచిచ్ఛబ్ద స్ఫురణంబు క్వచిదర్థ స్ఫురణంబు, క్వచిచ్ఛబ్దార్థ స్ఫురణంబు సందర్భంబున కతిమృదుత్వంబు అసంయుక్త కోమలబంధత్వంబు, ప్రౌఢత్వంబు పరుషవర్ణ వికట బంధత్వంబు సంయుక్త మృదువర్ణంబుల నీమస్మృదుత్వంబు అవికట పరుషబంధత్వంబీ మప్రౌఢసిద్ధార్థిశక్తి మూలపదగత వాక్యగత ప్రబంధగత సవిని బద్ధవక్తృ ప్రౌఢోక్తి సిద్ధార్థ శక్తి మూలంబులగుధ్వని విశేషంబులు అత్యంత సుకుమారార్థ సందర్భ అచ్ఛుద్ధతార్థ సందర్భ ఆరభటీ మస్మృదుర్థ సందర్భ భారతి ఈమప్రౌఢార్థ

సందర్భ సాత్వతీ వృత్తులు వ్యంగ్యా ప్రాధాన్యా ప్రాధాన్య స్ఫుటత్వంబుల కావ్యంబు త్రివిధంబు వ్యంగ్య ప్రాధాన్యంబుత్తమ కావ్యంబు, వ్యంగ్యా ప్రాధాన్యంబు మధ్యమంబు వ్యంగ్యా స్ఫుట కావ్యంబధమంబు అర్థాలంకారంబులు చతుర్విధంబులు కొన్ని ప్రతీయ మానవస్తువులు కొన్ని ప్రతీయ మానావశ్యంబులు కొన్ని ప్రతీయ మాన రసభావాదులు కొన్ని అస్ఫుట ప్రతీయ మానంబులు కావున సహృదయ హృదయాహ్లాది చమత్కార కారియై శ్రీకృష్ణ విలాసంబను ప్రబంధము శ్రీరాములకు సమర్పితంబదగునని బహూకరించిన దదీ యవంశా నుక్రమం బీమహామాత్రంబభి వర్ణించెద.

—॥కృతిపతి వంశానుక్రమణిక॥—

శా॥ శ్రీనారాయణు భూరి బాహుజనన శ్రీక్షాత్ర జాతంబులన్
నానాశాఖలఁ దేజరిల్లి విమల న్యాయైక దీక్షారతిన్
క్షోణీపాలన భారమూని ఖలులన్ శోధించి చెండాడియు
త్యానందంబొన గూర్చు నిర్దళిత ఘోరాఘౌఘ శిష్టాళికిన్ ౬౧

గీ॥ నిఖిల గీర్వాణులను శతమఖుని పగిది
తరుకదంబంబునందు మందారమట్లు
క్షత్రియాన్వయ బహువిధ శాఖలందు
మేటియైయొప్పు శ్రీపాక నాటిశాఖ.

క॥ ఆపాకనాటి వంశో । ద్దీపకుఁడయి కామినేమదృఢబలభీమాఁ
టోపవినిర్జిత సింహబ ।లాపాదితకీర్తి శాలియై రంజిల్లెన్ ౬౨

గీ॥ రమ్యధాచుళ్ళ గోత్రాభి రామకామి
నేడు తనపేర వంశంబు నిగుడఁజేసె
తత్సుతుడు కాచి(మి) రెడ్డిభూధవుఁడు సతని
పుత్రుఁడయ్యెను రెడ్డి భూభుజుఁడు జగతి.

సీ॥ రెడ్డిసుతుల్ కాచ రెడ్డిమల్లారెడ్డి
బొమ్మిరెడ్డి యనంగఁ బొలిచి రేలమి
నందు కాచారెడ్డికాత్మజు లెదిగ
నాగిరెడ్డి ఘనదాన శూరుఁడనఁగఁ

బరగు కాచారెడ్డి పర్వతరెడ్డి నా
నందుఁ గాచారెడ్డి కనఘ విభవ
ఘనుఁడు జంగమరెడ్డి కామిరెడ్డింద్రుఁడె
ల్లారెడ్డి నాగ్ర ప్రచారులెన్న

గీ॥ వెలయు మల్లన్న యనురెడ్డి విభుఁడువార
లధికబలులు చతుఃపురుషార్థ నిధులు
ధరణి వెలయుత టాకాది ధర్మకార్య
సప్త సంతానములను బ్రదీప్తు లయిరి.

వ॥ అందు॥

సీ॥ లలితస్వరూపుఁ డెల్లారెడ్డి నిజభార్య
యైనలింగ్యన పోచమాంబయందు
సరసులై తగిన విసారెడ్డి ముత్తెపు
రెడ్డియుచిన కామరెడ్డి యనెడు
పుత్రులఁ గనియెఁ బిత్తుబ్రతువన్న ములలోఁ
జినకామరెడ్డియు చెలువుమీర
మహిత పోతారెడ్డి హిత కంతారెడ్డి
మాధ్యుఁ డెల్లారెడ్డి యనెడు సుతులు

గీ॥ శ్రీలఁ గిరందు లోఁబోతి రెడ్డిభార్య
యైవెలయుపోచ మాంబికయందుఁ గనియె
బ్రీతినెల్ల నృపతి జోగిరెడ్డియనెడు
సుతుల నిద్దరి త్యంత సుమతి హితుల.

క॥ వారిరువురిలోపల నె। ల్లారెడ్డికి భార్యయై యిలాతమ్మున వి
స్తారధన ధాన్యములచే। మీరెఁ జగ్గమ్మయనెడు మెలఁతతలంపన్ ౭౦

గీ॥ సుగుణ తతోత్పదరండైన జోగిరెడ్డి
భార్య యైనట్టిచొక్క మాంబావధూటి
యందుఁ జనియించి రిద్దరింపొందఁ బోతి
రెడ్డియును జోగిరెడ్డియన్ న పతి నరులు.

క॥ ఆజోగా రెడ్డియ కో। భాజతుఁడై తనర నతనిభార్యామణి శ్రీ
రాజిల్లె లింగమాంబ సు। ధీజననుత సద్వివేకధీయుత యగుచున్ ౭౧

సీ॥ ధరఁద ధగ్రజుఁడు పోతారెడ్డి తద్భార్య
నర్వమ్మ సర్వమ్మ సన్నుతింప
సర్వ కాలోల్ల సత్సంపత్స మృద్ధిచే
మానిత షోడశ దానములను
జేయుచు భూసు రాశీర్వాదము లఁజెంది
సకుటుంబవైదిక ప్రకరములను
రప్పించి యన్నవస్త్రంబులా భరణంబు
లందేల్చి వారలా నందమొంద

గీ॥ జేసె శ్రీసాంబశివపూజ శీఘ్ర ఫలద
సద్వ్ర తాచార ధర్మంబు నలిపెఁదత్ప్ర
సాదము వహించి రాజన్న చౌదరేంద్రు
గనియె నమృతాబ్ధి చంద్రునిం గనినయట్లు.

సీ॥ నిరుపమ శ్రీకామినేని రాజన్న భూ
పాలుఁ డౌదార్య సంభ్రమము బూనఁ
గల్పాగ మంబును కామధుగ్ధేనువు
చింతామణియు యతు శేఖరుండు
శంఖనిధానంబు చలియించు చోరజో
భరము క్షీరంబుల బహుళ తేజ
మును న ను ఘ్యాసంబు మినుదారిని వహించి
చేరి తద్వితర ణాక్షేప మొంది

గీ॥ లోకులకుఁ జాడ్యనై జగుణాకరతను
బొందుటయుకాని యదియున పూర్వవృత్తి
జెంది లజ్జించి భూతల స్థితులవిడచి
దవ్వు దవ్వులనుండెఁ దత్సముదయంబు.

క॥ శ్రీరాజ నృపతి గుణ ల। నారయ శేషుండు వక్త్రమై యుండినచో
నారూఢి నెంచునేమో। ధారుణి వేరొక్క డెన్నఁదర మాపరగా ౨౨

గీ॥ అలరు శ్రీకామినేని రాజన్న నృపతి
సకలధర్మంబు లార్జించి సంభ్రమింప
సరస తత్కరగురుకల్ప తరువువలన
నిరుపమితసద్వ్య శశూర నిధిజనించె.

సీ॥ ఆరాజ నృపవరుండ ఘనాడతుకో
ద్ధేయక తృటిదరి క్రేష్ఠశీర్ష
విభ్రష్టమకుట హారావళ్భ్రమ భ్రస్వత్స
తంగాభయ ప్రధాటికోద్ధ
సంగ్రామ భూరజస్సంచయం బలరంగ
దళిత బంధురసింధు (హస్తి) ధన్యకుం
ముక్త ముక్తాఫలాసక్త తారావృత
స్వర్వధూ ముఖచంద్ర వారమొసయ

గీ॥ తురగ పరిసృథ ఖురపుటోద్ధూత శత్రు
భూతలాధీశ సంపత్ప్ర భూతలక్ష్మి
దనర నద్భూరి సీమాభి ధానపరగ
ణాధి పత్యంబు బూనె నత్యంత శక్తి.

గీ॥ రాజ భూపాలు సత్కీర్తి తేజమెసగ
లలిస నుస్తదిగంతరంబులం జరింప
శశభృదు పలాంశ మలయాద్రి సకల తటుల
చంద్రికాబుద్ధసమముల్లై ఝురములయ్యె.

చ॥ సలలిత కామినేపకుల సంభవురాజ నృపాలు సద్గుణం
బులు నచియింప వ్రాయఁజనువం బచరింపఁగ శక్తులే మొకు
డలి పతిసూర జిష్ణులను మాననుగ నొందగ నన్యులైనవా
రలు వివరింపనేర్తురె ధరాతల మందొక యించుకేనియున్. 23

మ॥ వరరాజన్న నృపాల మౌళి విలసద్వాహ్యాళి వాటింప భీ
కర నానారథ సద్భటాంఘ్రిజ పరాగంబంతటన్ నిండినన్
సురకూలంకష మర్త్యలోక నదియై జూపట్టె మర్త్యాపవగా
పరిపాతాళ తరంగి ణీవశమునై వర్తించె లోకుల్ గనన్. 24

సీ॥ దానంబు సత్పాత్ర దానంబు వివరింప
ధర్మంబు పాలన ధర్మమరయ
త్యాగంబు సూధవ త్యాగంబు తలపంగ
మతము శైవాచార మతముపో
రక్షకత్వం బార్త రక్షకత్వం బెన్న

సితు దుర్జనశత్రు శిక్షయొంచ
పక్షంబు వైదుష్య పక్షంబు వర్ణింప
సక్తి వేదాంత ప్రసక్తి చూడ

గీ॥ భక్తి గురుదేవ తావిప్ర భక్తి దెలియ
నడక సకలంబు మెచ్చిన నడక పలుక
నన్నిగుణములు శ్రీకామి నేని రాజ
నృపతి కలరు ననంగ వర్ధిల్లెభువిని.

గీ॥ సద్గుణంబుల సేవించు సద్విపులను
స్వప్రకృతినిఁజేర్చు సద్దర్శనంబులరయు
సద్బలంబుల రక్షించు సంతతంబు
రాజభూపాలుఁడీరీతి రాజులెన్న.

గీ॥ కంఠ విషమెల్ల కౌక్షేయకమునఁగీర్తి
యందు గంగను శాత్రవునందు దిగ్వ
సనము సుందర ముఖమున చంద్రునునిచి
రాజశేఖరుఁడలరె నౌ తేజరిల్లు.

సీ॥ మానిత శ్రీకామినేని రాజన్న చౌ
దరి కీర్తి వ్యాపకత్వంబు నొంది
పూర్ణ శుభ్రాంశుని పుత్రునిగాఁజూచి
గంగను హితుర్థాలుగాఁ దలంచి
కలశవార్ధిని సుహృద్గణ్యంబుగా నెంచి
కైలాసమును సుతుగా విధించి
తారావళుల తార హారాళిగా నెంచి
మంద్రాద్రిని వేరమతి వచించి.

గీ॥ శాత్ర వాకీర్ణ దుర్వర్ణ చటుల తమస
పటల మడగించి యాచక ప్రతతిమాన
సాంచిత చకోరములకు నాహ్లాద మొసఁగి
మించి నకందివషులు రాణించియుండె.

గీ॥ అమ్మ హేమమహీపతికి భార్యలు తలంప
రామచిన రామయును నామభా మినులును
వారలత్యంత సద్ధర్మ వర్తనమున
వెలసిరి లలోనఁ బతిభక్తి విభవమలర.

సీ॥ వృష సమాఖ్య వహించు విభునిఁ గూడినకాంత
శుచి వృత్తి నొందిన సుందరాంగి
శమన ప్రియప్రాప్తిఁజెందు సీమంతినీ
పుణ్య జనప్రేమఁ బూనుసుదతి
జ్ఞాన ప్రచేతః ప్రసక్తి గాంచినకొమ్మ
పావనాత్మస్థితిఁ బరగుభామ
శ్రీద సమృద్ధిచేఁ జెన్నొందు భామిని
సర్వజ్ఞమతిఁ బొందు చంద్రవదన

గీ॥ తమ తమ నిజాంశము లనేక తనువుఁజేసి
శ్రీభవాని కొసంగిన ప్రాభవమునఁ
బొలిచె శ్రీపోతిరెడ్డీంద్రు పుత్రుఁడైన
రాజశేఖరు పత్నియై తేజమెసఁగ.

సీ॥ తనదు నామంబుచేఁ దనరిన వారల
ధన్యులగాఁచేయు దలచు సాధ్వి
తనకటాక్షంబున ధనవాన్ భవాయను
జనుఁడు నుత్తమ పురుషత్వమొందు
ధరణిలోఁ గలిగిన ధరణీశ పత్నుల
కిట్టి పేరొనగూడ దెంచిచూడ
లక్ష్మి సరస్వతి లలితాభి ధామంబు
లీయర్థ గతిఁజెందునే తలంప

గీ॥ ననుచుఁ భవపత్ని నిజదివ్య మైనపేరు
నీభవానమ్మ కొసఁగెను ప్రాభవముగ
ననిశ మింద్రులు వినుతింప నఖిలదాన
ధర్మముల నాచరింపుచు దనరెఁ బరగ,

గీ॥ కడిమినధర్మంల నర్థులై పుడమి వెలయఁ
• జేసిరి నిజాన్వయంబులఁ జెలఁగు చెలులు
కరుణతోడ భవానమ్మ గన్నయర్థు
లర్థులైయుండు టాశ్చర్య మగుఁదలంపఁ

సీ॥ ఏకత్వము వహింప కేవరేమి చదివిన
వారి పొందొందు నావాణినెన్ని
అలరి నానా జాతులనకనన్నై కాంతి
కత్వంబు జెందునా కమలనెంచి
సమయాంతరంబున సౌరాధి పత్యాప
ర్థిణాఫ్యలఁగూడి నశచీ దేవిఁదలఁచి
పలితులైన నరాధిపతులతోఁ గూడియు
దీపించునట్టి భూదేవి నరసి

గీ॥ వినుత కాలత్రయాబాధ్య విభవశీల
దివ్య సాధ్వీత్వ మెసయు నాదిమ భవాని
శ్రీభవానమ్మ కనుదినశ్రీ లొసంగి
సంతతంబును రక్షింపఁ జగతినలరె.

సీ॥ కలిత ప్రకృత్యహంకార ప్రకృతినొందు
నాత్మ తత్వంబున హర్షమొంది
అంచితవృత్తి మాయా విద్యలాదిగా
గలుగు విద్యాతత్వకలనఁ జెంది
శ్రీశివశక్తి సదాశివేశ్వరముఖ్య
మునమించు శివతత్వమున జెలంగి
ఏతత్సమస్త విస్ఫీత మార్గము గల్గు
సర్వతత్వంబుల సంభ్రమించి

గీ॥ సరవిబిందు విసర్గ సంసర్గమెనసి
తగన భేదంబునై భేదమగుచువిశ్వ
మునకు సాక్షిణియై మోదమున నటించు
సతి, భవానమ్మఁ బ్రోవుత సంతతంబు.

సీ॥ భవ్యమధ్యమలోక పాలకత్వముఁబూను
లీలా విలసితత్రి లింగభూమి
పరమేశ్వరుఁడు భక్తవరదుండు రాజన్న
దేశాయిని సృజించెఁ దేజములర
పరమేశ్వరుఁడు వినాభావ సంబంధని
బంధనంబునఁ దగు భాసురాంగి
యగు భవానీదేవి యవని భవానమ్మ
గారినిఁ బుట్టించెఁ గరుణతోడ

గీ॥ మానిత ప్రాజ్యపూజ్య సామ్రాజ్య మెనసి
నీతిమంతులు మెచ్చ నాపూతమతులు
దానధర్మ వ్రతతపో విధానములను
సంతుకై సల్పుచును నొక సమయమునను.

క॥ శ్రీకరలేముల వాడపు। రాకర పాషండ మతనిరాకర భక్తా
నేకర తాఖిల వరధా। రాకరతఁ వెలయురాజ రాజేశ్వరుడున్.

సీ॥ విదిత విప్రక్షత్రి విట్ఛూద్ర జాతంబు
బలసిరా సకలవైభవముతోడ
గదలి తద్దర్శ నాకాంక్ష నెమ్మనములోఁ
జిగురింప వారలా క్షేత్రమునకు
వేజనియానుపా విశ్వ విశ్వంభరా
మాతా పితరుల సమానమూర్తుల
లవ్య యుల్ పూర్వ జాయాపతులైనయా
భవ్య దేవతల సంభ్రమముతోడ

గీ॥ స్వప్రదక్షిణభక్తి దీక్షా ప్రణామ
ముల నొనర్చి సకల సపర్యలఁ దలిర్చి
తివిరి తదుభయ పాదపద్మములనైజ
మానసాంతరమున నిల్పి మహితభక్తి.

క॥ ద్విత్రితయ చతుర పంచమ। రాత్రిందివసములువిహితవ్రతములుసలుపన్
మి తేర్చుగువహ్ని నేతుర్రఁడు। పాత్రింబగువర మొసంగబహుశీఘ్రముగన్

క॥ వచ్చితమయిచ్చకోలఁదిగ। నచ్చపున్నెంపు పనులునా ర్యాగ్రగణుల్

మెచ్చ నలుపుచుండగని। ప్పచ్చరుఁడును పసిఁడిగన్న పగిదియునపుడున్.

ఉ॥ శ్రీయుత సత్యసూక్తి పరిశీలిత నిశ్చయ యుక్తి శౌర్యధై
ర్యాయతనక్తి దేశికపదాంబురు హద్వయభక్తినిత్యల
క్ష్మీయుతనానురక్తి వసుధామర కార్యనియుక్తి శ్రీకుమారా
యత సక్తి నిప్పడగరాజ నృపాలుఁడు సంభ్రమింపుచున్.

సీ॥ ప్రభవించినది మొదల్ రాజన్య చౌదరి
మహనీయు రాజన్య మాన్యమకుట
రత్ననిర్యత్న నిర్యత్న భాసందోహ
నీరాజితాంఘ్రి పంకేరుహుండు
హార్యగ్ర జోదగ్ర శౌర్యధుర్యుండు స
ర్వక్షోణి రక్షా విచక్షణుండు
స్ఫూర్తి సద్గుణకీర్తి సర్తితజ్యోత్స్నావృ
తద్యోత లాగార హృద్యవిభుఁడు

గీ॥ నిజభుజాభోగ భోగభృన్నిశితజిహ్వా
కాభకరవాల ధారావిహారణవైరి
శస్తమస్తకకందుకాచ రజన్య
విజయలక్ష్మీకరగ్రాహ విభవమొందె

ఉ॥ శ్రీరుచికామినేనికుల శేఖరరాజ నృపాలు కీర్తుఁగా
శా రమణీ నితంబముల సంతతమున్ తెలిబట్టు చీరలై
వారి యురోజకుంభముల వట్టువము తైపుహార వల్లులై
వారి శిరంబులం గుసుమవాసిత దామములయ్యెనయ్యెడన్.

సీ. శ్రీరమ్యమగుఁదత్ప్రధానపురంబును
చారులక్ష్మీ విలాసంబటంచు
సకలావనీపతుల్ శౌర్యప్రదంబైన
స్థానంబనుచువీరసముదయంబు
విద్యాలయంబని విద్వాంసులుప్రబంధ
కర్తృసంస్థితియని కవిజనములు
పంచాశుగాశుగాస్పదమని పల్లవుల్
గాంధర్వపదమని గాయకులును

గీ. నలిన భవగేహమని బ్రాహ్మణ ప్రవరులు
రత్నమయపేటమని వైశ్యరత్నములును
నలసినట్టులవర్తింపవారివారి
కావ్యమీడేర్చు రాజభూకాంతుఁడెప్పుడు.

గీ. ఆమహీపతి రంగమాంబాభిధాన
భార్యతోఁగూడుకొనిమహాభాగ్యమొంది
యచ్ఛతరచంద్రచంద్రికలనఁగసామ
రస్యసారస్యమువహించి ప్రమదమొందె.

సీ॥ తనదుమానసనసరోధామంబులోన శ్రీ
కామేశ్వరుఁడు హంసగతి వహింపఁ
దనదు వీక్షామృతోదధితరంగములలోఁ
బరశివుండు రథాంగ సరణి తాల్ప
తనదుస్మితేందువాతపసంచయములోనఁ
బరమేశుఁడుచకోర వరముగాఁగ
తనదు ప్రసన్నాస్య వనజంబులోపరా
త్పరశభుఁడు మధువ్రతంబుగాఁగఁ

గీ॥ తనదు విశ్రామహేతు సౌధంబునందు
బరమ పురుషుండు బర్యంక భరముబూన
తనదు శ్రీ త్రిపురేశ్వరీ ధరనురంగ
మాంబకభ్యుదయ మొనఁగునసుదినంబు

గీ॥ అపరాశంభుఁడే రాజభూపతీంద్రుఁ
డగుచు ధరణీ తలంబున నలరుచుండి
రంగమాంబాఖ్యదగు సతీరత్నము కు
నింపుసొంపులు బుట్టించి పెంపొనర్చె

సీ॥ తాను రాజేశ్వరత్వము జెంద భ్రమరాంబి
కాత్వమొందిన కులకాంతవలయు
గాక శ్రీరంగయార్య ఘననామమేరీతి
నడువ వచ్చునటన్న నుడువులరయు
విష్ణు వల్లభుఁడను విఖ్యాతి శివునివా

పరాంగంబునను విష్ణు వధివసించు
ననిపురాణంబులం దనరుచున్నది మఱి
శ్రీ శబ్దమున కర్థసిద్ధిదలంప

గీ॥ రమణ శ్రీయన పార్వతి, రంగమనఁగ
దత్పదము నకు నర్థమై ధరవెలుంగు
గాన శ్రీరంగయను నామకరుణమెన్న
వెలసె రాజన్న చౌదరి విశ్వమునను॥

గీ॥ అట్టి రాజన్న చౌదరి కనుజయగుచు,
రాజమాంబదలిచెఁ నా రాజబింబ
వదన, సుందర తరకుందర దన, లక్ష్మి
సదన, యై సకలజనంబు సన్నుతింప॥

క॥ స్ఫాయత్కీర్తి స్ఫూర్తి గు
ణాయుత తద్దంపతులకు నాత్మజులు మహో
పాయుల శేయులు గేయులు
ధీయుతులై వెలసిరిఁ నుధీనుతులగుచున్॥

సీ॥ ధన్యతరప్రబంధముల సందర్భించి
యంచత్తదర్థంబుననువదించి
విద్వజ్జనంబులఁ బిలిపించి వారితో
భాషించి శిద్ధాంత భావమెంచి
తత్కాంతశాస్త్రార్థంబు తన్మనోరథశిద్ధి
గానొసంగుచు రాజకార్యసరణి
నయతప్రజాపాలనంబొనర్చుచు నిరం
తర శైవభక్తిచే ధన్యులగుచు

గీ॥ సతతగురు దేవతాద్విజ వితతులకును
సమ్మదముగాఁగ వర్తించి సకలధర్మ
ములనొనర్చుచు సన్నదమ్ములు గడంగి
ధరణిపాలించె బుధవరుల్ దననుమెచ్చ

మ॥ సదయుండక్షర పక్షదక్షుఁడు మహాసత్వుండు గంభీరుఁడీ
ద్ధ దయాళుండ వికత్థనుండు సుజనత్రాణుండు శౌర్యాఢ్యుఁడ

భ్యుదయంబొందిన నాటనుండి వరధీరోదాత్తుఁడై శాంతుఁడై
పెదరాజన్న నృపాల సూనుఁడలరున్ బృథ్వీస్థలిన్ నిచ్చలున్॥

మ॥ తనుమధ్యాతతి పంచబాణుఁడు మహోత్సాహుండు శస్త్రాస్త్ర సం
జనితాహ్లాదుఁడు వేషభూషణ కళాసంపన్నుఁడర్థార్జనం
బును తద్వృత్తి విధానముం గలిఁగి సంపూర్ణాభిరాముండునై
చినరాజన్న నృపాల పుత్రుఁడలరెన్ శ్రీ దాత్మజుండోయనన్॥

మ॥ తొలుతం దామదిఁ గోరునట్టులను సంతోషంబు నొందించు వా
రల వక్షోజనితంబ కంఠములతో రాపొందు నానంచుఁ
దజలకేళీ వలమానమానినుల వస్త్రంబుల్ వెసంగొన్న గో
కుల వర్ధిష్ణుఁడు కృష్ణుఁడింపొసఁగు శ్రీ గోపాల రాయాకృతిన్॥

ఉ॥ లోలతవర్షబిందువులలో నొక్కటైనను పోకనీక గు
ట్టాలను ద్రోలువాడనను రాకొమరున్నగి చెప్పినట్లు పో
జాలిన తేజాలంబరవఁ జాలుదు రెప్పుడు రాజశేఖర
శ్రీ లలితాత్మజాధిపులఁ జెప్పఁగ నేటికి సర్వవిద్యలన్॥

గీ॥ వారితో బుట్టువైనట్టి వామనయన
సోము నెన్నంగఁ దరమానె సుగుణములను
బాలయైయుండి విద్యా ప్రథానమొందు
బాలయనఁదగు ననిజనుల్ ప్రస్తుతింప॥

వ. అని యివ్విధంబున వంశావతారం బభివర్ణించి.

సీ॥ శ్రీమహాలక్ష్మీప్రసిద్ధగౌతమగోత్ర
పాత్రమై ప్రతివాది జైత్రయగుచు
వర్ణ్యమైన శాతారివంశ వారిధియందు
శరభావ్యయామాత్యచంద్రుఁడలరు
నతని కులాంగనయైన యంకమ్మ సా
ధ్వీజనస్తుతయయి తేజరిల్లెఁ
దద్దంపతులకు శ్రీ తామరసోద్భవ
హరిహరాంశంబుల నవతరించి

గీ. రతులితౌదార్యులంచితాహార్యధైర్యు
లలఘునిజరాజరాజ్యకార్యప్రనిర్వ
హణధురంధరుల సమాన వినయవర్యు
లగు సుపుత్రులు సద్యశస్థగితఘనులు.

సీ. సద్గ్రంథసంధాను సంధానతద్విలే
ఖనతదర్థావబోధనమెఱింగి
ప్రాక్ప్రశ్చితమోత్తరావాక్పండితులుమెచ్చ
రాణించి రాజాధిరాజులెన్న
గ్రామాధికారతకామినేన్యన్వయ
రాజశేఖరకృపం దేజమొంది
తుత్పిపాసార్తభూసురసంచయాభ్యవ
హారాంశుకంబుల నలరఁజేసి

గీ. సరసరాజన్నలింగన్న చంద్రశేఖ
రాఖ్యమంత్రులు సకలప్రజానురాగ
మునను శ్రీరామరెడ్డీంద్రు పురవరమునఁ
బుత్రపౌత్రాభివృద్ధిచేఁబొలిచిరెలమి

శా. చండీశాంబుజవైరిచంద్రదర శశ్వత్కుందమందారవే
దండద్విట్ఛ్కందంబుదత్రిదశవేదండాహిరాట్కామధు
కాండోద్భూతసుధాతుషారఖగరాట్కాంతోజ్వలత్కీర్తి భా
కాండాశాంతకొతారి చంద్రసచివాఖ్యాకుండు సామాన్యుఁడే

శా. మంత్రోక్త్యూర్జితగజదన్యసచివోన్మత్తేభపంచాననుం
డింద్రప్రాభవరాజశేఖర కృపాన్వీతుండు మంత్రాంగని
స్తంద్రాంతఃకరణావధీరిత సురాచార్యుండునై బొల్చెనా
చంద్రుండగ్రజ లోచనోత్పల శరచ్చంద్రుండనన్ ధాత్రిలో.

మ. యతివర్యాచరితప్రభక్తిముఖమోగ ధేయగాథేయస
త్క్రతుసంరక్షణ శిక్షితాసురసమోధాత్రీశధాత్రీశక
స్తతనుత్పావహదూరితానభిమతాసన్మార్గ పన్మార్గణా
... ధృత్పురిదీశసుందరతరా కల్పాత్మకల్పాత్మకా.

క. హరిహయవందితపాదా • హరిహయసుత గర్వహరణ హరిసుతమిత్రా •
హరిదీశ వినుతచరితా • హరివంశపయోధిసోమ యమలిననామా.

మాలిని. జలజసదృశనేత్రా, జాతరూపాచ్ఛనేత్రా
విలసదరుణగాత్రా శ్రీశుతోదారగోత్రా
ఖలకువలయమిత్రా కావ్యకృద్వీరమిత్రా
ఫులినతలకళత్రా భూమిజాతాకళత్రా.

గద్య. ఇది శ్రీమద్రామ చంద్రసాంద్ర కరుణా కటాక్ష వీక్షణ, ప్రసాదప్రాప్తోభయభాషావిశేష కవిత్వ తత్వనిర్మాణకర్మఠ చాతుర్యధుర్యపరాశరగోత్ర రాపాకలింగనార్యపుత్ర లక్ష్మీపతికవి ప్రణీతంబైన శ్రీకృష్ణవిలాసంబను మహాప్రబంధంబునందు ప్రథమోల్లాసము సంపూర్ణము. శ్రీ శ్రీ శ్రీ





శ్రీరస్తు

శ్రీకృష్ణవిలాసము

ద్వితీయోల్లాసము

క॥ శ్రీరాజత్కారుణ్యా ర • సారూఢ కటాక్షణేక్షణా మోదిత వి
స్తార ధనధాన్యమాన్య • శ్రీరామారెడ్డిపేట శ్రీరఘురాన్॥

—* షష్ఠ్యంతములు *—

క॥ ఏతాదృశగుణగణవి • స్ఫీతునకతిమోదభరిత శీతలవిలస
చ్చేతూదయచరమధరధ • రాతల హితసుతయుగ నవరతనతనుతికిన్॥

క॥ వరదాయక, పరహాయక, • నిరపాయక సాయక ప్రణీతాంబుధికిన్
శరధీకృతశరధీహిత • కరధీరత దాశరథికి ఘనతరరథికిన్॥

క॥ ఉగ్రాక్షస్తుత్యునకు స • మగ్రప్రత్యగ్రబల సమన్వితవిలస
ద్విగ్రహసముదగ్రహ పర • నిగ్రహనమనుగ్రహునకు నిత్యాత్మునకున్॥

క॥ బంధురగంధకబంధక • బంధాభింధన కృపీట భవశస్త్ర శ్రీ
సంధానసమింధాన స • ంధామునకవనిజాభి రతధామునకున్॥

॥ క్రోధారుణ సాధారణ • తాధారణ తాక్షిశిక్షిత సరిత్పతికిన్
గాధాన (స) వశోధావహ •, బోధాజహదాత్మ విత్ప్రమోద స్థితికిన్॥

॥ అనదృశ బలదోహల దో • హాసితాసితగళధనువుక సుహృదయాను
శ్వసనగ్రసనవ్యసన వి • లస సద్విరసన శరాద్యలంకరణునకున్॥

॥ జీవనజీవనసుని జన • పావనపావనవపుర్మహాస్థితికిజగ
ద్రావణరావణ సైన్యము • హావనహావనకనత్కృదనలోద్ధతికిన్॥

। నిరుపమధన ధాన్యాధిక • వరరామారెడ్డిపేట వాస్తవలక్ష్మీ
కర దివ్యమందిరాంత • స్థిర సీతారామునకును శ్రీరామునకున్॥

వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన శ్రీకృష్ణవిలాసంబను మహాప్రబంధంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన

ఉ॥ పుణ్యము, హోమధూమ పరిపూరిత గంధిల సూనతానతా
గణ్యము, విశ్రుతశ్రుతి వికస్వరసుస్వర హోత్రుగాత్రలా
వణ్యము, కీరశారి పికవార నినాదవినోదసైమిశా
రణ్యముఁ, సత్తపోధన భరణ్యము, సర్వశరణ్యమై తగున్

వ॥ అచ్చోట

సీ॥ ఆత్మప్రకాశముల్ సావయవములైన గతిదివ్య రోచులంగములఁదోచ
లలిసుఖామృత మాత్మలనునిండి దైవారెననభసితా నులేపనములలర
నతిబోధవటవిట పృంచజ్జటలనంగ శిరములఁ గెంజడల్ మెరయుచుండ
వశమైనప్రకృతి తత్త్వశ్రేణియుం బోలి కేలు దామరలక్షమాలలొనర

గీ॥ విస్ఫురద సాహాత సమిద్ధ వితతవిశద
భాస్వరబ్రహ్మ నాదాను భవసమృద్ధ
హర్షిత బ్రహ్మ దేవరాజర్షి వరులు
యతులు వర్తింతురు తపోని యతులునగుచు

వ॥ మఱియు నవ్వనంబు కృతాదిదై మనోరథ ప్రియవ్రత రహితంబు, త్రేతావృత్తియై మలీమస పదవి హీనంబు, ద్వాపరాంతంబై ధార్తరాష్ట్ర విరహితంబు, కలికాల సమానంబై కామక్రోధాది వర్జితంబు, బ్రహ్మసభ యనందగి గాలవ, శాండిల్య, శమీక, శారదా న్వితయై వైష్ణవ స్థానం బనందగి విష్వక్సేనాంచిత మన్మథ మాధవి విలాసంబై శ్రీశైలవాసం బనందగి సన్నిహిత గుహా మల్లికార్జునంబై ధర్మరాజ మందిరంబనందగి భీమార్జున ద్రుపద కులంబై యొప్పుచుండి

సీ॥ కరిశరీరోచ్చండ కండూతులడగంగ
బలసింహములు నఖంబులను నిమురు
గోసంచయము నంటి గో శిరంబులనెల్ల
వ్యాఘ్రముల్ శరముల వదలఁజేయు
తృప్తితాఖుంతతుల్ ప్రియము నొందుచునుండ
సవిధ మార్జాలముల్ స్తన్యమొసఁగు

పన్నగాపత్యమా పన్నత్వము వహింప
నకుల వ్రజము లాల నమ్మనేయు

సీ॥ తవిలి హారిణంబులను మృగాదనగణంబు
లాఘవోల్లంఘన క్రియలను గరంపు,
సహజవైరం బెడగంగ సంయమీంద్ర
ఘనతపో బలమునను తద్వనముదనరె.

క॥ ఆనైమిశ మనువనమున • జ్ఞానాంచితబహుళ విషయ సాగరజనతా
నూనజ్ఞానవిధానని • ధానులునగు మునులు సూక్తి దనరుచునుండన్

క॥ సూతు, న్నిరతర సమ్యగ • సూతున్ సత్కథ శతాంగ సూతున్ విద్యా
సూతున్ వేదాంతోదిత • సూతున్ భవరోగహరణ సూతున్ సూతున్

క॥ కలయంగనుగొనిస్వామీ • నలినాక్షు గుణానువర్ణనమునఁ బాముని
ర్మలినాత్మకరణులుగా • నలరింపగవలయు నొక్కటడుగఁగవలయున్.

క॥ శ్రీమత్కృష్ణ చరిత్రల • వేమారు వినంగ మదికి వేడుక పుట్టెన్
మీమనమున హర్షింపుచు • సామీ చిన్మోక్తి కథను సమకూర్పుమనన్.

క॥ అని యివ్విధమున శౌనక • మునిముఖులు ప్రమోదితాభి ముఖులై పలుకన్
వినిసూతుం డానందంబు బునఁ జెప్పదొడంగె సకల పుణ్యకరముగన్.

కథాప్రారంభము

రుక్మిణీ పరిణయము

మ॥ లలితాత్రేయ శిలాకళాకలితశాలా జోళికా కేళికా
లలనాపారహరిన్మణీ ప్రకటకా లస్మాన్యచ్ఛదూర్వప్రథి
స్థలదాత్మాంకమృగాగతశ్రమ చలచ్చంద్రంబు నాద్వారకా
విలసత్పట్టణ ముర్విలో వెలయు నావిశ్వంభరావాసమై.

సీ॥ శశికాంత మయసౌధ జాలాగ్రతలముల
నీలజాలంబుల నిగ్గుమీర

మిహిరాశ్మకృతశిరో గృహశిరంబులఁ బద్మ
రాగకోరకములు రహివహింప
వాలవాయజకీలి తాలయాగ్రంబుల
మరకత కలశంబు మెరపుజూప
వజ్రగోపురశిఖా వాటులకురువింద
కలితోప ధానముల్ కళలువెలుఁగ

గీ॥ జలధి గళగళ రవనముచ్చలదభంగ
భంగసంఘటితామూల బహుచిరత్న
రత్న నిర్యత్కర విచిత్ర రత్నసాను
సానునిభవప్రమున సదాశ్చర్య మొసఁగె.

చ॥ జలనిధి వీచులందవిలి శంఖములున్వెలిముత్తియంపుజి
ప్పలు రతనంబులున్ ద క్రు వులపాకురు వట్టినజాళువాజిగిన్
ధళధళవెల్గుసాలము నితాంతముచూడ్కికి వేడ్కజేసెనా
సలలిత తారకాతతి విశాలతలంబగు నాకసంబునన్.

చ. ఎఱమి బెహారులిండ్లకడ నెఁడగఁబోసిన మానికంబురా
సుల, జలముక్తమూహములు సోరనగండ్లను జొచ్చి తెచ్చియ
జ్జలనిధిలోన వాసల వెసం గుఱియించిన నాటనుండిత
జ్జలధికి రత్నరాశియను సంజ్ఞదగన్ విలసిల్లు ప్రోలునన్.

చ. బలయ నౌకానౌకప్పుడు విధూపలదీపిత సౌధయూధచం
చలనియ నాలకా చరిత సారతరాగరు భూమధూమముల్
జలధరమూర్తిఁ గైకొనిన సాకెకుఁ జేరిమయూరవారముల్
గలయనటింపఁ గాఁగినుచుఁ గౌతుకమొందుదు రజ్జనౌఘముల్

సీ॥ తనయందుబుట్టు రత్నముల సొంగంబుగా
దెచ్చిరి వీరని తెగువఁజేసి
పొదలి మహారయంబున తరంగములతో
దార్కొని యాకోట దాటలేక
మొనసిమిన్నందిన ప్రోతనడంచుక
వెలవెలనె నీచవిక్రృతితోడ

నడుగంటి పెనురంతు లడరనటించున
వ్వరుగనుంగొని కనికరముదోపఁ

గీ॥ బెలుచకలు వలచె లిచలువలను గలయు
నిలయముల బుడిబుడివచ్చు నీటిదాక
యలరు మిన్నేరు జలనిర్గ మాఁగతాత్మ
యగుచు నూరార్చు జలధినానగరిలోన.

। పొలుచునగాన భావమునఁ బొందుగసాగరునిం జయింపగా
నిలగల యేటుబోటులకు నెక్కువయానల వేల్పుటేరున
న్గలసెను నీవుస్గనలయ గావలదాయని క్రిందిటేరుతో
జగమొనరించెనో యనఁగ జాలవెలుంగు నగడ్తలప్పురిన్.

। మెరుగుల కేతనంబులను మేలిమిచీర చెరంగులూఁగగా
సురపుర లక్ష్మినింగెలువ జూడనెదిర్చిన దారసిల్లుమం
గెరలుచు చెంపబెట్టగనుకించె ననన్ శశిమండలోర్ధ్వగా
వరణ శిఖాసమున్నతి జవంబుననప్పుర లక్ష్మి గన్పడెన్.

। స్ఫాటికోపలయుక్త వాటంబులప్పద్మ
రాగగోపురములు రక్తిగొనఁగ
కెంపులజిగి తోరణంపు సంచయములు
నీల సౌధంబులఁ గేలిఁగొనఁగ
సారహారిన్మణి ద్వారంబులుకురంగ
భృచ్ఛిలా గృహముల పెంపుగొనఁగ
నమృత ప్రనాళికల్ విమలమాణిక్యంబు (పు)
రాశికెల్లను మంచి రంగుజూప

గీ॥ నయముమీరంగ పురివస్తు చయమునెల్ల
నజహరులురుద్ర జలనిధు లనుదినంబు
విలువజేయంగ వచ్చిన పొలుపుదెలిపె
నచటి సౌధాది గణములు రుచులఁ దనిరి.

సరకు సేయక చటి సామజంబులు సదా
దానమార్గము మరఁ దవిలియుండె.

మ॥ వనజాతాప్తు వహించి మించిన వారిద్వర్ణాశ్వమీ దృగ్గతిఁ
జనలేదెట్లు ... నీ గవయిరా సంద్రంబు లేడింటినో
క్కనిమేషంబున దాటనేర్చు గం వేగంబిద్ధ నానావిధాం
కనమన్మద్వద్య్రశమం చుమించెను తురంగ శ్రేష్ఠముల్ శత్పురిన్.

మ॥ చెలగుఁ ... త్పురిజానుమాత్ర సలిలస్థేమోల్ల (సత్వా) ద్యుతై
చెలువల్ చంద్రశితాంగరాగము తగఁ జేరంగఁ జేనుండ ... ం
తలఁద్రోయఁ జలదేవ తాత్ములని వేడ్కఁ జూచు తజ్జన్య జం
తులకోలాహలని స్వనంబలర చేతోమోద కృద్దీర్ఘికల్

మ॥ పరిపక్వేక్షు చయోద రార్ధబహిరుత్పన్నంబులై ముత్యముల్
దొరయఁ నీటగు వీటికల్ మధురస స్తోమప్రణాళీభవ
త్సరణిఁ ద్రవకర్దమీకృతన రాధారఁ నగా బఁడశ
ర్కరగాఁ జేయగ నోపునాపుని నాఘూటంపు తోతోటలుఁ

మ॥ పొలుచుఁ నిష్కుటసీమలఁ దగు ద్రాణంబుల్ బూను రాకొందులఁ.
కలజాంబూనద నాళముల్ జలజలత్కారంబునఁ నీరముల్
వెలినింపఁ బలిపూః పురస్సరసరి ద్వీచీ చరద్భోగభృ
ల్లలనల్ చిమ్మన గ్రోవులంబయికి లీలం జిమ్ము చందంబునఁ

మ॥ కలయన్పొగరు రంగులందనరిలోఁ గన్పట్టు నాచుట్టు బి
ల్లల చెన్నొందు విఘూపలా వృతులీలం ద్రోచు కూపాళిర
థ్యలఁ బెంపొందిర మార్జనాపరతచే ద్రవ్యేశుఁ దర్పించు మే
ల్గల ధౌతాంబుజ పుంజమోయనఁగ సంకాశించు నాప్రోలునఁ

సీ॥ పొగడపట్టెరిగింపు పూర్ణచంద్రానన
పొగడపట్టులరేల పొదలకడనె
సొబగైన కైదండ సొమ్ముదెచ్చెవె చెలి
కైదండ కిడెను ను కానులొకఁడు
నీబంతిసొగసుదే నీలనీరదవేణి

మరువ మొప్పుచిక్కైన పరిమళించు నెలేసు;
మరువమన్న దినాటి మాత్రమింతె

గీ॥ యనుచు దమలోన ననుభావాదికముల
యుక్త్యలంక్రియ నొందించి యువజనముల
నోడజేయుచు వలపు పూబోడు లెప్పుడు
విరుల నమ్ముదు రామహా పురమునందు.

మ॥ కలమత్స్యాకృతుల సంచితాంచితములై గన్పట్టు మంచెల్ పత
త్రులుం ద్రోయగ గయిసేయు ఘంటల సముద్భూతంబు లౌ నానమున్
స్థలదధ్వన్యజయాత్మ భూశుక తురంగసాన కృత్యాదింగో
త్కలివహోట్టాంకిత టంకణాఘ్వనులుగా సద్బాహ్య దేశంబులన్

శా॥ ఆదిత్యస్వప్న శరదున్నత త్వములు దవ్యాహార యోగ్యంబులా
ర్యాదానస్థితు లజ్జనస్థలులు శ్వేతావాస భూముల్ శివా
పాదాంకంబులు రత్నకంధరులు స్వర్గార్హ ప్రదంబుల్ చర
ప్రభిదంబుల్ కృతకాద్రుల ప్పురమునన్ జెన్నొందు నాపొందుగన్

మ॥ అలరుందోటలు శృంగుతీవిములతో నగ్రాడు కాంతాళిపూ
విలుతుండట్టటుగాగ సమ్మోటలచే వేర్యుండదుద్ధ్రవణం
బులనన్ నాథులతో బెనంగునెడనాభూదాన పర్ణాంకముల్
కలితాంగంబులం దోచనప్పురమునన్ గన్పట్టు నాశ్రీలచేన్

మ॥ పొలుచుం గస్తురివాడ మేడల ధరీభూతాబ్జ జాతంబులై
జల జాతీత నువాసనార్థముగ మున్ సంపాదితంబైనగం
ధిలవస్తు ప్రకరంబు స్వర్భువన సాంద్రీ భూతులైనట్టిదే
హాలంకర్పించు కరండ తండములు నానుత్సాహ సంవాహతన్.

మ॥ చెలియా? యీ కనకాంబరంబులిచటన్ సింగారమై యుండరాం
వలజూడంగల పోకపొత్తులకు నే వాంఛించెదన్ జూచితే
నెలవే తోచెనటంచు బల్కు తటివానింగూడ వాడం బరం
బులం గైసేయుచు నొక్కనొక్క చెలిరేబూలమ్ముచుం దత్పురిన్.

క॥ వానికి వేయి శిరంబులు । వానికి సచరాచర ప్రపంచస్థితివి
జ్ఞానికి వాచస్పతి ముఖ । నానా వాగ్మ్ములకుఁ బొగడ న్యాయంబగునే.

వ॥ ఆప్పురంబున

సీ॥ శ్రీ. నోహరుఁ డాశ్రిత బృంద మందారుఁ
డఖిల లోకాధారుఁ డఘవిదూరుఁ
సంతత మోదాగుండు వసధి గంభీరుండు
ఘనమునఁ హరుండు ఖలహరుండు
నిగమాంత సంచారుఁడ గణిత గుణధారుఁ
డప్రతి మాకారుఁ డద్రిధరుఁ
డంచిత మంజీరుఁ డగ్గణ కేయూరుఁ
డుదయ పదాబ్జుఁ డభ్యుదయ కారుఁ

గీ॥ డైన మాధవుఁడ సురాప హారణముంచుఁ
డగుచు హరిహయ ముఖదివ్య లక్షితింప
నవతరించెను భవనదిన నతరీస
మాబ్జ చరణముండు శేషముడు సహ్యాసమున.

గీ॥ రాము మాధవు లాశ్రిత రామను ష
వులును వినుతాత్మ భూమాధవులును యాద
వులు విమలఖ్యాతల మహోధవులు నగుచుఁ
ననరి రప్పురసుందర తనువు లగుచు.

గీ॥ రామునకు రైవతుఁడు భాభిరామునకును
దనయునర్పించెఁ బూర్ణశాంత నయుస నుచు
భీష్మకుఁ డొసంగె శౌరికి విమల సుగుణ
మణిన శ్రీ రుక్మిణిఁ బుధమాన్య లలర.

క॥ బలరాముఁడు కాంతిహిమా । చల ధాముండ సమసమర సంధిత్సాదో
హలహలమున లోద్యద్దో । ర్బల భీముం డలరెనట్టి పట్టణ భూమిన్.

శా॥ స్వారాజ్య ప్రతిమాన మానముల శేవన్నించు నాద్వార కో
దారాపాలవిహారముల్ దవిలి విత్తస్వామ్య మాత్యాప్తవి

స్ఫార ప్రక్రియలం దలిర్చి సకలక్ష్మా మండలా ఖండల
స్ఫార ప్రాభవ రామకృష్ణులు మహాసామ్రాజ్య సంపన్ను లై.

వ॥ ఇవ్విధంబున విలసిల్లిరని చెప్పిన శౌనకాది మహామునీంద్రులు లక్కథకుం జూచి యో మహాత్మా; శ్రీ రుక్మిణీ కల్యాణం బాద్యంతంబు వివరింపవే యనిన నతం డిట్లనియె.

—• శ్రీ రుక్మిణీ కల్యాణ కథాప్రారంభము •—

క॥ స్వర్భువన భవన విభవా । విర్భవ దైశ్వర్య ధుర్య విపిన సదసనం
దర్భ విదర్భ విషయమున । హార్భ ర్త్యమ దెగడు తేజనుల రాజిల్లెన్.

గీ॥ దీపిత శ్రీదగు విదర్భ దేశమునను
కుండినాఖ్య పురంబును కొమరు మిగులు
నందు భీష్మకభూప పురందరుండు
జనరు నతనికి నేవురు తనయు లెలమి.

క॥ ధారుణి వర్థిలు చుండిరి । వారలతోఁ బుట్టువైనవని తామణిల
క్ష్మీ రూపరూప దీపిత । యై రంజిలె రుక్మిణీను మాఖ్యన్ ధరలో.

క॥ తనజనకు నింటి కతిథులు । జను దెంచి ప్రసంగరీతి సారస నేత్రుం
డను పమ సౌందర్యాదుల । ఘనుఁడంచు వచింప నతనిఁ గాంక్షించె మదిన్.

గీ॥ అలరుకుండిన నగరాగతార్థిసార్థ
ప్రనుత రుక్మిణీ హేవాక భావనాఖ్య
సఖ్య సౌందర్య సౌశీల్య సౌకుమార్య
ములను విని కృష్ణ దేవుండు ముదమునొందె.

క॥ ఈ విధమున నన్యోన్యస । మావిష్కృత కృతమనోరథావాప్తి న శ్రీ
దేవియును రుక్మిణీసతి । భావజజనకుండు మోహాంబధి మునిగిరన్.

గీ॥ బాంధవులు యదుసంబంధ బంధు తాను
బంధమున రుక్మిణీకాంత బంకజాక్షు
నకు నొసంగుడి యోగ్యంబనంగ రుక్మి
యనెడు [illegible]

క॥ విద్వ దనీహిత వృత్తిన్ । కద్వర చైద్యునికి నిట్టికన్య నొసఁగెదన్
సద్విప్ర ముఖ్యుఁడైనయు । ద్వాహావహున కొసంగు మతము నొప్పమి జెందెన్.

ఉ॥ భ్రాతతలంపుఁ దానెఱిఁగి పంకజలోచన యాత్మయందు సం
జాత విషాదవృత్తి నలజాత విషాద నిదాన దానవా
రాతి సరాతి భంజనుని. రమ్యగుణాకరు, కృష్ణు, శ్రీకరున్
సీత కిరాన్వయుం, దవదు చిత్తములో వినుతించె భక్తితో.

క॥ బలగూన మానసం...న । నలమానసతీల లానుయతను శరచలా
చల మానంబునఁ దగితా । వల మారుతమునకులోగి వనిత దలంకెన్.

వ. మఱియు

ఉ॥ ఏమనుకొందు, రుక్మి నిహితేశరుఁడై పరుఁడైన నాయుదు
స్వామిని నామనంబున వెసన్ వసియింపఁగ జేయు చుండఁగాఁ
బామరుఁడై చెలంగు శిశుపాలుని పాలుగఁదల్చె సంకనా
నోము ఫలంబు నింపకొనునో కొనదో మఱియేమి సేయుదున్

క॥ నేను సమానస రాజస మానస భగవద్గుణామృతా సారమునే
నానస తద్విభవమే । నానసయే సుని తలంతు నాత్మలో వెతచేన్.

క॥ వనజాక్షునెన్నదలఁప । త్తను తేతను తినిన భక్తితాత్పర్యసమి
జ్జనతా ఘనతా ఘనతా (నా) । రిని రొరిసి దారి తారి రీణవికారిన్.

క॥ తనునొందిసఁ దనుజెందిన । దనుబొందిన పసట పరయుదగు
కృష్ణుఁడు గ । గ్గ నోకనికొనునో । చపదనునోచనడోయటంచుసంతాపితయై.

సీ॥ వేదియై శతగర్త వాదియై సద్గుణా
మోదియైఁ దగువిప్ర ముఖ్యనొకనిఁ
బిలిపించి యొకరహస్థలినుంచి పూజచే
సలరించి పల్కెనో యగ్రజన్మ
వర్య! మిత్రత్వ సిద్ధార్థ్య సేవిత పదా
ర్యా నేఁజేయు విజ్ఞాపనంబు
వినుము నామనవి జేకొనుము ద్వారకకు వేఁ
జనుము కృష్ణుఁ గనుం గొనుము వేగ

గీ॥ కనికరంబుగ నామీఁదఁ గనికరంబు
దొరయఁ జేసితి వేనినిం దొరయ నొకరుఁ
డవని లేఁడింక సద్బుధుండవని లేడు
కొనుదు నీజేయు మేలెల్లఁ గొనుదు మదిని. *

క॥ జనకుఁడు సద్గుణగణ సం। జనకుఁడు ననుశౌరి కొసఁగ సమకట్టినద
త్తనయుఁడు దుర్గుణతాపి। తనయుండు తదంతరాయ తనయుం డగుచున్.

గీ॥ సాగ నివడింక నిదికొనసాగఁజేయు
నవసరమునయ్యె నిదిమణి నవసరంబు
కానుకిచ్చెదఁ జను ప్రమోదాను గమన
మమరుచుండంగ నాసేమమరయువలయు.

వ॥ అదియునుంగాక

సీ॥ పంగరోజ్జ్వల శస్త్రసంఘ (గ) ఖస్థలసము
త్తుంగ నిస్తుల రాట్ఛతాంగ మగుచు
మదవారిభర మహారస భారీకరమురా
సదవారి ధర ఘోర రథిచయంబు
మంగళాకర లక్షణాంగ భీకరవి య
ద్గాంగా తరంగత్తురంగ సమితి
చటులాసిభృత్సె ముద్భట మహానటసము
త్కట బాహుబల వీరభట సమూ

గీ॥ మగుచు దగుబిరుదుల భూఁ బెగడ దగుల
నిగుడి మగటిమి సెగసెగఁ దగిలి నినుగు
చేయుశిల నాయకులు గల్గి చెలఁగి వెల్గు
మత్పురముసార నరిది యామాధవునకు.

క॥ ఆఁడుము జెప్పెద నొక్కయు। పాయంబన పాయగతినిఁ బ్రబల మహోపా
ధ్యాయ పురప్రాంతజన। ధ్యేయ పదాంబురుహాశివ నతిఁ గను వేడ్కన్.

* (1) జలిగా ర్య వాదమై (2) సద్బ్యోమదవనిలేడు

క॥ శీలవతులు శుభ పాఠకు । శీలవతులు గొలువ వరివసిత మంటపదే
వాలయమున వశియించెద । నాలోనని తనకు సమయమనుమ మహాత్మా.

ఉ॥ నావిని నావి నీతుఁడళి నందితవందిత రుక్మిణీసతీ
భావ విభావ హావములు పంకజ లోచను నందుముందుపుం
భావములై దదన్య పరిభావములై గనుపట్టునంచువి
ద్యావహుఁడైన విప్రకుల ధన్యుఁ డతిత్వరయాన మేర్పడన్.

ఉ॥ ద్వారక వాటపాటవసుధాకర భాకర సౌధవీధిమ
ద్వారకళా పతీహరి కథాశ్రవణామృత పానసారపూ
ర్ద్వారక జానవాప్యజన వాత విధూతనికేతనాంతుక
ద్వారక కేగుదెంచి బుధవంద్యుఁడ నింద్యుఁడు సంభ్రమంబునన్.

క॥ ఇటువలె నాతండఘటన । ఘటనాసామర్థ్యుఁడైన కంజాక్షుండ
ప్పటభేద నమరయుచు ది । క్కట పూరితకీర్తిచే మునింబల రారన్.

గీ॥ తనరుచుండంగ విప్రుండు తనదురాక
వారిజాక్షుండెఱుంగ దౌవారికులకుఁ
దెలియఁ జెప్పిన వారలు తెలుపశౌరి
యానతిచ్చిన నాతండు హర్షమెసఁగా.

క॥ కని భయభక్తి వినయములు । మనమున జెనుగొనఁగ నిలుచు మహనీయునిన
వ్వనరుహనేత్రుఁ డెదుర్కొని । పెనుగొనుమోదమున రత్నపీఠ మొసఁగుచున్.

వ॥ బహువిధోపచారంబులొనర్చి యెఱింగియు నెఱుంగనివాని చందంబున నిట్ల
నియె.

క॥ మీ రేచటినుండి వచ్చితి । రే రాజ్యంబేది కార్యమేమి నిమిత్తం
బారూఢన విస్తరతన్ । ధారుణిసుర! తెలియఁజెప్పు డయుడళుహాత్మన్.

సీ॥ అనిన నాతం డిట్టులనియె నోవనజాక్ష;
యోతజ్ఞ గజ్జన్మ హేతుభూత;
మదనీ వెఱుంగని మర్మమేమున్నది
యొననే వివరింతు నవధరింపు

చా॥ విదర్భదేశస్థకుండినపురీ
సంస్థితుండైన భీష్మక నృపునకు
గల రేవు రాత్మజుల్ గలదు వారలకొక
తోబుట్టువును నవతోయజాక్షి

గీ॥ తద్వివాహార్థమై చైద్య దంతవక్త్ర
తత్సహాయ జరాసంధ ధరణి పతులు
వచ్చిరక్కన్య మీకిడవలెనటంచు
భీష్మకుండుబల్క నొప్పక ప్రేలెనక్కి.

క॥ శిశుపాలున కొసగెదనా । పశుపాలునకివ్వనంచు పాటించెను స
ద్వేషులై మూర్ఖతను ద్వివాహ । త్సహులై వచ్చింది నతని గానగవు లెల్ల

వ॥ కావున

వ॥ అమణ దక్షిణ మతిన్ వచించెద వివాహంబేతిదారభ్యసం
చవ వారావధిగాన ముత్సవమునాసన్న క్షితింజెందెవా
రిమపంకజదీక్షితా శనిశరశ్రేణీ భవాగ్నీంధన
ద్విషదారణ్య జగచ్ఛరణ్యాసి నుర్రోపార్థింతున్ మదిన్నమ్మవే.

సీ॥ అద్వితీయాపరోక్షాను భూతిప్రవే
ద్యకుపరాశాంభవిక ద్వితీయ
కనువాంచ గానపర్యల నొనర్చుచ త్వదా
గమనంబునకుప్రేమ గడలుకొనగ
వసియించునో స్వామి; వెసనీవు చనుదెంచి
తత్పరిగ్రహబుద్ధి దలంచనగును
తనమనోవాక్కాయ ధర్మకర్మంబుల
నినువరింతు నటంచు నియమిబూనె

గీ॥ సరస సౌందర్య సౌశీల్య సౌకుమార్య
ధైర్య గాంభీర్య మాధుర్య ధుర్యతాద్య
నంతకల్యాణ గుణముల కాటపట్టు
కన్యకామణి నీకగు కమలనాభా.

వ॥ స్వామీ యథోచితవృత్తి తత్సౌందర్యంబభివర్ణించెద.

—— రుక్మిణీదేవి సౌందర్య వర్ణనము ——

గీ॥ తేటపూఁదేని యలచేత నీటుదవరు
పువ్వు జొంపములంఘ్రులఁ బొల్చునఖర
[illegible]లఁ జెందేఁగాకున్న వానిమేలి
మేలచెడిపోవు నిచ్చలి యలితలంప.

క॥ లీలారతిఁ జెలఁగెడు మీ। గాలికి నవతింతరాక కడుసిగ్గరితా
బేలంబు జేల్మై తల। లోలోనని ముడ్చిజలములో నెలవుకొనెన్.

గీ॥ తరళ నయనాంగ శృంగార ఝరము దరలి
వచ్చికటిసైకతలభూమి గచ్చుకొనుచు
జంట దెరఁగుల ప్రవహింపుచుంట దెలుపు
సొలపుననుబోల్చె నొయూరు విలసనంబు.

క॥ గాసిలుకుచ శైలగుహా। వాసంబున నడఁగె వెడలువై పేరుగకయూ
కేసరి వేసరి యూసర। సీసంభవస యనముఖ్య నీమకురాకన్.

గీ॥ చక్రవర్తుల సంగతి సరసభూభృ
దభ్యుదయముల పూర్ణరాజాధి మండ
లమును నిరసించి కామి నీవిమలజఘన
ఘనత జెన్నొందె నారణత్కాంచి దనరి.

గీ. తెలివ నాభీసరో వరతీరభూస
ముద్భవోద్దీర్ణసుర రాజమూర్తియనఁగ
వెలుగు కుచముల చెలువెన్న నలువ వశమే.

ఆ॥ కుసుమ శరకులాలకుడు నితంబమనుచ
క్రమున నమృత పంకమమర నునిచి
మొనఁగులారుకజ్జ నవిముదిగొనితాల్చు
కలశయుగమనఁ గుచములు చెలంగె.

క॥ వనిత భుజములకు సరిరా। కను కనక మృణాళములు వికారతచేన
నఁసరు హాభవవాహానదళి। తని సూధివహించు నెప్పుడు దారత లేకన్.

గీ॥ కరికి నడుమెన్నుచోఁ బెద్దగగనమనిన
వనిత వేసలి నెంచిన ఘనముగాదొ
అతిశగళ మెన్నగా దరశంటిరేని
యబల చన్గవలనుకొండ లనఁగదగదే.

సీ॥ మహితాంకు రితవిభ్రమరసారుహాగ్రభా
స్వరనవోదయపల్లవంబనంగ
లలితాస్య శృంగారలహరిన దేశజ
క్రమప్రవాళ సత్కలశ మనఁగ
యవ్వన వనవిలాసా లోకమన్మథ
ప్రేషకృత కురువింద పీఠమనఁగ
మృదుల రదన వజ్రమేదురాచ్ఛాదిత
సుందరరాంక వాంశుక మనంగ

గీ॥ సలరు విల్తుఁడు పువ్వుటల్గులను నూరి
సారపరచంగదగు రత్నశాణమనఁగ
వెలసె నావలపులతావి తొలుతకెవి
తేనియలబావి యానాతి తియ్యమోవి.

గీ॥ వనిత కనుగవ పంక జావాసభాన
మొంద, వీనులు శ్రీమూర్తిఁ జెందెనపుడు
విశ్రుత శ్రుత్యభిఖ్యచే,వెలయుకతన
తొలుత లక్ష్మీవిలాసముల్ దెలుపుకున్నె.

సీ॥ రహిమీర రతమెన్నంత రాజు చేపట్టిన
పవలెఱుంగనివెట్లు సవతి యగును
తమకెంతయిన లక్ష్మిముమిరిన రేతెల్వి
పాటెఱుంగనివెట్లు సాటియగును
ఘనసంగతులు తమకొసరెన నిల్కడ
గురుతెఱుంగని వెట్లుతరమలగును
తమకునెంత నిమిషత్వము జెందినను మంచి
వలపెఱుంగనివెట్లు తులకుఁదగును

గీ॥ రేబవల్ నీటఁ దపమాచరించి కృశత
గాంచి యొక్కించుకయు బ్రకాశించవయ్యెఁ
గలువలంబుజములు తటిత్తులును మీలు
చంద్రముఖి కన్నుదోయికి సమముగాక.

గీ॥ సరస నాసికయనెడు బంగరుసలాక
మీద నొనరు కటాక్షలక్ష్మీవిలాస
ములకుఁగలువల తోరణంబులు రచించి
రనఁగ విలసిల్లుచుండె నా నతివబొమలు.

క॥ అలరు విలుకానివిండ్లన । వెలది బొమల్ వెలయుచుండె వేరొకటైనన్ ।
లలితాంబక నామంబులు । కలుగుట కన్నవలకేమి కారణమింపలోన్ ॥

గీ॥ వాలుగంటిమేలు ఫాలభాగముపంచ
బాణునర్ధచంద్ర బాణమయ్యెఁ
గాకయున్న చూడు లోకంబు మనసువి
కలతనొంద నేమికారణంబు.

సీ॥ మొగుల సదగుకొప్పు జిగిపాపెటమెఱుంగు
శిరమున కొకవింత చెలువుజూప
కలువ కన్నులడాలు తళుకు చెక్కులమేలు
మొగమున కొకరీతి ముఱిపెమొసఁగ
బాహామూలమ్ముతుల్ బలువుగుబ్బలగతు
లురమున కొకచక్కి యొరుపుగరఁప
వెలఁగెడు నూగారు వులుకు పొక్కిలితీరు
నడుమున కొకవన్నె నలువుజూప

గీ॥ పెందొడలవన్నె పిక్కల జెందుచిన్ని
పదములం దొకదివ్య సంపదలదెల్ప
సకల జనమోహకర పంచశరశరమన
వెలయు వెలఁదిని పొగడంగ నలవియగునె.

మ॥ సొలపుల్ జూపులు గబ్బిగుబ్బలలరన్ జూపట్టు నాతేను యా
జలజాతాయతనేత్ర, యా సుదతి, యాచంద్రాస్య, యాకొమ్మ, యా,

విలసత్పల్లవపాణి, యాచెలియ, యావిద్యుల్లతాభాంగి, యా
కలకంఠీమణి యావిలాసవతి యాకంజాక్షి నీకే తగున్.

గీ॥ అనుచు వచియింప విప్రుండు వనజనయనుఁ
డతని వాగ్వైఖరికిమెచ్చి హర్షజనిత
పులకితాంగుఁడ సంగ్రాస్త విలసనుండు
నగుచు దరహాస మొనరించె నగధరుండు.

గీ॥ అంతనక్కడ రుక్మిణీకాంతవికచ
కంజనేత్రుతు విలాసంబు గాటమగుచు
మంతనంబునఁ జొచ్చిన మరలుకొనుచు
నధిక విరహప్రకారాంచి తాత్మయయ్యెన్.

వ॥ మఱియు నవ్వేలంది శ్రీకృష్ణ గుణాను భవంబున నాహార నిద్రలులేకయున్న
సమయంబున॥

—• వసంత ఋతువర్ణనము •—

ఉ॥ అంతవసంత, ముల్లసిలె నాంతరసాంత రసాంత రాస్వ,రా
త్యంత శుభాకరచ్ఛుక పికాళివిక స్వరసుస్వరస్మరో
దాంతము వాతధూత పవితఃప్రకటాంగజ శాసనాయిత
భ్రాంతము పాదపాగ్రగళదంచిత జీర్ణదళ ప్రకాండమై॥

వ॥ అప్పుడు తత్సఖులు విరహ భరంబు శాంతినొందింప దలంచి

క॥ ఉద్యానంబుల కఱుగుట
కుద్యానంబుల దలంపు టుచితముగాదా
సద్యోగ మనంబలరిన
సద్యోగ మనంబు మనకు సమకూరునటే.

॥ రారమ్మనివార్యగతిన్ । రారమ్మని వెళ్ళిని చూచి రాకేందుముఖీ
వారంబుతత మహిమాత్మన । వారంబుగణించిమిం [illegible]

సీ॥ జిగినింపు పగడంపు వగసొంపు దగుకెంపు
జగజంపు తొగగుంపు సొగసుజూప
యొగిగాన దగుకాన సొగసైన తెగువైన
నిగురీనదగు క్రూను లెలమిజూప
చెలువొప్పు వలిగప్పు బలువిప్పు గలప్పు
రపుకుప్ప లిచటిశిరంబు దెలుప
పొల్పైన తెల్పైన వలవాసగలసౌన
లలి తేనె వానలా తలిరిదోచ

గీ॥ వెలయును ద్యానవనము లోపలనునుల రు
వేలయో బాల బాల వాతూలజాల
ముప్పును వీచోప్పు వైపుల నెనయసలరు
జొంపమల్లలనాను నిద్దంపుగతుల.

క॥ అనియాశ్రమదలు ప్రమదా • వనమున వనరుహవశాక్షి వలమానమనో
జనిశాత శరనిఘాతజ • ఘనతాపము నొందెననుచు గళవళపడుచున్.

వ॥ తదవలోకనంబునం బ్రొద్దుబుచ్చ దలంచి.

క॥ మరుదురుగతివచ్చినమా • కరువలి తెరుగలిగజేసి కదుద్రిప్పినయా
మొరవ విరిదమ్మిపుప్పొడు • లురిలెన్ గనుగొనుము వికసితోత్పలనేత్రా.

క॥ కన్నియ బలువిహారమ వీ • కన్నియ యుఖింపొందగ లేవ్రుగానగు మికసీ
కన్నియ లరులందిద్చును • వన్నెలు జేకొన్న పొన్న వనరుహనయనా.

గీ. వాలు గంటి, తియ్య వాలువింటివజీరు
వాలుగంటి జేయు నో లతాంగి
మదతి కౌంగలింపవదె కురంటకమును
మదతి పనయమునను పొదలవలదే.

క॥ పైదలివినగదొయిదె నీ • పైదలి రుచిరాపజీరు బాహాబలమే
పైదలి తగతి వహింపంగ • నీదయచే నెగడజూచు నీరజనయనా.

క॥ కొమ్మా మామనవుల జే • కొమ్మా యీసింధువారగురుతరువున వే
కొమ్మా శ్వాసింపంగ రా • వమ్మా వేగము కృపాలవంబుంచి వెసన్.

క॥ లేమా చింతిలవలదన • లేమా కలకంఠగాన లీలారతిచే
లేమానిని ప్రేంకణమే • లేమా నేరములనెన్న లేదేయెడలన్.

క॥ ఎలనాగ పంచశరమా • యలనాగంబు నేమిచంప కాగంబులచా
యలనాగరికత్వంబున • కలయుంగన దళ్పినిల్పు కౌతుక మలరన్.

క॥ మగువా సేదను మ్మినా • మగువా రిజనయన క్రోవి నలరించిననే
మగువా బాణింపంగనీ • కగుశుభములు నిత్యవిద్య దాభశరీరా,

గీ॥ అతివ యోరూప లావణ్య మందినట్టు
లతివయోపిన వకుళాగ మలరియుండు
చెలువ గండూషమధ్యంబు చిలుక వేని
చెలువ మెంతని తెలుపుదు లలితగాత్రీ.

క॥ నవలా నీకబ్బెగదే • నవలాభము పాద తాడనము వేగంబా
నవలాలనమలరించున్ • భువినీకం కేళి రాజపూజితమగుచున్,

క॥ శారద నగమల్లదిగో • శారదవాక్య్వఖురి ప్రచారజితోద్య
చ్ఛారద సముదోదాత్త వ • శారదచిహ్న ప్రకాశ సంగతినరున్.

పంచచామరము॥ ప్రియాళులంగనంగ నీకు ప్రేమదోచెనావన
ప్రియాళులున్న చోటుజూచి రేపుచుండెడీనారి
ప్రియాళిపాన హేతుభూత భీరులోక మల్లదే
ప్రియాళి యవ్వనంబు నిన్ను వేడ్క జేయ నేర్చునే

క॥ కురువక తరుగదె సుమముల • గురువక పోవునెల తాంగి
గురుగుచ్ఛములన్ సరళంబులుగనుపట్టున్ సరళంబగుమార్గమునను సారసనయనా.

క॥ మలయ జనగముల లోపల • మలయజనానందమగును మానవతీయా
తిలకాంతస్థలములుసిక తిలకాంతస్థలములగును దీర్ఘచరిత్రా.

సీ॥ జంబీరతరులు నిజంబీరముల చెంత
పొదలె గనుంగొను పువ్వుబోడి
కోవిదారముల గకోవిదారంబులె

పర్ణాళి నొరయును పంకజాక్షి
శ్రీఫలంబులవన శ్రీఫలంబు లటంచు
వీక్షించు మియ్యెడ విద్రుమోష్ఠి
పారిభద్రంబులీ పారిభద్రంబులజేయు ను తలపవె చిగురుబోడి

గీ॥ బాణములుదోచు మన్మథు బాణములన
గణికలిత్తరి గనగదే గణికలనఁగ
కదలికాలత లల్లదే కదలికలర
కాంచ నయుమాను చెలియయీ కాంచనములు.

క॥ కేసరకీలితమగునీ । కేసర మితరులకు నివక కేవలమగనీ
కేసరముల కొసగుసుమీ । కేసర్యవలగ్న మీనకేతన శాలా.

క॥ నేమియు మరురథచక్రపు । నేమియునై వెలసినందనీయంబై తా
నేమి ఘు పంతిలనొందదు । హేమలతాభాంగి పూర్ణహిమకరవదనా.

శా॥ శ్యామాకారణచేఁ జలిర్చును మనోంచల్లీల గన్పట్టునీ
శ్యామా సంతతులం గనుంగొను ఘనశ్యామాంత రంగస్థవై
శ్యామా యస్మదభీప్సితార్థములఁ విస్తారంబు నొందింపుచుఁ
శ్యామాధీశ ముఖీ; వియోగ సహనాశ్చర్యంబు గానుండవే.

సీ॥ ఐరావత సమానమై రావతంబదే
ప్రియకంబుగను పారిప్రియకగ త్రి
వత్సకంబదిరాజ వత్సకచూచితే
కటువల్లదేనూడు కటునినాద
కుశము గన్గొను మునీకుశ మొనర్చుచునుండు
వృషము గన్గొనుము సద్వృషవిశాల
పురుషమల్లదిగో సత్పురుష సన్నుతిగుణ
వటమది గోతట వటముగాదు

గీ॥ సుస్థిరాయువు గాంచిన సుందరాంగి
సుస్థిరాయువునీకగు సారదిగాఁగ
జ్యోత్స్నవలె వెల్గుచున్న యీ జ్యోత్స్నగనుము
ననుచు విహరించి రా రాజవనజముఖితో.

వ॥ ఇవ్విధంబున విహరించి పురోభాగంబున నొక్క సరోవరంబుగని.

క॥ చూచి తలయూచి మెచ్చిరి • యా చిలుకల కొలుకు లెలిమి హరిహర రుచిసం
సూచక మేచక శుచిభా • రోచత్సోపాన మానరూథుల కలిమిన్.

వ॥ మఱియు మాకంద మందార చందన, కుంద పనస ఘనసార, తాల, తమాల హింతాల, నారికేళ, క్రముక, కరవీర, కపిత్థ, కదళీ, కందరాళ, జంబు జంబీర, నింబమహీరుహావృతంబునుం విమల కమల కల్హార కైరవేందీవర బృందంబు తటనికటకుటరత్కురటబక, పికశుక క్రౌంచ కారండవ కాండ చరణాయుధ ప్రతిపటాత్కారబధిరీకృతాజాండ భాండంబు పొలయు కల్లోలయు మెలగు నిలగల చెలుల గలంచుడని వంపగుంపులగుచు సచటస్యందమాన మరందబృందంబుగ గ్రందుకొనం గనుంగొని కలిమిచెలి పట్టువట్టి చలముట్టి పడ నట్టిట్టు సేసి కొట్టుల గ్రేసెనోయన త్రోవల నిగ్గుగల మొగ్గల చివురుదవిలి వెలయు నలులకు నెలవగుదు నమరి వలపుల లం తేనెసోన గనుకించ నించుక సంచనను జలజంబుల నెలవీకనల యించు జలజ సదనకు నెనరువుట్టునట్టుగా నాటపాటల నీటుసూపు మధుపా ప్రమత్త మత్త మధువ్రతుల కుహితప్రదంబు రంగు లెసంగ పోసం బు చెంగలువ వపింకులముందు గుండంబులుగాం జేసి దరుల నిరువుకొని మొరయు పుంస్కోకిల సహకారంబులగు సహకారంబుల విలసత్ఫలంబులు శుకని కరనఖాంచిత చంచూ నిర్దళితంబులై రసపూరంబు సోరంబుగాం బత్పల్లవ పుటాంతరంబుల గురియ నది యాజ్యపాత్రంబులుగా నవరించి వసంత సమయ కాంతా గాఢాలింగన సుఖ విభ్రష్ట జలదభ్రాభ్ర మదభ్రమద్భ్రమర స్తోమంబు ధూమంబుగా ముక్కంటికంటిమంటగలిగినాగిలినిగుడుతోంగగు ముక్కు పక్కి జిక్కి నొక్కు చొక్కరితోం గూడుకొని పోరోగిరవు తిండిపోతు తంద్రి గూనుపూబోడి తోడికోడలుగా వించు జన్నంపు వాడయైన తామరస పత్రంబుల తత్కింజల్క పుంజంబుల క్షుతలుగా నొనరించి వికచోత్పల ఘాతంబులు విలోచనంబులుగాం దనరు వనదేవతలు భావి వైవాహిక జనాగత సౌకపాగ సాత్తులొనరించు నారతులన విరాజమాన రాజకుమారుల సౌకుమార్యంబు చూడందలంచి నానా రూపభేదంబులుగల మధుసూదనుండు సంతత మధురసా సారంబుగల కాసారంబున పూర్వ రూపారోపణంబు చెలువొంద నిలచి తత్సంపజ్జలజాతుండై నిత్యానపాయిని యగుటం జేసి భవిష్యత్సాపత్న్య భయంబు వేడలందలంచి తదంతర సుందర జలజమందిరంబున నిలచిన వివిధ ఫలభారభుగ్న శాఖోపశాఖాభి చరత్పర భృతాలాపంబులు పలుకులై వెలయుటకొ నఱియ భంగ మంగళ ప్రకారంబై దూరీకృత భువన మాలిన్యంబై వెలయు సరోవరంబు॥

సీ॥ అలికాంతకుంతల మబ్జాననమ్ము ను
త్పలలోచనము లొక్క పొలుపుదెలుప
జీవకోష్ఠము దరగ్రీవ యుబిసకాండ
బాహులీముచ్చట పాటుజూప
చక్రస్తనంబులు శైవాలరోమాళి
పులినకటులు నొక్కపొలుపుదెలుప
నతవితతావర్తనాభియు నీరవా
రణ కరోరువులొక్క రహిదలిర్ప

గీ॥ విపుల జలదేవతారత్న మపు కుచపల
నేత్రలంగని బహుమానపాత్రలగుచు
మంజుశింజాన హంసికా మహితరుతుల
వెలసె తరగలనెడు చేతు లెలమిజాచి॥

సీ॥ సాలముల్ మధురసా సారసుల్ నిర్యాప
కారముల్ బాలమందారములును
నీపముల్ ముకుళ ప్రదీపముల్ మదన ప్ర
తాపముల్ విగతైన తాప ... లును
కుంజముల్ మంజరీపుంజముల్ స్థలదళత్కం
జముల్ వేష్టిత గుంజములును
చందనంబులు వనానందనంబులు భీరు
వందనంబులు కల్పనందనములు

గీ॥ వెలయగనుపట్టె నీవలావలిదరులన
విరళతరళ తతరుజ విత్తతలతిక
సతనునతను శరముతోట కతనసతుల
నతు ...చలిత... వనతు జేసె॥

సీ॥ తళుకుకెంపులపొగడలసంటి తుంటమూగు
కురులు నక్కు బాార గూకుసు వ్వ
లలివిప్పుగల కప్పు కలువ పుప్పొడిజిగి
నునువొప్పుకొప్పుల నునుపుపరచి
మొత్తనంబున పుష్ప గుత్తులుగలుగొప్ప
ముత్తెంపుబొత్తుల నుత్తరించి

మించులగతి కుచోరగంచిత స్థితముతో
కంచుకంబుల నిలుకరలుదివిచి

గీ॥ తొగరు పగడలుకెన్ని గనిగని వెలుంగు • జిలుగు వలిపెంపు పావడ తెలమిగట్టి
యువిదలొక్కరొక్కరిచేతు లూతగొనుచు • విమలకటిదఘ్నసీరపూరమునవనిలచి.

క॥ ఆనలిన లోచనలు విమ • లాననములు సొంపునింపన నిలపతిత సో
పానోపల నానాకుల • సూనావిల మాధ్వికార్ద్ర సురుచిర పదులై.

చ॥ జలజములంటెకల్చి, శశిజాలము లన్నిటి గాల్చి, వారిలో
గలిపి వినోదమార్గమును గైకొన గానగ నయ్యెనయ్యెడన్
గలుపలు తారాకాని పహముల్ గనుపట్టగ వెల్లునవ్వియ
త్తలమునగా సరోవరము తత్సమయోచిత వృత్తిసంగతిన్.

గీ॥ బాలయొకతె మొలమొలయంచును నీటి • మీదతేనదుతురుము మొనసివిడిమొ
వదననళినవైరి వదలక కబళించు • సంహికేయు డనెడు చందములరా.

చ॥ చెలువగు మోములన్ సరకు సేయక రేబవలున్ జలంబునన్
బలితపు తాపమొందియును పారము బొందవటంచు నవ్విధూ
జలజములన్ గరంబుల వెసన్ వసియింపగ జేసిదాసి యా
లలనలు వాహినిందశములన్ విదళించి కలంచిమించుచున్.

చ॥ సరసిజ భాజనాంతర రసద్రస వారవిహారచారుబం
భరనికరంబు, క్రీడ పసమానవిలాస విలాసినీముఖాం
బురుహములందురుఘుమ్మనెడు మోతలతో నటియించె
నెట్లనన్, కొరతగు నా సుధువ్రతలకున్ విహితావిహితప్రకారముల్.

ఉ॥ కొమ్మయొకర్తువే చిగురుకొమ్మను చిమ్మనగ్రొయ్యజేసివే
గమ్మననగ్రమ్మకొన్న తనుకమ్మన కమ్మలు పైనిజిమ్మనీ
రమ్ములగ గమ్మలందవిలి గ్రమ్మరనాయును యుక్తమానెయ
భ్రమ్మన గ్రుమ్మరున్ సలిలపంక్తులటంచు వచించుముచ్చటల్.

చ॥ జిలుగగు పెంపుసొంపుగల చెల్వలవల్వలు తేటనీటిలో
వలగల యంగదోగి గనిపట్టెను గుట్టుగ నెట్టులన్నచో

వెలతి గుణమ్ములన్ మరగి వేణుని కామినులాశ్రయించిరన్.
దులదగియున్న సారలకు స్థూలముకన్న లఘుత్వమెంచిరన్.

చ॥ పొలతిరొకర్తు, చెంగలువపువ్వడి నొప్పగఁగూర్చి యొక్కతో
య్యలి తెలిగన్నులన్ జిలుకనయ్యలనాగ, పరాగ భాగ్యగం
చలమున నొప్పెకోపరస సారసమందిర సుందరీజనంబులు
నిలయంబులన్ గిలచఁబూనిరిటంచుఁ దలంచు కైవడిన్.

ఉ. వారికలాప సంచరద వారిత సారత రానురాగులై
వారికలాపధీధితులు వారికలంక్రియులైచఁ గీర్తన
నాల్గిగవారి కిమ్మనుచు వారిజగేహిని సన్నచేయ, కా
సారవరాధిదేవతులు సారెసారెకు సవాళులొసంగన్.

గీ॥ తవిలి గురువుల నడచి లఘువులఁ దెచ్చు • సరసి ఘంటయులయము నచ్చెరువుగరపె
వరలు పద్మాకరాభిఖ్య సరసులకును • దాదలంచఁజనస్థితి దనరుటకుదే:

గీ॥ ఖేలనాయత్త చిత్తాంబుజాలయాభి • రామరామల పాదాంతిరణదతిలఘు
భూషణములువిభాషచేభూరిసరసులయ్యెఁ దివ్యతత్త్వాత్మాకరాంచితములు.

ఉ॥ అప్పుడుకొందులాపగిది నాపములోపలనుండి యొండొరుల్
వీపులమూపులూదుకొని విక్కుచుఁ సొక్కుచు బెక్కురీతుల
న్నూపుల వైపుచేనఖులఁ జోఫుచుఁ జేపల కేపుఁజూపుచున్
దేపలవేపమానలయి తీరనికూరిమి మీరిజేరుచున్.

క॥ జలముఖి వీక్షణములు • జలజంబులు వెరచి, నిలవజాలక, పాసం
బుల సురువు జొచ్చెరెంటికి • జ్వాలనుండా ధారి నుగుట సత్యంబరయన్.

మ॥ తలిరుంబోడులు జోడులై కడఁగి హస్తాహస్తి శస్త్రిక్రియా
వలయాకారము నొందుచుండ మలరన్ వారాశిమధ్యంబునన్
జలకేళీ కలనాసినాదమఘునన్నారీమణీమండలీ
తులఁచే చేతులచేఁ బుటంబెగయు చుందోధూయమానాంగులై.

గీ॥ కొలది మీరినవేడుక కొలనిలోన • లకుముకల రీతి నారీతిలకములప్పుడు
పైదలిని గూడి తమతమ పడలిగ్ప్రియము నెరపుచు వల్లవీప్రియునిదలఁచ.

గీ॥ తలచినంతనె నాలేమ తలఁపులోనఁ • దాఁపురంబుట్టి దాయందు వలపు లెసఁగు
ములుకులనుతుంటవి యిటి తేటుపను వెయ్యు । నాఁటికోఁగూర్చి యేయుయన్నారి తలకి

క॥ సిరిపెంపుగలుగు నంతః • పురకింపుగవచ్చి యనుఁగు పూఁబోఁడులము
న్బరికింపుచుండవారె • చ్చరికింపును సంభృతోపచారము లెన్నన్.

గీ॥ శ్రీపతియు భోగభోగ్య భోగోపకరణ • భోగసంస్థాన భూతుఁడై పొలుచుకతన
నమ్మహాత్మునికోరిక లలరుటయును • తత్తదుచితక్రియలజెంద నలఁచవయ్యె.

క॥ చిగురాకుబోడి యిటువలె • పొగలెగయు వియోగ వహ్ని పొగిలి నొగిలి శ్రీ
నగధరుఁడు నెమ్మనమ్ములో • దగులుటచే జాగరూకతన్ విహరించె.

వ॥ మఱియు నభిలాష విప్రలంభశృంగారరసంబునకు నిక్కపు పొంకము నిక్కుటంబు
గుచక్కెర విలుకాని వలలఁ దవిలి శీతలోపచారంబునకు వెరచి నలుదెసలఁజూచి
వేచి యోచి గురాకుతూపు వజీరు పారె సారెకు మారి వేసారి నిర్వేదాదులఁ
దలికి సాత్త్వికోదయంబుల చరించి యుంచువిల్తుని, జనకుఁ డెదిరించి నట్టులైన
దృగ్గోచరుంగా దలంచి మనోవృత్తిం దక్కం జేసిన సంకల్ప మాత్రంబై తోఁచె
నది జాగరతాధీనంబై కృశత్వ సంపాద నాధారంబై యరతి ప్రకారంబు లజ్జా
భావంబు మెరసిన మూర్ఛతో న్మాదంబులు పుట్టించుటకు స్థానంబైన మహా
విరహవేదనాస హిష్ణుత్వంబునకుఁ దల్లడిల్లి నిశ్చేష్టతనొందిన, నందఱు నగిచి
వగలనొంది నరంగు మెఱుంగు బోఁడిని జూచి.

గీ॥ తేటపడజేసె వలవంత మాటలేల • నమచుఁ దత్వంబులెల్లను ననలు జిగురు
టాకులును సిరిగందంబు నలుకుబోంట్లు • కప్పురంబును దెప్పించి కలయ మెదిపి

క॥ నెలతాల నలరుగిన్నెల • జలజిల్లను జాలుహాయినీ తలవారిన్
వలిపెము తామర పూల్గల • తెలివలువను ముంచికదిసి తేకువ తోడన్.

గీ॥ కప్పురంబును పన్నీరు గదియఁ జేసి • గంధమందంబు గాఁబూసి కంజమంజు
పర్ణముల వ్యజనము జేసి పడతులపుడు • చలిపనులు సేయుచోఁడఁగిరిసంభ్రమమున.

వ॥ ఇట్లు శైత్యోపచారంబుల సఖులం గనుంగొని.

చ॥ తొలగనిభక్తి నుండుమనో, పిలిచినకృష్ణుఁడు నాదుముందటన్
నిలుచునో, నిల్వడో, తుదిని నిల్చిన పల్కునో, పల్కడో సఖీ

మలయజ కుంజపుంజల సమానసు మానత పాదపాదపాం
చలచల కీరవారరుతి సంయుతమై ననసంబు జెందదన్.

గీ॥ ఏమియనుకొందువిరహార్తి కేదిముందు • సరసముగుమందు శ్రీకృష్ణ సరణిపొందు
తొలిభవమునందునోములఫలము జెందు • నవనిసవవిందుననుచునయ్యతివకుందు

వ॥ ఇవ్విధంబున

క॥ తనుతందగి యాసేచన • తనుతింగనుపట్టు చెలినతనుఁ డిమ్మనివా
తనుగల నలరులచేఁజే • తనువులు కులఁజేయుననుచుఁ దరుణులు ప్రేమన్.

క॥ లేమానీమాటలు విన • లేమా యివివింత చెవులేమానితమా
లేమా వితోపు గన్గొన • లేమా మామాటలకు చలింపకు మనుచున్.

క॥ అని ప్రమదలు ప్రనుదావసి • పనిచిన విరహంబుదీర్ప నానాతరుసం
జనిత సుమన ముదయంబుల • గనుగొని తద్దేశ మెనయగిదియించి రొగిన్.

వ॥ ఇవ్విధంబున నంతఃపురాంతిక వనంబునం జేర్చిరని సూతుండు శౌనకాదుల
కుం జెప్పిన.

మ॥ తరుణి ఖ్యాతకులాబ్ధి శీతకర, సీతారామ, తారామనో
హర సామ్రాజ్య వరప్రదాన, మృదులవ్యాహార, వ్యాహారను
స్థిరభూపార్చిత పాదశ్యామల, వపుర్జీమూత, జీమూతభూ
ధరధైర్యాన్విత నిత్యకాంతివిల సద్వామాంక వామాంకనా.

క॥ దశముఖ ముఖ విగళిత రక్త • శపిశితాంధోస్సృగాజ్య గంధిలగంధ
ప్రశమనకర పిస్పృమరకర • విశిఖ శిఖిశిఖాయమాన విక్రమ నిపుణా.

—— • ఉత్సాహవృత్తము • ——

ఘనశతాంగజవతురంగ కరుణ సంగపంకజా

ప. నవరంగ మధురధ్వాంగ భరపరాంగ సజ్జనా
వనసభంగవనధిభంగ ఫలదపాంగ వీక్షణా.

ఇది శ్రీమద్రామచంద్ర సాంద్ర కరుణా కటాక్షవీక్షణ ప్రసాద
ప్రాప్తోభయ భాషా విశేష కవిత్వ తత్త్వనిర్మాణ కార్మణ
చాతుర్యధుర్య పరాశరగోత్ర పాత్ర రాపాకలింగ
నార్యపుత్ర లక్ష్మీపతికవి ప్రణీతంబైన
శ్రీకృష్ణ విలాసంబను మహాప్రబం
ధంబునం దుద్వితీ యో
ల్లాసము.





శ్రీ రస్తు

శ్రీ కృష్ణ విలాసము

తృతీయోల్లాసము ప్రారంభము

క॥ శ్రీరమణీ రమణీయో ద్యానవిహారా! భక్తాత్మ కాంక్షిత ఫలదో
దారథ సంధాన్యముఖ్య శ్రీరామారెడ్డిపేట శ్రీరఘురామా॥

వ॥ అవధరింపుము శౌనకాది మునీంద్రులకు సూతుండిట్లని చెప్పందొడంగె.

గీ॥ లేవలారామనారామ నేమసీమ లోనవసూన పవమాన లూనసూన
తాన మధుపాను సంధాన తరునిదాన మానసీయస్థలమున నింపూననిలుప.

సీ॥ పల్లవోత్ఫుల్లభూజోల్లసత్కులరవ
పికకూజితములకును బెగడి బెగడి
సుమగళన్మధుల సద్రుమమిళద్భృంగాళి
ఝంకారములకును జడిసి జడిసి
ఫలఖాదనా మోదపాదపస్థితకీర
మృదులవాక్యములకు బెదరిబెదరి
వరగంధభరగంధగిరి గంధ వహానిరా
కంపోకులకును మున్నె కలగి కలగి

గీ॥ స్మరశరోత్పాదనములకు వెరచి వెరచి పొదలుహంసలరుతులకు బెదరిబెదరి
మిగులవగలంబొగిలి యెదగగులుగలిగి విపులమతిరాజపుత్రిక చపలమతిని.

వ॥ ఇవ్విధంబున విరహావేదనా సాదనసాధనస్థితివదలి యతిశిశిరఘనసారసారపు
లినతలంబులం హిమసలిలవిలసితమలయజచూర్ణస్థలంబుల వికచారవింద
బృంద పరివారిత వారిత సరోవర పరిసరంబుల చందన సందోహాంతర
విటపివిటపచ్ఛాయల సలయచ్ఛదళభరకు పలయు వలయిత నీరపూరచా

రు వనంబుల వర్ణనీయ ఫలసంభారరంభా పర్ణ సమీపంబుల సుమనసముద
య ప్రవాళంబుల, శయ్యాలసలినాచ్ఛచ్ఛ దసమాచ్ఛాదన నికటంబుల తు
షారశిశిర శిలానిబద్ధభూముల, ననిత్యశైత్య ప్రదానంబులగు నెలవుల నిలిచి
యంతకంతకు కంతు జనకు మంతనంబున నొందించి దురంత విరహాసహాన
చింతా సంతాపమున వంతనొంది.

క॥ లలనా యిటువలె నోర్వం • గలనా కల నాదకంఠి కనువెన్నెలకా
కలనానా సుమశరమూ • కలనా చిత్తంబు గలంగె గాదల పోమే.

క॥ వలపా పంగ లేనే కే • వలపావగను సనుచేయ బాణమ్ములకే
తలకగ వెంపాలైయే • తలకగ పడతీ యొకింత దయ లేదుగదే.

శా॥ ఏమే కోయమ్మ! యదేమొ నానిని యయో యేమందునే యింతినీ
కేమే నెచ్చెలి వేగ తే నెయికనేడేలాగు వోయమ్మ! యీ
భామా మన్మథ మన్మథుండెకను సంభావించి మేలో, నన్నవా
డే మేకన్పడ డీయ యోగభామేనేలాగు నందాల్తునే.

సీ॥ చిగురుతూపుల జోదు లాగువైన నగటిమి
సైగకోర్వలేని యోమగువలార!
వేడి చెమ్మలనీట కూడిము త్తెపుచేరు
లుడుకంగజొచ్చెనే పడతులార!
పువ్వుంటి మేను లిప్పుడు వెగ్గలంబైన
తాపంబు చెందెవే తరుణులార!
వీడక చనుదెంచు వేడినిట్టూర్పుల
కేతలోర్వనే వోయింతులార!

గీ॥ మనుసునిలుప వశముగాదు మగువలార • కలగియున్నది చిత్తంబు పొలతులార
బుద్ధిచాంచల్యమొందె పూబోడులార • అంతరంగము చలియించె నమ్మలార.

వ॥ అని విలాపించినద్దై సలగుసగుసలం బోవు మ సుపలు బిసరుహాల చనలంజూచి.

సీ॥ ఘనబలోద్దీర్ణ రాహువుని శాటహారణాస్త్ర
వనజాప్త మండల వర్తియనుచు
వైడూర్యముఖరత్న వర్ణనీయకిరీట॥
జంఝూనిలాసురశమనయనుచు

బలవద్ధనూమత్పాభక్తిమార్గప్రదా
రామావతారాభిరామ యనుచు
సింహాసనాపవిహార సిద్ధిమద్వ్యాహార
మహిమవాహన ముఖమాన్య యనుచు
గీ॥ దక్షిణానగుండె బగులుననోగులు పొగులు
సతులనేత్రోష్ఠకుచనాభిగతులందనరు
రజనికరకీరఖరకర గజచకోర
ఫలరథాంగ సరోవర ప్రౌఢిదోచ.

గీ॥ కలికియాతండ విప్రయోగమునఁబొంది తద్వియోగమునున్న జెంగందలంచకొన్న
విప్రయోగంబుచేవల్లభీవిభుండు విప్రయోగంబునొందించె వెఱదినన్ను.

చ॥ నలిన శరార్తి కోర్వగలనాలలనా చలనాంతరంగనై
తలకఁగసేద దీర్చవలదా కలదా కలదాపుజెందిన
మలకలబెట్ట నీకు ఫలమా, చలమా, వలమా వృత్తినై
యలసితినమ్మ యక్కట కటానికటావికటాళులేచగన్.

క॥ వలరాయడనెలరాయడ వలరాయడ లింత లేక వచ్చితివాపూ
వులసా రుకములవేయక ఫలదాయకతన్వహింపు పర్వినప్రేమన్.

గీ॥ అనుచుమన్మథునీరీతి నలుక దొలుక బలికి యళికీరవరపిక బలముముందు
దూలపల్కడొడంగె నత్తోయజాక్షి నూరడింపుచు వేరొక్క యునికిఁజేర్చ.

క॥ నానానవసూనాచ్ఛవ మానానవ విమల కమలమకరందరసా
దానానపమానామృత పానీయతటాకవితతి భాసిలగనుచున్.

క॥ నవనీ పవనీ నవనీ యవనీపశారికాన మన్విత ధరణీ
సవిధభ్రమము వివిధభ్రమ రవిధకమరుతుల విరుచు రా జీవముఖుల్.

క॥ నలినీచరదళినీభర ఫలినీవర సహిత ఫలిత పాదపయుతకో
కిలశారికులకీరీ కలభూరి హితరవంబు కరవళ పరువన్.

క॥ స్మరలాలితకరచాలిత శరకీలితగాత్రలగుచు సతతకుసుమగా
కరపాలిత కరవాలిత సరళాళితత ప్రసూన సరణులరయుచున్.

క॥ రాగనిరాగనిగూహిప • రాగపరాగస్థలాంతరచరత్స్వసితా
పూగముపూగము భాగవి • భాగవిభాగహిలతాచ్ఛపర్ణచ్ఛిదమై.

గీ॥ అళికలు మధువర్షదా మ్రాళిసంచ । రాళికలకీర పికకుల పాళిగాత్ర
పాళికల సోమసామి బింబాళికయిన । బాలికకుఁజూపి పలికిరి ప్రమదమొనఁగ.

గీ॥ చెలియ సుమనోరజంబుపైఁ జిలుకచిలుక । చెలఁగి పరువెత్త వేడుక చేతఁజేత
కలికిపూవాలు మెరుగుల గ్రమ్మికమ్మ విలుతుఁడే తెంచె జూచితే చెలువమమర

ఉ॥ పాటలవర్ణపర్ణముల పాటలభూజము లుల్లసిల్లగా
వాటికఁ బ్రాపుపత్త్రదళ వాటికదంతర శీతభాస్వరో
హాటకకాంతి కాంతకర హాటమధూద్గిర సగ్రకర్ణికా
కోటిచరద్విరేఫముల కోటిగనుంగొను సారసాననా.

క॥ ఇది రమ్యస్థలి సుదతీ • సుదతీరుసమీరు పూల జూడుము ముదితా
ముదితాంతరంగ మదతీ • మదతీతా యనవిదూర మహితవిచారా.

ఉ. నీడలచేఁ బొదల్ బాదల నీడలవృక్షగముల్ చెలంగఁగా
నీడల తుమ్మెదల్ మొదల నీడలవంగలతా వితానపూ
వాడలుగుల్లు పూపడగ వాడలు గుల్ మెలు గెక్క చేయునీ
వీడుగనర్ దనంతటనె వీడుమనంబులనైన మానముల్

చూతము చూతంబాతరు । వాతనువాతను దవిరళవంజులసుమముల్
వేతము వేతముదాకకు । జాతముజాతములదాటి చనుమధుకరముర

పొలతిగోరంట గోరఁట పొలచిపూచె । నాగకేసరములు బూయు నాగడింప
నాగకేసరములుబూయు నాగడిందినా । గయానరో దోహదోద్యోగమునను.

వ॥ కాంతకాంత వసంతసమయ ముఖంబుఖంబొనరించిచూచిన । నంత రాంతల్
చరదళుల్ గన నప్పటప్పటి కొప్పియాడును । రామరామ నవానతలమదె
రాజరాజ వనంబనందగు । భామభామహితాగములు చూపట్టుపట్టుల చ
క్కదనమున । చెలువచెలువగుచున్న వాసన చేతచేతను లెల్ల వేడుక । లల
రు నలరుల తేనియలజడి యల్లనల్లనగురియగంటివె । వామవామని, కుంజము

లు పరువంపువంపుల పోలసి వెలసెను। శ్యామశ్యామల లతలు నసలను సారె సారెఁ జూడనొప్పెను। కొమ్మకొమ్మల పసరుపువ్వుల కోయగోయను కోవెలులవయి। గమ్మగమ్మని గాలిరాను రుగారుగారు మొగిళ్లగతితు। మెత్తద మెలుదలదె। మధురమధుర సమీరసమీరచరించు మించిన। పొదపొదలు విలాసకుటిపాలు పొందిపొందికలమరిననుజ। కృవలుకవలు వినోదరర సంగతుల గతులతిరంపు సొంపుల। దవులదవులచరించుహంసల సరలిదరలిత వనినిగలవా। కలకలస్థితిదనరగా మంగళగళధ్వను శేర్పరింపుచు। హాళహాళికఁ జూపు కేకినులక్కడక్కడనిలచెని దెహిమ। వారివారిజనయనగనువన వానవాసవ పురసమీపపు। హారహారజటాంతరస్థరఘురాజయాభరణంబులసగర। సాలసాలము లొప్పెనొఘున సారసార కవళులచెంతల.

కం. ఈగతి జవ్వనులవ్వని • నీగతి విశ్వంబదనిలసమేత ధరాధా
రాగగనమధ్యమగతప • రాగగమనిమింపఁజేయు రవిలెంజమువో.

క. సరియుంజన కేకినులుచె • సరియుంజనటింప సొంపునసంగతిలో
వరియుంజనపరులగనిబొసరియుంజన పతగకులముదవ్వులఁబోలఁగన్.

క. కనుగొంటిరి పూలన్నీలకనుగొంటిరె మిమ్ముబిలుచు గాగనివలరా
కనుగొంటిగ వెన్నెలకా • కనుగొంటుపడంగ జేయుగాఁ జూచుఁదగన్.

గీ॥ అనుచుకదలి కదలికారామమారామములకుకతోరివర్తులకె చఁజూపి
తరలి పతగపతన తరళితమంజరీ। సరసభూమిత్రోవ సరగబోన.

క॥ శీతలభూతలజాతల • తాతలసుమ సముదయాపత ద్రవసధారా
పాతానిలనీతానిల • శీతాచల గాత్రలయి వసింపుమరాగన్.

క॥ ఫణిసీవీరుత్సంభ్రమ • పలిసీగరుదుద్ధతానిలాందోళితశై
వలిసీతట నికటోద్భవ • నలినివరేణ్వాయుణచరిత్రముల రారంగన్.

చ॥ జిలజిల జాలువారి సుమశీర్యదమందమరంద బిందువుల్
గలయఁగమీరి శీతకరకాంత సముచ్ఛర దచ్ఛవారిధా
రలగతిదీరి కృత్రిమధరప్రసరత్ప్ఝరప్రణాళికా
జలములదూరివెల్లనగు చల్లనివారి చరించుద్రోవలన్.

క॥ వనితామిత జనితాహిత • వనితారతయగుచువారి బగుచునారా
దనివారితజనకారిత । ఘనవారితమైన కొలను గనుగొని కడిమిన్.

క॥ ఆజలీన పాలీకర • తాలీయుతులకును బెరరితసభి ముఖచరా
న్నాళీకవరాళికము • నాళీరవములకు మరిపి నాళి గ్రాగెఁ.

వ॥ మఱియు విమలకముల ఫుల్లహల్లకదళగళితాసవవిసరసురభిత సలిలంబును, సమ్మ
న విలసత్కలహంసకులకల రవ ముఖరితపులిన తలంబును, కూలశారికేశ
జాతపంజాత సుమసముదయ గళత్పరాగ ధూళి పాళి మంజులసైకతావేది కాసు
ఖోపవిష్టతరుణ సురమిథునాంగరాగ పరిమళవహాగంధవహా విరహాణోపకం
బును తెలసికటఘటితాంబుజమండ మంటపావస్థిత జలదేవతా సంభావితం
బును, రోమ ప్రపూర్ణ వేణిసీ గహనకుహర విహారత్పంచశర ప్రపంచసముంచిత
క్రౌంచదర్శనాకూత సోత్సాహ దేవతాద్వంద్వసంస్తూయమాన ప్రదేశంబు
ప్రతీరకుంజ పుంజనీడ ప్రసూతోత్కలోకనినాదమేదు రాంతికంబు బాలాతపసేవ
నోత్సుక జలమానుషోపరి మృదిత మృదుల సికతలపదంబు, యుపవనలతావి
తానతరళిత తరంతరంగసంగతంబునై యుత్తమపు పదంబనం దగిష్టలద్గతి విశే
షంబై దివసారంభంబనందగి ప్రవర్ధమాన వేలాధారంబై, పార్థసమరస్థానంబన
దగి స్వచ్ఛత్కబంధంబై ప్రావృట్సమయంబనందగి యుపచిత విజృంభితవిష
ధరంబై యుత్తరగోగ్రహణ సమయంబనందగి విజృంభిత బృహన్నల విలాసం
బై పానగోష్ఠితలంబనందగి నానా విధమధుప ముఖరస్వరమ్మధు పూరంబై నల
కూబర చిత్తంబనందగి సరంభా భామోపాన్వితంబై రాజసౌధంబనందగి భూ
రిసాలాలంకృతంబై గణికాని వాసంబనదగి విట సముచితోల్లాసంబై వెలయు
సరోవరంబు గనుంగొని

క॥ జలకేళిని సంచరించి • కులపాలిసి నవిలి రవిశిగోలుపుచు విలస
త్కలకిలములు నిజవాగ్జిత • కలకంఠులు తత్పగ ప్రకట సుఖములరఁ.

క॥ ఆ మహితవ నాంతరమున • నామహితవనాంతరమున నాశ్చర్యగతిఁ
తామరసంబులఁగనుచోఁ • దామరసంబులనపొందఁదలచకె తరుణుల్.

క॥ గుడనంభావాసంబుని • గుడసంభవవాయమాన కుంజంబులలో
పడతులు తమనేరుపులే • ర్పడతుల వాలీకతల్పవాసోత్సుకలై.

క॥ వన్నెలగిన్నెల వెన్నెల • చిన్నెలనొరసించు సురల చెలగు మరానన
గన్నుల విలువగణింపఁ • కన్నులు విలువగిలజోము గడ తేరలడిన.

సీ॥ సద్యఃకృతోత్పదం శాద్యాశితస్వేత
మద్యభృత్స్నాన పాత్రోద్యమంబు
పాటీరసంబంధ పటీరతనుగంధ
వీటినిబంధనా కోటికంబు
వేలారచిత పుష్ప మాలోప చితవిక్ర
యాలాపహితవతీ ఖేలనంబు
వాసనా ధూప విన్యాసనానావాగ్వి
లాసనారీసముల్లాసనంబు

గీ॥ కలితనామాంతరాహ్వాన కలకలంబు • సన్యవేషాగతాన్వేషణానుమోద
మవిదిత పరస్పరాంగ వస్త్రాభరణము • ననుగతాజ్ఞానమగుచునవ్వనముదనరె

క॥ బాలానవహాలాసవ • వేలాభవసుఖముఁనొంది పెంపెక్కి నవా
చాలాలిత మాలాలిను • మాలాలిత పదవిహారణ మలరుచు నుండెన్.

గీ॥ వాసనావాసితాస (స)ప వాసవారిక
రమ్మునుకరమ్మునాగకరమ్ములలర
పొంగుచుమెలంగుచు జెలంగుచంగ నలుత
దాత్తచిత్తంబులఁడెరప మత్తలగుచు

ఉ॥ వారివిహారమేమనఁగవచ్చును, వారివిహారమ కుతో
త్సారితచేలలయ్యెడఁ ప్రసారిత సారము సారహారలై
– తోరములైన యారములఁదూలుచు మేనులెఱుంగ కాస్థితిం
దూరుచుభ్రామ్యదంగములతోఁ జరియింపుచు నంతకంతకున్.

వ॥ ఇవ్విధంబున విహరించు నారాజబింబాస్యకు విరహ మగ్గలంబుగా శ్రీకృ
ష్ణయువరామణీయక హావాక భావాదులు గ్రహించి.

క॥ యాచకి తాళ్ములుస్నానన • యాచకితమిళింద బృందలగుచునగుచున
ప్రీచీన సమీచీన ప్రాచీన లతావితాన పర్యంకికలై,

క॥ చెలులీరీతి స్త్రీతిః • చెలువుపి చెలువలరఁ దెలుపఁ దేఁడియ మదిలో
పలనతనినిలువనాలో • పలవలరాయుంను బాహుబల మేర్పగన్,

క॥ అతిమండలీ కృతధను • ద్యుతిలోలయుగఁదదనుమోదధూతమనోజీ
వితయువలిహృత్స్ఫుటమున • శతధారంధ్రముగనిసిత సాయక మేయన్

తృతీయోల్లాసము

ఉ॥ పసినగారి నొంది హరిణేక్షణ యాక్షణ జాయమానసం
త్రాసదురాసతాప్తి విధిత్రపధీరాదిమవిప్రలంభవి
న్యాసవిలాస దేహలతయై జతయైఁ గనుపట్టియెత్తువే
ప్యాసనభాసమాన బలమిట్టటు జేయగ లోగియాత్మలో.

చ॥ ఎఱిఁగి యెఱుంగ కేపగిది యెవ్వనియవ్వన మివ్వనూటిచే
విరివిగవింటి నాతఁడతి వేగ వియోగనియోగమానసాం
తరమునఁ జొచ్చియుండె నలతామరసానన నేమనందునా
వెరపున కేమి మందుఁ బలువేదనకేమను కొందునక్కటా.

సీ. నాగంపు చెఱుకుసిం గాణిచే నమరించి
నునుదామరల కవదొనలఁ బూని
జిగుఱుటాకుల జిరాసొగసుగా నవరించి
మొగిలిరేకు కటారిఁ దగువఁ దాల్చి
మేలుదాసనపువ్వు డాలకేల నొనర్చి
కింశుకసుమము వంకి గధరించి
కంకేళిసుమర సగరసంయుతంబైన
చంపక కుసుమశస్త్రంబుఁ బట్టి

గీ॥ చిలుకవారువమెక్కి కోవెలలుగూయ
యెదుట నిక్కటమైనిల్వ సుదతి బెగడి
చేయునదిలేక శృంగార చేష్టఁదక్కి
సొక్కిసోలుచు వలవంత సొమ్మసిలుచు.

గీ॥ పాలఁతియారీతివనిలోనఁ బొగులుచున్న
వెలదులంగని దుర్భర విరహాఘూర్ణ
మాన మానసను న నొక్క కోనలోనఁ
సూనశయనంబు గచియింప బూనుడనుచు.

వ. ఇవ్విధంబునఁ బలికినఁ దదనుకాల విధినికుసుమ తల్పంబొనరించిన శయనించి యొక్కచేడియతో నిట్లనియె.

క॥ చెలియా యేమనవచ్చునె । ఫలకలిఖిత సుస్వరూప భావనచేయా
వలవంత కొంత గడపగ । వలసధికంబగుఁ దుబెగ మువడజేసెగదే.

క॥ అని వింతవింత వంతలఁ • బొసఁగుచు పొదరుచును వనజదళలోచనలన్
గనుగొని వేరొక్కవన • మ్మున కేగిన తీరు ననుచు ముదమల రారన్.

చ॥ నిలువఁగ రాక రాకలికి నెవ్వగలం బొగలంగ వింతవం
తల తలకంగ నేల లలనా, యను నాయనుగాలి పొందొడల్
తలకుఁ బలాడఁ జేసి కలతన్ నెంతస్గలయంగఁ జూచికొ
మ్మల విలుకాని పూస్కయిదు నారల్కొన కుల్కుచు ముల్కి పాటునన్.

చ॥ చెలువుగ లట్టి ముత్తియపు చిప్పలఁ జొప్పున నొప్పు కన్నులన్
గులికెడి వేడినీటి చినుకుల్ సుకపోలముల తొంత త్తకుం
డెలముల నొక్కటొక్కటి వడన్వడి చూత్కృతు లుల్లసిల్లె చె
క్కులఁబడి జాలువారి చనుగొండలు నిండగ వాకవీకయై.

సీ॥ విరివి వాసనల కప్పురపు గంధపుపూత
గరగఁజేయుచు బొందుకళల నొసఁగు
సంపెంగ పుష్పాది సొంపెల్ల జారంగ
నొరగు చోకర్యార ప్రభలనిమ్ము
కుంకుమాలేపనం బంకించుకొనివచ్చి
రోహిత వర్ణంబు లూహనోసఁగు
మిసిమినిగ్గులు నారూపసఫురంగు గరంచి
మిన్నైన హరిద్ర వన్నెనిచ్చు
గీ॥ చారువక్షోరుఁ హావిహారహారమణులు
సంబుజాడంబర విలోచనాంబుచయము
శుక్తివారణవారి దేశప్రభవము
లైన ముక్తాఫలంబులై యవసరమున.

క॥ వెతలం గనుగొనఁదగినసూ • వెతలన్ విగతాపతప్త విగ్రహజాతీ
లతయై ప్రబలితయై నృప • సుతయైనక నాప్తతేంద శోభాననయై.

వ॥ ఇవ్విధంబున విరహావేదన దోధూయమాన మానసయై యున్న గనుంగొని యనుంగు చెలులిట్లనిరి.

చ॥ ఇటువలె సేతురమ్మ రమణీ రమణీయ మణీగృహంబు చెం
గట వికటస్థుడై పసగు కాయజు గాయజు దాయఁ జూపినం

తృతీయోల్లాసము

తటనటకాని కాంతభయదాయక సాయక మేయకున్నని
చ్చట నటియింపనేల తగుచందము గంధము మల యూనరో.

గీ॥ చిలుక నలుకదొలుక బలుకంగ కోవెల • లుంగి చెలగి॥ మెలంగి తలగిపోవు
గొంటితుంటమింట బంటుమగంటిమి • సెగలవగలమిగుల బాగలనేలా.

క॥ చెలియా వినజేసితినె • చ్చెలియా నమిూవధించు చెడగొట్టనుచుక్
పిలునదలకంగ దమిజో • ప్పిలునంతలకంగ ... చేంతమునక్

క॥ ...వులుకొను మహిలవనిలో • జనువుగాజని దెంచి వెరచెనవుగా ధృతిజెం
దవుగా మేనుంకరమిం • ...వుగాదనపినిన సౌఖ్యనువుగానవుగా

సీ॥ శంబరారియటన్న జడియంగ నీకేల
చెలియరిత్యముందు జేయునపుడు
కుముదబాంధవుడన్న తమకింప నేటికే
విగతబాంధవము గాదించినపుడు
కుసుమాకరుండన్న ననురనదగునటే
తగునిరాకరవృత్తి దలచినపుడు
లలితప్రియమన్న నలుకంగ నీకేల
ప్రియమార్గమున దానిం బిల్చినపుడు

గీ॥ వనితయూరకే జడజన్మము నవసించు • శంబరకుముద కుసుమవనంబులగను
వెరవనేటికి నేటికే పరసరనము • గాని నీలోనిని రేప కడనడంగు.

సీ॥ విదిత సదారాము పదములు నెమ్మది
గ్రీడింప ముఖరము గ్రీవాక్షు
గాది సరసుల విహారంబుగనుచు ద
క్షిణగతిలంఘిత సింధుడగుచు
భూమిజామోద విస్ఫూర్తిచే విలసిల్లి
బహురక్కసులంబట్టి బాధపెట్టి
అశ్రుపాతన వృత్తి నలరి తద్విధుల
నగ్నిశిఖాపుల నలరజేసి

గీ. మైనవంశవరోన్నత్య మరలనిగుడి • తిరిగితినబలమైన యసందేశ మార్గ
నెసంగైన సమీరకు మారుడేలయు • మనల గారింపగను మనావనజనము రా.

సీ॥ వాలుగంటిమరుని వాలుగ౦టికినోర్వ • తరముగాదు హస్తతరముగాదు
నెలతనగ నెంత నెలతల నగుసామి • సాముజేయుఁ దొడఁగె సాముజేసె.

గీ॥ అని వచింప రుచింపక వనజనయన • నయనవనజాంచలంబున నగుచుఁ బలికి
దీనమైనేత్ర జలజన్మదీన మగుచు • నకులఁ దిలకించి రాజహంసకుల తిలకా.

ఉ॥ వేదన కేమనందకట వేదనకేదికమంను నుందుమీ
బోదలఁజెందు డెందనున బోదలతుం దుడికింతి కొంకిమై
బోదనుక్రొన్న క్రొన్ననె బోదలుచేఁ దులకింప సిద్ధయా
పాదిమరుందుబోడు చలపాది తనంబున నేమిసేయుదుర్.

ఉ॥ గోలతలంచిచూడ నిది గోలతలఁగ విలసిల్లుచున్న పూ
గోలతలంట నేనిచట గోలతనంబుననుంటి నింకనా
వాలనిపల్కు చిల్కలర వాలగురాలగ జేయు రాతుచే
వాలననాతిమేని పయిఁవాలిననాతి గయాలి యిట్లనుగ్.

క॥ నేజెల్లగదే తగదే • యీ జాలి విరాలి దేలితే యేమందుర్.
నీజీవము రాజీవము • ఖాజీవముదనక దనరునని దీపింపగ్.

గీ॥ తెరవకన్నులు వేమారు శరధులగుచు • బరగుఘన తరవారి గుంభములవెలయు
ముందువేలానిబంధనంబునకుఁదొలగు•భువనములమించిచనుకొండలనధిగాఁగ

వ॥ మఱియు న త్తఱి బిత్తరి మెత్తసెజ్జ నొత్తమిల్లి యొదరిబెదరి యురకుదురుకొను విరహాద హానంబు నురువడి బిసరుల బుసబుసనాను పొగలెగయు చందంబు ముందు ముందు గ్రందుకొన పులకలు మొలువ బంగరుమేనులు గరంగెనని నన విలుతుండను కలాదుండల్లనల్లన జల్లునీరంబన తోరంబుగ స్వేదాంబువు పాదుకొన నంతకంతకుఁ దచ్చింతా పారావారంబు మేర మీరెననఁ గనుం గొనలఁ దనరి విప్పగురెప్పలపైబెసగి స్తన కనక ధరంబులఁ దొరంగి కుంకు మసంకుమ దమ్మృగ మదాలేపనంబుగరంచుకొని ంచిమిసిమిగల పసుపునిగ్గు లనగలంబై కలమాంకూరంబులనపొలుచుపుల కల్రిపోదిగలపాదులినరోమకూ పంబులనిండనాప రాని తాపంబునలేతవా తెఱనీటులు డిగిదీటలువారయూరానుక రతలప్రధానోప ధానంబునఁజిక్కని చెక్కుటద్దంబులు జేర్చితమోభరంబుమె ఱపెనను పగిది చికురప్రకరంబర జారనఖముఖముల దీధితుల మిన్నవెన్నెల వన్నెజాపపజూపరక హాలాహలవచన రచనాస్పదంబై పదంబడి.

గీ॥ తారకాంశ్వృత్త్య పథమునఁ దనరుచుండ
పొగులు లేకను దమ్ములు పొగలుచుండఁ
గలికి విపరీత రాజయోగమ్ము మదిని
గదియ ముక్తాసన సమాధి నొదిగియుండె.

గీ॥ కువలయవిలాసమున సూర్యగుణము బూని • పంకజాననము ననుకళంక వృత్తి
బర, గెననిఁ చెలి వ్యత్యస్తపదములలర • నవిదితాశయమై విరహార్తి నొందు

మ॥ దొరయ న్నక్రవిలాసదైకకరుఁడై దూరీకృతోద్యత్తమో
భరవృత్తిం గమలాప్రియ స్థితిదగన్ భాస్వత్సువర్ణాంబర
స్థిరతం బూని నిశాటసంహననుఁడై దివ్యాస్మృతావాసుఁడై
హరిభావిస్ఫురణం దలిర్చిన తదాయత్తైక చిత్తంబునన్.

క॥ మొసఁగు కుసుమునకు మొగయుచు • సరసవచన మడరు నను సుసంభృతలీలన్
హాసము ముసుంగును నెన్నది • హా సిగిలించి చెలియ యుబ్బర మొందెన్.

గీ॥ అవనిగాంచె జెంపె కుంకుమ మున్నంత చరము • గిరిని హార శాతప క్లాంతవరశరీర
గహన వాహాన్వేష శోభ కలిశయోన • సంబవంగ దివా కరబింబములవె॥

చ॥ ఖరకరుఁడ స్తశైల కటక స్థితినొందఁ దదుష్ణరుక్స్ఫురీ
స్ఫురదరుణాశ్మ పట్టికల పుంజము తప్త సువర్ణ వర్ణమై
పరిసర భూములం దనరి ప్రస్ఫుటమయ్యెననంగఁ బశ్చిమాం
బరమున చిత్రవైఖరిని బర్వె నిరంతర సాంధ్యరాగముల్॥

చ॥ చరమగిరిస్థ సైరిభ విషాదము చేత నిత స్తతస్థల
చ్చరణములుంచు నర్యముని సత్తిన సూనుఁడు వేక శాహతిన్
నెరపనట త్త దంత్యఖుర నిష్పన్న సంచితమైన నామ, నా
హరిహయ దిఙ్ముఖంబున మృగాంకుఁడు దోచెన థంబు వెల్గగన్॥

చ॥ సరసముగాఁ బురందరుని సత్తినలంక్రియఁ దీర్చి దృష్టి దో
ష రహితమై దలిర్చగను సామును సైంధవ తర్పణంబు ముం
దరనిడ తన్ముఖోష్ణ పవనంబునఁ గను తదంతరంబునన్
దొరసిన దానినింటిపము॥ ద్రోచిరనన్ శశిదోచెఁ దూర్పునన్॥

శా॥ శ్రీనాసీరతి శాఖ్య బోధిక తదాచంద్రస్ఫుట స్ఫాటికా
స్థానోద్యత్స్ఫుటకంబు మున్నిడి పురోచ్చ ప్రాంశు యష్టింక రా
దానంబై తనరంగఁ జేసిన నిశాతన్వంగి నీ లోపథా
మానంబుం చె నసంగశంకముమురేఁ నుద్వేల్ల సన్మూర్తియై॥

వ॥ అట్టి సమయంబున తటస్థోద్దీపనంబులగు మదనాదుల నుద్దేశించి.

క॥ మదనా మదనాధృతినీ • కదనాకదనార్తి కరవిహారా స్త్ర దురా
సదనాసదనా విలకరి • రదనారదనాగకీర్తి రంజితమూర్తి॥

క॥ రతీనాయక శితిసాయక • హతిసేయక (మనిక) లెస్స్యయన వినవిడనీ
ప్రతిమా ప్రతిహత మానస • హితమానవతుల నలంచుటే నీ మతమా॥

క॥ మదనా నీవే చెదవు ప్ర • మదనాతగదోయి జ్ఞప్తి మాత్రతను శ్రీ
మదనావిన మదనామఘ • మదనాస్పృశ సదన హాసనమాన సజనా॥

క॥ నెలదారి వయిగదియునటు • వలదారి తలంపఁ దగదు వడతింబ్రోవఁ
వలదానిలగల దాబలు వలదాగచరించ వలదు వనరుహబాణా॥

క॥ నలరాయుడ నెలరాయుడ • వలరాయుడ యింతలేక వచ్చెద వికపూ
వుల సాయకములు వేయక • ఫలదాయక తేఁ వహింపు పర్వీనప్రేమఁ॥

వ॥ అను సమయంబున

క॥ విని మదన విరహావిరహము • కనకాంగికి వెగ్గలంబుగా దోచినఁగ
న్గొనుచు శరత్ప్రవచ్చి • స్వనిరూఢి నొనర్చె నపుడు ననవిల్తుడడఁ॥

క॥ అహరహము విరహభారము • జహరజహల్లతుకానుచరమైన భయాం
దహవిహారనూరం గుచుఁ • దహాతహనొంచుమను నఖిచిత్రృఘులేం దుఁ॥

ఆ॥ పంచమానమానవతుల సన్నుతులచే • ముంచమానమానములు చెలంగు
చంద్రముఖులు సఖిని చంద్రముఖులు సేయు • బారికలసికూడ బారికలసి॥

ఆ॥ అతను పెంచి సుతహితపహిమించి • చండమైన గాని చండగూడి
మలయపవనమున జాజి జాతి చేచంగ • మలయపవనము పవనచలముబూని

తోటకము॥ నెలదారగ వెన్నెల మీరగ బోటులు బారగ తేటులు గేరగ చి
ల్కలు బోచె గొరెంకలు చేరగ రాదూరగనెంజెలిర గోరమిడెఁ॥

వ॥ ఆ సమయంబున సత్సఖులు తటస్థాదుల నుద్దేశించి.

గీ॥ పాంథహననంబుచేనగు పాతకంబు • ననుభవించక తీరదు వనజవైరి
కాలుడనుదినమును నీదుకళలఁబట్టి • తునుకలుగఁజేసి పొందించు నరకవాసము॥

క॥ ఆమని, యేమని కామిని • బామునఁ బెట్టెదవు నీదు బలిమిని నెలతే
కోమలహేమలతా మల • ధామల భాముల గలంపఁ దగదు వసంతా।

క। కోవెలమామనసునుఁ జే • కోవెలయుఁగ బొగడఁజగిడ కొంటివి పోవే
కోవెలమావులుతావులు • కోవెల్లైత సరవెత్తి కూతలు మేలే

క॥ కీరమ యీ మామిడినీ • కరమ యిటులేచనేలయో, వినవే
కీరమణీయోక్తుల మా • కీరమణీ సాదిసిలుక నింతియొచాలున్।

వ॥ అట్టి సమయంబున.

మ॥ అరుదైవ్యాప్తత మోగుశాన్విత మసద్వ్యాపార, కాంపర్వన కిరి,
మత్యుగ్ర నిశాచరాటన, మలక్ష్య ప్రాణివృత్తంబు, జా
గరమే పార నరాజకంబనుదినఁ గాలజ్ఞవారంబులు
వ్వరుసన్ బ్రోసె జనప్రబోధక మహావాక్య ప్రకారంబిన్॥

సీ॥ తత్పాన యపతత్త్వతంగ స్థితిదలిర్చి • చరమాద్రిలీలల మొనసిమొనసి
వరదశాంతోపేత వైభవంబు దిగి • వార్ధక క్రమమున వఱలివఱలి
పారనిశాంత సంచారంబు చేమించి • ననుజవ రసమూనఁ దనర
అపగత స్నేహవృత్త్యన్వితగతి నొప్పి • కుజన సంభ్రమమున కలికిలోకి

గీ॥ పొందుగా నూర్ధ్వముఖ మధోముఖము లెసఁగు
నవనధూనక సురత సన్నాహములను
జూచి తద్బాంధవులగతి సొంపుదనరి
చెలఁగె దీపాది పాత్రావశేషములును॥

వ॥ అట్టి సమయంబున

మ॥ రమణీయాకృతిజూడ కూడుకొను సూర్యాచంద్ర సద్బింబ యు
గ్మము పూర్వాపరశైల శృంగములఁ దేవన్ సొంపు జెందెన్ సుహా
ద్యమరత్నోబల మర్దనార్థయుగ వక్త్రాబ్దమున్ భువ వైష్ణవో
త్తమ చక్రాంచిత పాంచజన్యముల చందంబేర్పడన్ నేమ్మిగిన్॥

వ॥ అట్టి యెడ

సీ॥ బాలానిలాందోళి తైలాశలాటవు • లేఁతమావి చిగురుటాకులు వహించి
తాంబూలవల్లికా దళ సమూహంబులు • పనటాకు దొన్నెల నలరఁజేసి
కుప్పలైతనరారు కప్పురంబుల బోడుల్ • కేదంగిరేకులఁ బాదుకొలిపి
పూగీ ఫలంబుల పోలుచు కంటికి ఫల • దళపుటంబులలోన నెలవుకొలిపి

గీ॥ మల్లికా వల్లికల లోన నల్లసిల్లు • విపుల చెంపక దళముల నెలవుకొలపి
సూన మార్గణసేవా విధానములను • మానవతులెల్ల సతుల సన్నాహమున

చ॥ సుమరస సంభ్రమద్భ్రమర శోభిగరుచ్ఛల నోచ్ఛవానిల
ద్రుమగళిత ప్రసూనగత ధూళిత దోచ్చ బింబు కృత్రిమో
ద్భవ తటి నీతరంగ పరిత్ఫుల్ల మూల విశాలి గోస్తనీ
సుమహిత మల్లికాంతర విశుద్ధ విధూపలవేది చంగటన్॥

చ॥ వలవల గుజ్జుగొజ్జఁగలు వంజుల కుంజములన్నెలంగ గముం
గలరుల మావి తీవియలఁ గంపిత చంపక బృందమొందదా
పలఘన సారివారిములు పాటలవాటులు గాంచిమించ వె
న్నెల లవంగలుంగములు గంధిల గంధకుటుంబు లింపుగన్॥

క॥ చెలగస్తనన్మఘ్య మునన్ • విలసిల్లిన కప్పురంపు వేదిక మీఁదన్
నిలిపిన నాళ స్తంభం • బుల సంపెగ మొగ్గలునిచ్చి మురిసె మొసంగన్

చ॥ పగడపు తీగెలన్ మొలుఁగు బొమలు పందిలి క్రింద నందమౌ
మొగడల పుష్పజొంపములు ముందుకు మంధోనరించి దానిపై
సొగసుగఁ పచ్చమొక్కటిని సూటిగ నిల్పుచుఁ దద్దళంబులన్
జిగురుచిరాప జేరసి రచించిరతి ప్రభృతిన్ లిఖింపుచున్॥

క॥ చెంపోవలందు మరందము • పొందుగ సవరించి మంచి పూదేనియమా
కందకుసుమ రసమును హరి • చందనమును ప్రసవములును నకియలుగె

గీ॥ వాసి నెల్లను వేర్వేర వాటిజాతి • వారి జాస్తిని కర్పించి వారివారి
కెల్ల గొల్లలుగాఁ బూజలెల్లఁజేసి • దీపధూపాదికమ్ములఁ దీర్చిపేర్చి॥

క॥ కలగానమ్ముల మధుకర • కులతానమ్ముల మయూరకోకిలనినదం
బులకీరశారిహంసీ • కలరవములఁ గలసివెలసి కౌతుక మొప్పన్॥

గీ॥ శీతలానిలములు వీచెఁ జెలఁగి పక్షి । కులము కలకల రవములు కొమరుమిగిలె
మాననీయగతిం బూల వానగురిసె । నట్టి వేళల సమ్మోదమలరుచుండ॥

వ॥ అంత సర్వజ్ఞుండైన శ్రీకృష్ణదేవుండు.

సీ॥ సుగ్రీవ వరసైన్య సుగ్రీవమేఘ పుష్పబలాహకాశ్వరాట్ప్రస్ఫురంబు
రథవరం బధిమనో రథకరం బాపత్ర రదభరంబై ముందు రంజిలంగ
రథియుఁ దానయ్యు సారథి యుదారకుఁడయ్యు కృష్ణదేవుఁడు వేదకృష్ణుఁడైన
భూసురుండును నభోభూసురుల్ మెచ్చంగ ద్వారవతీ పురద్వార మొడల

గీ॥ ద్వీపవనమ్ముల గిరిసరిదుపవనములు । గడచి ధనధాన్య ముఖవస్తుగర్భనూత్న
రత్న సందర్భ రాజాధి రాజదుర్భ రంబగుచుఁ దగిన విదర్భరాజ్య మొంది॥

గీ॥ కుండిన పురికి రాభీష్మకుఁడెదురుగ । వచ్చి తన చిత్తమున కిచ్చవచ్చినట్లు
సత్క్రియలొనర్చి నిర్జితాసత్క్రియునకు । భావుకత నెంచెఁ దత్ప్రియంభావుకతను

క॥ పుత్రికి దివ్యతరమణీ । పుత్రిక లంకృతులొనర్చి పురజనములకున్
నేత్రోత్సవమ్ము కాంచన । నేత్రోత్సవ మలరుచుండ నృపవరుడంతన్॥

గీ॥ పురవరములంకరింపగోపురవరంబు । సంగన సమాంగ రుచిరతాసంగ కళల
నలరు రుక్మిణియు వ్వేళనలరుతూపు । దొరకుదొరయైన సామినిదొరయఁదలఁచి॥

వ॥ యున్నంత

శా॥ శ్రీకృష్ణుం డసహాయుఁడై చనియె దత్ప్రేమార్థియై యాదవా
నేకాక్షౌహిణులెల్ల నుల్లసిలగా నే నేగుట న్మేలవున్
గాకంచున్ హలకుంత ముద్గర గదాకాండ ప్రకాండంబులన్
గైకొంచున్బలుఁడాహవోహమదిలోఁ గన్పట్ట శీఘ్రంబుగన్॥

వ॥ చనిచని

క॥ కనికరమేర్పడ కృష్ణుం । గనికరమరయంగ నతఁడు కౌతుక మందన్
గనికరమగు జనమిదిగా । కనికర మొసగంగ గొనుచు నలరుచు నుండన్॥

సీ॥ నండదా కరమాల్య చందనోదర రాజ । నందనాదర మహాస్యందనములు
శుండోపమితకాల దండోప హితచండ । కాండాపరిమితి వే దండములును

సంగరాభంగ సర్వాంగ సాంగోపాంగ • తుంగ లక్షణ వత్తురంగములును
చటులదోర్బల మహోద్భటులు క్ష్వేడారవార్భటులునై తగు వీరభటులుకదిః
గీ॥ కదిసిరా రుక్మిణీకాంత కదసిరాజ • వరజులలరంగ హలధరావరజుఁగనుఁగ
నార్యసేవించి మరలి రా నార్యనాథుఁడు • రథము డిగివచ్చి తన్మనోరథము మెచ్చి

క॥ పంచకముఖనిహితామిష • సంచయహరణ ప్రకరణ చంచద్బలస
త్పంచానన మన యాదవ • పంచాననుఁడడరి పడతి పట్టెముదమునన్॥

గీ॥ ఈ విధంబున శ్రీ రుక్మిణీ వధూటి
కౌఁగిటను జేర్చి హరిమహా కౌతుకమున
నిజ శతాంగంబు పైనెక్కి విజయపాంచ
జన్యనాదంబొనర్చె నా సమయమునను॥

వ॥ చైద్య జరాసంధ సాల్వాదులు తమతమ బలంబులకుఁ జైపేచి సంప్రహారం
బునకు కడఁగిన బలరాముఁడు జూచి.

సీ॥ యుద్ధసన్నద్ధ సన్నద్ధ ప్రసిద్ధప్ర,
బుద్ధా నిరుద్ధ సంసిద్ధిదంబు
సద్రిజచ్చార్య హేమాద్రి జిద్ధైర్య సా,
రాద్రి జైత్రౌదార్య కృద్రధికము
దంభసంరంభా స్త్రి శుంభద వష్టంభ జృం
భ తాత్యాలంబగుంభితంబు
సాధిష్ఠసాధనా యోధనోత్సేధ సం,
యోధయూధపవరూధినీ ధరంబు

గీ॥ ఘోరతర ఢాక్కృథమథ మత్కారభూమి
భేరికాధణధణ రవోదార పటహ
జనితఢాంఢానినాద ప్రఘనమునగుచు
యాదవానీకమడరె తద్ధరణమునకు॥

సీ॥ సాళ్వజరాసంధచైద్యాది బలములు
బలవన్మహాబల బలుని మీద
సారదీపిత శరాసారంబు నిగుడింప
నవిపై విజృంభింప నవితథంబు
నగు కార్ముకోంకత్రి నగుచు నివారించి
శతధా సహస్రధా శాతసాయ

కంబులఁ దత్ప్రతీకంబుల గీలించి
రథులఁ దద్రథ సారథుల ద్రుంచి

గీ॥ గములుగట్టు కొనుచు శతాంగములనడచి
పత్తి సంహతిముందు విపత్తినొంచి
కరుల నెల్లను మును నిరాకరులఁజేసి
జన్యమలరించె నపర పర్జన్యుఁడనఁగా॥

శా॥ భూభ్రాధిష్ఠిత సర్వభూతల భృదాభోగప్రవేష్ట ప్రథా
వద్రౌ వ్యాకరదార్ఢ్యలాంగలము ఖావష్టంభ జృంభత్కన
త్ప్రథీనస్యగ వద్యరథ్యరథ సూతస్థేమ రాముండు దా
నధ్రీచీనతఁ దాల్చె యాదవులు నా సంగ్రామ రంగంబునన్

సీ॥ బంధురస్కంధ గర్వాంధ జరాసంధ సం • బంధ వర్గముఁ జదిపి జదిపి
మాద్యద్బలోత్పాద్య హద్య సంపద్భేద్య • చైద్యవాహిని చక్కుచక్కుఁజేసి
నంతతాత్యంత దుర్దాంత వైరస్వాంత • సంతవక్త్ర బలంబు దిరిమితిరిమి
తన్మిత్రి తత్పుత్ర తచ్ఛత్రు తత్పుత్ర • ముఖ్యసేనను బట్టి మోదిమోది

గీ॥ మదముగలవారిఁ గని సద ముదముజేసి • యగ్గలిక వచ్చు వరి నుగ్గునుగ్గుజేసి
మించివచ్చిన మే (మా)టులన్ జించిచించి• సీరిసైన్యంబుమించెనా సీరియగుచుఁ॥

కం॥ గోకర్ణ సాయకోపమ • గోకర్ణమ్మూర లక్షద్గుంభన విలస
ద్వ్యాకరణంబుల వైరిని • రాకరణంబొనరఁజేసె రాముఁడు కడిమిన్॥

శా॥ గ్రీష్మర్త్వగ్ర సముగ్ర భాను కిరణా కీర్ణాఘుగ ప్రోద్ధితా
ర్చిష్మజ్జ్వాల వితాన తప్త సలిలస్థేమ్న మహాక్షోహిణీ
భీష్మారి ప్రజసేన మిట్టిపడియా భీల ప్రలంబఘ్నరో
చిష్మద్బాహు పరాక్రమ క్రమముచే ఛిన్నాంగమై యయ్యెడన్॥

కం॥ ఇదిమేనిది కొనిదిమొడ • యిదితొడ యిది కాలు కేలు నిదియిది యనఁగన్
నదమదముచేసి రిప్పుడు • యదురా వాళుత్తులుకడంగి యరిసైన్యములన్॥

కం॥ యాదవ బలమీగతి మా • యాదవ బలమెల్ల మించి యా చేదిపదా
యాదవ బలాటవిసిజీ • యాదవని నటంపు దివ్యు లభినుతిసేయన్॥

వ॥ ఇవ్విధంబున కృష్ణ సైన్యంబు పర బలంబుల జయించిన.

కం॥ ఏకాక్షోహిణి సంఖ్యా • నీకముతో రుక్మియనెడు నృపవరుఁడు మహా
నేకానీకాసికో • త్సేకత॥దగు రామకృష్ణ సేనంగదిసెన్॥

క॥ కదసియరుంతు దపదక • ద్వదుఁడై సదయులగు యాదవ ప్రభులక సం
ముదమొప్పఁ దద్బలంబును పొదవ్రుఁడని తనదు బలము • బురికొల్పుతఱిఁ

గీ॥ చెలఁగియదు వృష్ణి భోజాంధకులును తోడు
తోడుతను వాసిఁ ద వి వందాడునపుడు
కృష్ణుఁడయ్యెడ రథరథ్య కేతు భీతు
సూతుని రసించి రుక్మి నసూతుఁజేసి॥

వ॥ ఇట్లనియె.

గీ॥ భావదుర్వార గర్వపుంభావనిత్య • జ్ఞాన సజ్జన కృతపరీ భావ రాజ
భావమోఘుఁగనియాదుస్వభావయనుచు• భావభవనిభుఁడగు సత్యభావుఁడపుడు॥

క॥ మున్నే విరూపునెఱింగిని • రున్నతిఁదగు నీతనిఁ విరూపుని సేయుఁ
నన్నయ ఘ, ననుచుతన కను • నన్నయొనర్చిన నతండు సన్నుతనొందెఁ॥

వ॥ ఇవ్విధంబున నతని విరూపినింజేసి రుక్మిణీ సరస సల్లాపంబుల ద్వారకా
నగరంబును ప్రవేశించి యొక్కదివ్య ముహూర్తంబున రుక్మిణీదేవిని పెండ్లి
యాడి సుఖంబున నుండె నంత.

జాంబవతీ పరిణయము

సీ॥ శ్రీరామచంద్రుఁడాశ్రిత కృపాసాంద్రుండు • రాజతాయోధ్యాపురంబునందు
సమ్యగేకాదశ సంఖ్య సహస్ర వ • ర్షంబులు రాజ్యంబు సరసవృత్తి
పాలించి వైకుంఠ పదముజెందదలంచి • యాత్మానుసారులై నట్టివారి
వెంబడి నియమింప జాంబవంతుఁడు మ్రొక్కి • నిలచిన నా ధన్యునలరజూచి

గీ॥ శాంతమానస కొన్ని మన్వంతరములు • నీవునివసింపు మటమీద నీకుదివ్య
పద మొసంగెదననఁ దత్ప్రవృత్తి నిష్ఠ• నింకుమదినుండె నొకగుహా నిలయమునను

వ॥ ఇవ్విధంబున నిలచి.

గీ॥ అప్పరంధాముఁడె ద్వాపరాంతమునను • శ్రీరమానాథ కృష్ణావతార మొందె
ననితదంఘ్రి సరోజ సేవాను రక్తి • మదినిబెనగొన నొకనాఁడుమంతవమున॥

వ॥ తవ కుల స్త్రీని రావించి

గీ॥ జననములలోన వార్ధక్యఖరిని జరించు • జననముత్తమ మటువంటి జననమునకు
దనరి గార్హస్థ్య ధర్మంబు నెనయఁబరిది • యట్టి గార్హస్థ్యమునకు పత్న్యంబు కలిమి

వ॥ కావున

క॥ చపలాక్షి వినుము నేని • స్వపరూపము సలిపి సర్వేశ్వరున
తత్కృపబడసి తద్వరస్థితి • నిపుడొక పుత్రికఁ గాంచి కృష్ణునికిత్తుర్॥

వ॥ అని స్వేచ్ఛాధీన విగ్రహుండు గాన మహారాజ వృత్తి నహించెనంత.

శరత్కాల వర్ణనము

సీ॥ కలశాబ్ధి నిద్రాణ కంజాక్షుబోధిక • వార్షికాభ్రము దేభ పాకలంబు
గగనశాలాదర్శ కాంతికరణంబు • శశిబింబ నికషణ శాణచక్ర
మమితకేకాకృత్యనాధ్యాయ సదనంబు • కలుషితోదకపూర కతకరేణు
సరసపికస్వనోచ్చాటనమంత్రంబు • పద్మినీధికాకర వనసపత్ని

గీ॥ లలిత కాశప్రకాశక లక్షణంబు • సకల దిక్కామినీగంధ సారచర్చ
యగుచు శారద సమయం బహిర్నిశంబు • సకలజనులకు సుఖహేతువై వెదలిర్చె.

వ॥ అట్టి సమయం బారంభింప నొక్క దివ్యతపోవనంబు జేరి.

సీ॥ క్రొక్కారు మొగులుడాల్ నొక్కుచక్కనికురుల్ • బెడిదంపు జడగుంపు నడరజేసి
చెలువైన జిలుగువన్నెలు గుల్కు వసనంబు • కాషాయవస్త్రసంగతినొనర్చి
తొలుకరి మెఱుపుతో దులదూగు నెమ్మేను • కలయంగ భసితంపుగంధ మలది
కలుకెక్కు జమిలిముక్కాలు బాదుల గేరు • జపమాల వలకేల నవరపరచి

గీ॥ యోనిపై వామపాదంబు నొగిఘటించి • తదితరాంఘ్రిని మేహనస్థలిని నిలిపి
స్థాణుతుల్యంబుగా మేనునవరజేసి • యుండెనా జాంబవంతుఁడు గొండబోలి.

వ॥ అట్టి యెడ

వసంతఋతు వర్ణనము

సీ॥ చేతోభవాస్త్రదుష్కాలాసి సముద్ఘాత జాతపల్లవముల సరణు లరసి
కంతుసమంతతః క్రాంతనిష్క్రాంత దు • రంతకుంతాభకోరకములరసి
చైత్రమిత్రపవిత్ర దాత్రసమానసు • విమలప్రకాశ కుసుమము లరసి
కందర్ప సౌవర్ణ సుందరకందుక • బృంద సత్ఫలశ్రీ సందమరసి

గీ॥ ప్రకట పల్లవితోరు విభ్రమము కోర
కితవిలాసము కుసుమిత తతలలితము
ఫలిత భావంబు స్వస్వరూపమున కలర
సరసత యటంచు బొల్చె వసంతలక్ష్మి.

గీ. ననల బెనుగొనుతోపుల నెనయ దలచి
నెమ్మిచివురుల తేమావి కొమ్మ బట్టి
మొఱయు తుమ్మెద లందులై మ్రోయుచుండ
తమ్మిగముల నహుంగిడ దలచె నెలమి.

క॥ అవ్వేళ వేడిగాడుపు • నువ్వున నడతేర ఖరకరుండు గ్రుంగై
డవ్వులనుండియు నెండను • గ్రొవ్వున బహుపంగసంగ గూహానవిరతిన్.

క॥ పంచాగ్ని మధ్యమునన్నృప • పంచాననుడు గ్రమగు తపంబొనరింపన్
పంచమహాభూతమ్ములు సంచలితములయ్యె నంత జగములు వరుసన్.

సీ॥ వరగదా సాధ్వసనరయ చంక్రమణసం • క్రమణచక్రాంగ ప్రకారమెనసి
క్షుత్పిపాసార్థ సంక్షుభిత మానసచేత • కావన దక్షత్వ మలరవెలసి
నటనపటుత్వ సంఘటిత నటిప్రజా • లోకోత్ర వాగత లోకమరసి
పరిపక్వ విటపినిష్పత సురుజాంబవ జంబాలకుంభినీ•స్థలములరసి

గీ॥ విపులసికతల కనదు పర్యుపరిపతన • కేళికా వక్రశక్ర గోపాలశాలి
కేతకీ సుమఘుమఘుమ దూర్భాతలముల•నరసి ప్రావృట్ప్రమయలక్ష్మి మెరసినిలచె

క॥ ఆతటి ధారాధరసం • జాతంబై వ్యక్తమగుచు సరభస నిపత
ద్వ్యాతాశన పాథస్సం • పాతంబై యుండ నవనిపతి సమ్మతుడై.

క॥ వెలవకమై మఱువకమును • పిఱుతీయక మెరకచోట బీరంబునన
చ్చలికజడి విడివడినసతి • ముఱితప మొనరించె భువనములు బెగడంగన్.

సీ॥ ప్రహసంతి కాంతర పాపకోపరిసమా • చ్ఛాదనాంజలి పుటజనము సరసి
పూర్వోత్తరాధర భూరిశీతత్రవణి : స్ఫుటవచో రచనలపాలుపు [లరసి]
నవవయోవిలసన నారీ పరీరంభ • శాతిప్రసనశౌరు శాశీనరసి
కనదభిష్టేష్టక కలితసౌధాంతర • నిద్రాభిరతిజన నిచయ [మరసి]
గీ॥ లలిగ్రహాదిత్య చంద్రమండల విలాస • మడగఁ జేయుచు సకల దిశావకాశ
శితవటీ భవదుద్భూత సీతజాత • మొనయతుహిన సమయలక్ష్మి దనరుచుండె.

క॥ నిడుపలగు నమనుపులలోఁ • బడబడక తపంబొనర్చు తతి కలజగముల్
గడగడ వడంకెనిమిద • కడలన్నియు జలదరించెఁ గడిమికడంకన్.

వ॥ అట్టి సమయంబున.

గీ॥ గరుడ గంధర్వ కిన్నర ఖచరవరులు
సిద్ధ సాధ్యులు భువన ప్రసిద్ధ మతులు
కమల సంభవ దర్శనోత్కంఠులగుచు
నొక్క మొగివచ్చిరయ్యెడనుక్కు దక్క.

చ॥ నిలచి, విరించిగాంచి, కరుణించు మటంచు నుతించి, దేవ; నే
డిలవగ కొంత వింతగలదించుక నానుడులాల కించుమీ
నలయు ధరాంత రాళల మవారిత ఘోరత చేత నేలువా
డలయక నొక్క ఘోరతప మద్భుత వృత్తిగఁ జేసె జేసినన్.

క॥ బెడిదమగు తపమునా తం । డడగక గ్రైకొనఁగ జగములు దధులు గిరులున్
జడను వడె వరమునకుమీ । కొడబడమింజేసి నైగ మోక్షవిచారా.

చ॥ అనవిని నల్వ యిట్లను మదాత్మజులార వినుండు నేడుమీ
మనములఁదోచినట్టులను మానక నిత్తు వరంబు మీరువే
చనుఁడను మానమేమిక ననంబర మొప్పగవారు ప్రొక్కుచున్
మునుపటి చోటికేగి మిను ముట్టిన సమ్మతి తోవ సింపగన్.

వ॥ అతండు తన యంశంబున॥ బుట్టుట నెఱింగియు నద్ధైర్యంబు గనం దలంచి.

సీ॥ అంభోజభవుడంత రంభోర్వసీమేన • కాప్సరో వనితల నఘనను దలంచు
తలపున వచ్చినారలు ప్రణమిల్లుచు • దేవ, సౌగ యానవి గెల్పుఁడవిన

మీరలు నామేక మీరని వారని • తలఁచితి నిపుడు నాతలపు దెలయు
డిలలోన ఘనబాహు బలయుగ వెలుగొందు • ఘనసత్వ నిధియైనజనవిభుంకు
గీ॥ విపుల తపమాచరింపఁగ చపలభావ • మొంది సంక్రందనాదులు కొందలపడి
తెలియఁజెప్పిరి మీరలాధిప తోడ • గూడుకొన పొందు లెందు పూబోడులార

క॥ అని నలువ పలుక పొలతుక । లనియతి యోగ మునఁదాప సాగ్రే పరమా
ననియుతి బగపూనెనితం • డనియతి వినతులను జేసి యాతనిదె సకుఁ.

వ॥ చెనుదెంచిన నతడు తన తపోబలంబున నయుచరుఁ నకృతదన్యులకు
స్వరూపం బెఱుఁగ కుండని యతుండై యుండెను.

సీ॥ మృదులపాదాబ్జముల్ మించు పల్లవముల • కోమలారుణత పెన్గొముదప
సరసోరుకదలి కాన్త్యంభంబు లిభరాజ • హస్తావలే పంబు లడఁగజేయ
సింహాసంహాన నాఖ్య సింహానుష్యంబులా • కాశస్థలికి నవకాశ మొసఁగ
సిరిగలగుచిక చ శ్రీ నలంబులు మించి • శైలంబులకు గర్వ శతఁదలంప
గీ॥ ముద్దు బలుకుల చిలుకల మూలగొత్త
మోముడమ్ములు చందురు సాము జేయ
చదల దెసలను వెలుగులు సండ డింప
వచ్చి రచ్చటి కచ్చర సచ్చకీంట్లు.

క॥ గరుడోరగ గంధర్వ • ముకకిన్నర సిద్ధ సాధ్యమంజుల వానుల్
కరతాళ గతులొనరుచ్చుచు • మురయుచు నిపనించి రపుడు మునివరు నెదుటన్.

క॥ శతధృత్యను మతి మధురుతు • గంతులిడగతి దోచఁదత్త నాచిత్యగతా
గత సాలాయ తలీలా • గతిశీలాపతగ భీతి సాధి చెలంగన్॥

సీ॥ ఒకచోట మార్దంగి కోత్తంస కోద్ధత • మంగళాభంగ మృదంగ నినద
మొకచెంతపాణవి కోదగ్ర కృతతత • నప్తప్ర దీప్త తాళాప్త రవము
నొక దక్కి వైణవికోత్కంఠ కంఠ సం • కలితవేణు వినోద విలసనంబు
నొకవంక గాయక ప్రకటిత గ్రామత్ర • యోదార వీణాని నాదభేద
గీ॥ మమర సమర నధూమణుల్ విమల నృత్త
గీతవాదంబు లొక రీతి మోత గాఁగ
నిలువ నపుడు పలంబన స్వప్నపు గవల
కనికిఁ గన్గని వేలుపులు విడలంత

క॥ సకలావయ వాలంకృతి । నికర ప్రభ తేజరిల్ల నీరజ రశనా
యకములను సమస్త్రచక । చ్చకి తనయనలతనిఁ జేరఁజని ప్రియ మెసఁగన్

గీ॥ తుఱుమునటి యింప, సరు లులు తుల్లదూఁగ
పీనకుచ భారమున కౌను పిరికి పడఁగ
నడక తడబడనొయ్యార మడరనొక్క
చెలియమునిమ్రోల నిల్చి నేర్పలరఁబల్కె.

చ॥ తొలినునసిగ్గు మచ్చికలతో బహుమానము చేసి యిట్లు తో
య్యలిసలయింప మంచిదగునా, తగునా తెగువైన సేతలన్
జేఁమరి వౌదువైన వినుసారస మార్గణ మార్గణార్తికిన్
గలఁగినెలంత చింతిలుటగా దది నీకహితంబగుంజుమీ.

వ॥ అని నెచ్చెలింజూచి.

సీ. కలికిరో యీతని కౌంగిలి లేకున్న • యీ కుచ గౌరవంబెన్న నేల?
ముదితరో యీతఁడు ముద్దాడకుండిన • నీమోవి సుచిరత్వ మెన్న నేల?
బోటిరో యీతని కూటంబు లేకున్న • యీ మేని యన్వాసం బెంచనేల?
భామరో యీతని పజలేకుండిన • నీజన్మసాఫల్య మెన్న నేల?
గీ॥ యితని కరుణారసము గల్గు టెక్కువరయ
నితనితో స్నేహ మలరిన యదియ మేలు
నితనితో సౌఖ్య మొనరిన నింతజాలు
నితని బోలిన వారు లేరిందువదన.

చ॥ కుఱులు దలంప, నింపులగు కుంతలముల్ నటియింప వేడ్కచే
సఱుతినురంబునన్ సరములల్లన నాఁడఁగ జేసుచుక్కబో
ట్ల అచమటంబొలంగ మెఱుకారు తళుక్కను ముత్తియింపు నుం
గరవెలయంగ సంగజుని కార్యములో నితనిం జయించెదన్.

క॥ రత్నానికరమనురక్తిను । రమ్మను రమ్మనను జేర్చి రాజసములపీ
డ్యమ్మౌలమి జేయుచును వే । గమ్మనన మ్మను జవిభుని గదియుచుఁ బలుకున్॥

చ॥ వదనమువాడ, మేనసర, వాతెఱ యెండగ, కెంపుగన్నులన్
నిదురదొలంగ మోహమును నీరధిలోన మునింగి లేచియు

మన్మదవతిమూర్ఛఁ జెందనను మానము సేయక పాయకుండు మో
మదనసమాన నీకుఁగలమచ్చిక నెచ్చెలినై వచించెదన్.

క॥ అని మునిమనమదరఁగ శే, యనను వుచింతించియొక్క హావనతిం గ్రొ
న్ననసూలు కొల్ప నల్పమ, తినిపని వినియెదనటంచుఁ దేకువఁ బలికెన్

ఉ॥ భామరో! యీమహీపతి, కృపామతి, యీరతికేళిపాళుల
న్నేమము మీర జేరితన నేరుపులొరులపుంగలంచనీ
వేసునదానవైన వినుమీ ముని కాముని బారిదారిన్
నీమది సంతసించెదవు నీరజలోచన మాటలేటికిన్.

సీ॥ ఆలాపములజాల మలరించి కొందఱి
కొందఱిలోచనాస్వాదనముల
నాటపాటలమది నలరించి కొందఱి
కొందఱి నవయువా నందనంబులను
నభినయ క్రమముల హత్తించి కొందఱి
కొందఱి కందర్ప కూటములను
నాచారముల జాల మలరించి కొందఱి
కొందఱి చూపుల డిందు పరచి
గీ॥ సరస భావంబులను మంచి చవులతావి
మోవి విరుపులచే సాము మోము జూపు
వైపుల సమస్తమునుల సవర పరచెద
నితని మాత్రము తరముగా దిందువదన.

వ॥ అని యతనింజూచి.

చ॥ కులుకు మెఱుంగు బొంగరపు గుబ్బలురొమ్మున గ్రుమ్మి యిమ్ముగా
నలపుల తేనె జాలువల వాతెఱనీ తెరగంటనానుమ
య్యలరుల విటి దంటపనులందు లనందముగాఁగ పొందుమో
చెలువుఁడ ప్రేమజేయు మెడసేయకు మీగురు నానసేనికన్.

చ॥ కనికరముంచి మించి, బిగికౌగిటనుంచి, మరుల్ దలంచనా
నెనరు వచించి. మంచిదని నెమ్మదినెంచి, కళల్ గరంచి, క్రొ
న్నలు విలుకానివంచి, కరుణన్ నమగాంచి కలంచి గారవిం
చిన చెలికాడ నీయెడలఁ జిక్కితి నొక్కితి నీకు దక్కితిన్.

చ॥ వెలయఁగ నంతకంత బలు వేలుపుచాలుపు వాద్యముల్ ఝళ
ఝళరవలంది నందియుల సంబరమంబర వాసులీసునన్
జలజల పూలవానల వెసన్ గురియించిన వేళ చప్పుడుల్
కలయఁగ నొక్క మ్రోతి యిజగద్బధిరత్వము సేయ నామెడన్.

క॥ అదరక బిగివదలక కను • చెదరక బెదరకను రాజ శేఖరుఁ డుండెన్
గుఱుదుగ నూలుకొలుపున • మ్మదితో డన్ మదనమదను మహిమదలిర్పత

గీ॥ విమల తాజ్ఞాత మూలత్వ వినుతమూర్తి, సుస్థిరావర్ణ విఖ్యాతశోభి నగుచున్
రవిశాఖాంచితంబయి రహిదలిర్చు • స్థాణువిగ్రహ మనమించె జనవిభుండు.

గీ॥ అతను భావంబు మానియు నతనుభావ • మానునాతని భావమ్ము నతఁడు దెలిసి
వేలుపుల చెలులంతట • వినగిచనిరి నిజమునాడేలు వేలిక నెలవునకును

వ. చని తద్విధంబంతయుఁ దెలియంజెప్పిన వన్నలు వచనుదెంచి.

సీ, అసఘాత్మ; వినుము నన్మునినాథు వలె నీవు
ఘోరా టవులయందు కుందనేల
నీవు కోరిన వరం బీవచ్చితి నటన్న
హర్షించి యతఁడు సాష్టాంగ మెఱఁగి
వినుతించి దేవ నా విభవంబునకుఁ దగు
సంతతి వరమిమ్ము జలజ జన్మ
యివ్విధ వేఁగి యా పచ్చ పచ్చడముతో
వెలయు వేలుపు తోడ చెలిమి జేసి
గీ. కలిమిచేడియ దంటగా నలర జేయు • దలతు నొకపుత్రిగా వలె నిలదలిర్పన్
యనిన నటువలె నగుగాక యనుచుఁ బలికి బ్రహ్మనిజధామమున కేగె బస్తుతింప.

వ॥ తదనంతరంబు నొక్క కన్యాలలామంబు జాంబవంతున కుదయించ జాంబవతి
యని పేరిడి పోషించుచుండె.

సీ॥ శైవాత్పకోత్పల చంపక నవకుంద • వదనాక్షి నాసికా రదనసహిత
బింబికా ఫలకంబు బిసకాండ పల్లవా పరసోష్ఠగళ బాహు కరసమేత
శైలశైవాలపుష్కరసికతామయ • స్తనరోమ ఘననాభి జఘనయుక్త
కలితరం భాగర్భ కామాళిసారస; హర్యంకజాను జంఘాంఘ్రిలసత

గీ॥ ఘనఘనాఘన సౌవర్ణ గంధకరటి • కబరికా ఘార విగ్రహా గమనఘటిత
సమ్యగర్ధేందుకా ముది సారసాంచి • తావికప్మిత భాషణాయత్తయయ్యె.

గీ॥ తిఱుగుటయు మీాటువడుటయు తెగుటయును నె
ఱంగకుండిన సకియయు • రోజములకు
నవతులగు చక్రకిందుక • సరస కుసుమ
గుచ్ఛములు నాడునాటికిఁ • గొమరు మిగిలి.

వ॥ మఱియు జాంబవతి ఛందోవృత్త శేషంబన భ్రాజమానతనుమధ్యయైన ఛత్ర
వీథి యనగణనీయ హస్తశ్రవణయై సత్కవి ప్రబంధంబన నలంకార గ్రథిత
యై రవిప్రభయున లోకప్రకాశ కారిణియై సుమేరుగిరియన సునితంబయై తా
రాదేవి యన గురుకళత్రయై శతకోటి మూర్తియన జిష్టిముష్టి గ్రాహ్యోదర
యై దిగ్గజకరేణువన సుదంతయై దేవనదియన తమాల పత్రప్రసాదితయైయొ
ప్పియుండె.

సీ॥ అవని సత్రాజిత్తుఁడను నొక్కరుండు • సజ్జనభక్తియుక్తి భాస్కరునిఁగూర్చి
తపమాచరింపఁ దత్తపమున కలరిసూ • ర్యుఁడు శమంతకమణి నొసఁగనతఁడు
తన్మణిధరియించి ద్వారకకే తేరఁ • గని తత్పురిప్రజల్ వనజనయను
కెఱిగింప నద్దేవుఁ డెఱిఁగి యూరకయుండె • నంతసత్రాజిత్తుఁ డట్టిమణిని.

గీ॥ స్థిరసపర్యను సుప్రస్థితము సేయ • నదియు నెనమిది బారువులగు సువర్ణ
చయముఁ గల్పించుచుండునా సరసిజాక్షుఁ • డడుగఁ బంపిననీకుండె నట్టియెడను

వ॥ అని యివ్విధంబున సూతుండు శౌనకాదులకుం జెప్పిన.

శా॥ ప్రత్యగ్రూప విహారహార ధరధర్మ ధ్వంసిదోర్వ్రజ
శాత్యంతోత్సుక గోత్రగోత్రధవ ధైర్యప్రాభవోపేత సం
భృత్యప్రాయసముద్రముద్రవణ గంభీరానన నాదాంతన
ద్గత్యాధార విచారచారణ మరుద్గంధర్వ గేయూంంనా.

క॥ సరయూపరిసరయాపవి • సరయూధచ్ఛత్రశతాశ్వ నవనా లోకాం
బరఖేలన సురపాలన • కరపాలద హృతవిపక్షకంజదళాక్షా.

పృథ్వీవృత్తం॥ చరాచర జగల్లగజ్జయనినాద సాహ్లాదనా
పరాపరపావనాన హృత్ప్రకర మోదనా
ఖరాసుర శిరోధర క్రకచవేదనా సాదనా
పరిస్ఫుర దరిస్థిరావరణ భేదనోత్పాదనా,

గద్య

ఇది శ్రీమద్రామ చంద్ర సాంద్ర కరుణా కటాక్ష వీక్షణా ప్రసాద
ప్రాప్తోభయ భాషా విశేష కవిత్వ తత్వ నిర్మాణ కార్మణ
చాతుర్య ధుర్యపరాశర గోత్ర పాత్ర రామాకలింగ
నార్య పుత్ర లక్ష్మీపతి కవి ప్రణీతంబైన
కృష్ణవిలాసంబను మహా ప్రబం
ధంబు నందు ద్వితీయో
ల్లాసము



శ్రీరస్తు

కృష్ణవిలాసము

చతుర్థోల్లాసము

క॥ శ్రీతరుణీ నయనోత్పల • సీతాంశూ, ఘన మునీంద్ర చిత్తాంబురుహా
ద్యోతకరారుణ సకల ధ • రాతల పతి రామనృపపుర శ్రీరామా॥

వ॥ అవధరింపుము శౌనకాది మునీంద్రులకు సూతుండిట్లని చెప్పందొడంగె నివ్వి
ధంబున సత్రాజిత్తుండు సుఖంబున నుండునెడ నొక్క నాఁడు॥

క॥ తదనుజుండైన ప్రసేనుఁడు • మదమున నామణినికంఠమునఁదాల్చిదు రా
సదవన్య మృగములను జం • పెదనని వనికేగ జడల మెకమెదుట వడిన్॥

గీ॥ వాని వధియించి తన్మణింబూని చనఁగ
జాంబవంతుండు తత్సింహ జనము నడఁచి
మణిని హరించి తన కూతురైన జాంబ
వతిఁ గందుకముగఁ జేసెఁ గుతుక మలర॥

వ॥ తదనంతరంబ

గీ॥ మణిధరించి ప్రసేనుఁడు మృగలికేనడవి • కేగి రాఁడాయె మణికినై యెగ్గుజేసి
వాని హింసించెఁ గృష్ణుండు గానిచో నంతంకు రాఁడాయె హరినిందితుండు భువిని॥

క॥ అనినిందించిన కృష్ణుఁడు • వినితన ప్రజలెల్లఁడాసి వెనువెంటన్ రా
వనిఁజొచ్చి ప్రసేనుని • హననము మణిఁగొనుచు సింహ మట్టుగుఁటకడిమిన్

గీ॥ జాంబవంతుండు తత్సింహ సంహారణము • చేసి తన్మణి తనకూతు చేతికిచ్చె
గందుకముగాఁగ నని మదిఁగని సరోజ • లోచనుఁడు జాంబవద్గుహాలోనఁజొచ్చె॥

క॥ ధాత్రీహిత చిత్రీకృత • పాత్రీకృత నైజమోహన జాంబవతీ
పుత్రికి మణిపుత్రికి సుచ • రిత్రికిఁ గందుకముగాఁగఁ బ్రియమొసఁగంగన్॥

క॥ తనదుమణి నపహరించఁగ • వనజాక్షుఁడు తనను పాద వనరుహములమె
ల్లన నిముచుచని నగని త • ద్వనితా రత్నంబు దాది వడకుచు వడిఁగన్॥

గీ॥ ఆర్తనాదంబొనర్చిన యంతలోన • జాంబవంతుండు చనుదెంచి సకలభువన
భవనతుండగు ముకుంద ప్రభావమాత్మ • నరయకను ప్రాకృతుండని యడరఁ గినిసి.

శా॥ గంభీరధ్వని తద్గుహాంతర నిరాఘాట ప్రతిధ్వానమై
గుంభింపంజటు లాట్టహాసకరుఁడై ఘూర్ణాక్షుఁడై యుద్ధసం
రంభారంభ విజృంభమాణ భయదాకారంబునం బొంగి, యు
య్యంభోజాక్షుని మీఁదనేసె వడి నిర్ఘాతాభ శస్త్రంబులన్॥

క॥ ఆయస్త్రంబులను జగ • న్నాయకుఁడగు కృష్ణుఁడపుడనాహతశస్త్రీ
న్యారద్ధారాయుధముల • వేయు దెరంగులను విరుగ వ్రేసెన్ గడిమిన్॥

క॥ బెడిదంబగు నడిదమ్మున • వడిగలతనువులను గిరులఁ బలవదుపలముల్
వడివడి రువ్వఁగ శ్రీహరి • వడిబడఁ జనుదెంచువాని పరుసన్ మునిమెన్॥

క॥ చటులగదాదండముఁగొని • పటపట నంతములనెల్లఁ బీచఁ బుచ్చుచును
త్కటవృత్తిఁ గదియు నఘుటన • ఘటనాసామర్థ్యయుక్తి కంసారి వడిన్॥

క॥ తృణమాత్రమిమ్మహా భుజ • రణము గనుంగొందునని విరాజత్సవచే
గణనీయము చేయుచుఁ బల • కణమునకై పోరు శ్యేనఖగంబుల భంగిన్॥

వ॥ అదిమొదలిడనిన సింహగతి, వ్యాఘ్రగతి, మహిషగతి. జంబుకగతి, కుర్కుట
గతి, మార్జాలగతి, హరిణగతి, చటకగతి, తాండవగతి మొదలగు ద్వాదశ
గతుల నెరపుచు భ్రాంతంబు ఆవృతంబు నావిద్ధంబు ఆహితంబు విభ్ర
మణంబు, మానిమంబు నిర్గతాస్యాసంబు చిత్రకంబు భిన్నంబు సవ్యానువృత్త
జానుమృష్టంబు ప్లవంబు లంబనంబు సవ్య బాహువు వినీత బాహువు సవ్యో,

త్రమంబు సవ్యకరంబు తుంగ బాహువు నా పృష్ఠ ప్రహారంబు వేల్లితంబు స్వస్తికంబు మొదలగు ద్వాత్రింశ త్ప్రచారంబులు గరంపుచు॥

క॥ తనగనచే జాంబవమురు • ఘనగద దనియంగ జేయఁ గ్రౌర్యంబున ము
ష్టినిఘాతములకుఁ బోరగ • గని శ్రీకృష్ణుండు మదినిఁ గౌతుక మొనఁగన్॥

శా॥ అష్టాహర్నిశ లొక్క చక్కగను బాహాబాహివజ్రోల్లస
న్ముష్టాముష్టి సఖానఖాందోడరుచో మోహింపుచుండన్ నిజా
కృష్టాశేష విశేష సత్వయుతుఁడై శ్రీకృష్ణుఁడా జాంబవ
చ్ఛిష్టాంగంబు విశీర్ణ సత్వ నియతిన్ జేయన్ నికృష్టాత్ముఁడై॥

క॥ ఈతఁడు వైకుంఠాంశా • న్వితశ్రీకృష్ణ దేవుఁడే గాకున్నన్
నాతోఁ బోరఁ దరంబా • భూతలమునఁ బుట్టినట్టి పురుషులు కడిమిన్॥

వ॥ అని విచారించు నెడ శ్రీరాముఁడు ప్రత్యక్షమైన ఆనందము నొంది భయ భక్తి సంభ్రమంబులు తన మనమున పేరిములు వారనిటుల తట ఘటితాంజలి పుటంబు దనరి నిట్లనియె

క॥ సకలాజాండములు భయా • నకభవదాననమునన్ శరణకనికరమ్ములై
ప్రకట స్థితిఁ జెందెదునే • వికనీ సాయుండనైతి నిద్ధ చరిత్రా॥

క॥ వినయ వివేక విహీనను • దనరిన నేనెంత వాఁడ తావక మహిమన్
వినుతింప నజహరాదులకై • ననుత కెక్కంబౌనె యో సనాతన పురుషా॥

క॥ జగదు దయావన నాశ • స్థగిత గుణుడవ గుణుఁడవు ప్రధాన పురుషయో
నిగమాంతవినుత వైభవ • అగణిత గుణగణుఁడవగు శ్రీ యదుపతీ కృష్ణా॥

వ॥ స్వామి స్వాభిమత స్వసంకల్పానుకూల్య పరమపదస్థ భోగ భోగోప కరణ స్వరూప నిఖిలహేయ ప్రత్యనీక కల్యాణైక తాన స్వేతర సమస్త వస్తువిలక్షణానంత జ్ఞానానందైక స్వరూప స్వాభావికాన వధికాతిశయ జ్ఞాన బలైశ్వర్య వీర్య శక్తి తేజోవిరాజమాన పంచోపనిషన్మయా ప్రాకృత దివ్య మంగళ విగ్రహ చిత్యాద్భుత నిత్య నిరవద్య నిరతిశయోజ్జ్వల సౌందర్య సౌగంధ్య సౌకుమార్య సౌశీల్య లావణ్య యవ్వనాద్యనంత కల్యాణ పరిపూర్ణ నిఖిల జగదుదయ విభవ లయలీల పరబ్రహ్మ పురుషోత్తమ నారాయణాది శబ్ద వాచ్య శ్రీరామచంద్ర శ్రీకృష్ణ జయజయ॥

హరి తానువచ్చిన కారణమును జాంబవంతునకు దెలుపుట

గీ॥ అనినుతించిన శ్రీకృష్ణుఁడనియె జాంబ
వంతగుణవంత ధీమంత వసుధనొకరుఁ
డవిదితుఁడు నన్ను నిందింప నది నిమిత్త
మిపుడు నీ గుహఁజొచ్చి నిన్నిచ్చటఁ గంటి

క॥ ఘనుఁడవు నీవీమణి ని • చ్చిన గొని చనియెద వినీతి శీలుండగునా
యనఘుఁడు మణితో గూడఁ • తనయామణి జాంబవతినిఁ దడయకొసంగెన్॥

గీ॥ ఇచ్చిపుచ్చుకొని తన రాక కెదురుచూచి • మరలిద్వారక కేగిన మనుజులెల్ల
సంతసిల్లంగ తన్మణి జాంబవంతుల • తోడగూడుకవచ్చె యదుప్రవరుండు

గీ॥ భవ్యగుణరాజి శ్రీ జాంబవతి పరిగ్ర • హించి తత్పురజనము హర్షించిమించ
రుక్మిణీ జాంబవతి వరారోహలనుము • దంబొనర్చుచు నొకసమయంబునందు॥

సీ॥ తామరసాక్షుఁడ త్తఱిని సత్రాజిత్తు
రావింప నత్యధికభవవిభవ
మాద్యంతము వచించి యమ్మణినొసఁగి పీ
డ్కొల్పిన నాతండు కుతుకమెసఁగ
జనిన లజ్జావాప్తి సంతాపము వహించి
యాత్మలో నప్పుడుమాత్మఁగృష్ణు
నిందించితినినేవినీతుండ గానని
తనుదాని భీతిల్లి తరళనయన
గీ॥ మైనతన పుత్రి సత్యభామాభిధాన
కాంతనరుణప్రసాదాత్త కాంతహాణిని
కానుకలుగానొసంగెడఁ గాకననుచు
వనజనయనున కర్పించి వినయముులర॥

గీ॥ ఇవ్విధంబున నొసఁగిన యిందువంశ • జుండు శ్రీ సత్యభామా ప్రియుండునగుచు
మణిగ్రహింపక సతినికిమరలనిచ్చె • సదయుఁడయి విలసిల్లు నాయదు విభుండు॥

సీ॥ చక్రాంగములసటిఁనుసాటిరాదనిపించు • నుబ్బుసిబ్బెపు గబ్బిగుబ్బలలర
నిండుచందురుడాల నిందజేయుగఁ జాలు • మదనసుస్మితమైన వదనములర

హారనీలరత్నములరంగు నిరసించగ గడంగు • కుటిలాలకంబులు కొమరు మిగుల
మరుబాణముల పెంపు యరి పెంపు మరిపింపు•నిడువాలుకన్నులు కడిమి మెరయ॥

గీ॥ సోనలగు తేనెసోనల జాలు జూపజాలు
ములకనవ్వులు కొను తావిమోవిదనర
పొగజిగినిమీరు సూగారు పొలుపు జెంద
వెలయునా సత్యభామ చెన్నలరియుండె॥

ఉ॥ భంబుగ దేనఖంబుకలభంబు గదెగతితీరు రత్నకుం
భంబుగ దేయురోజము,నభంబుగ దేనను కౌను, శాతకుం
భంబుగ దే నుమూర్తి, కరభంబుగ.దే మృదులోరు,వాకుసుం
భంబుగ దేరదచ్ఛము,భంబు గదే కచమెన్న బోటికిన్॥

వ॥ అని వినుతింపదగిన సత్యభామను పరిణయించి

క॥ అంతనొకనాడు హరినిజ • కాంతలతో గలసి వెలసి కామకళాసి
ద్ధాంతరసాంతరకాంత ని • శాంతయునగు సత్యకాంత చనువున గలసెన్॥

సీ॥ నెలమేలు జిగిగేలు కొలుపు నెమ్మోముపై • మిసిమి కస్తురి బొట్టు పొసగజేసి
నిద్దంపుటద్దంపు ముద్దుచక్కులచక్కి • లలిమించుమణి కుండలములనుంచి
తేటదాటుల నీటుగీటు కురుల్ శిరం • బున కనన్న కుటుంబు పొందుపరచి
కరమొప్పుదరముతో దరమైన యాణిముత్తెపు • గలయునచ్చపు సిరిగంధమలది

గీ॥ సిడుద చేతుల పచ్చల కడియములును • పరపుటమ్ముని మొత్తెంపువిరిసరములు
నడుగుదమ్ములనందియ లడరజేసి • వెలసె నలశౌరి కంసారి ఖలవిదారి.

చ॥ వికవిక నవ్వులన్ సకల విభ్రమముల్ తులికింపగా జక
చ్చకిత సువర్ణవర్ణముల సారెనొయారము మీర నాచొకా
చికిల కళాచికల్ దొడగి చేలము చక్కనమర్చుచున్ శర
ద్వికచపయోజనేత్రుడు సతీవసతింగను కూర్మితో జనున్.

హరి సత్యభామ గృహంబునకు వచ్చుట

సీ॥ ధరణిసత్యంవద ధర్మంచరేతి వా • క్స్మృతి పక్షపతివద పరభృతంబు
కణశోర్ధ్వ సంజాత మణుమాత్ర మపినర • స్సాధయేది శివదచ్చారికంబు
స్థిరమాచరేత్సుర తిరహస్య సిద్ధాంత • పంచక మితిల సద్వ్యర్థిణంబు
కృతసర్వ ధర్మాన్ పరిత్యజ్య మామేక • మితి కపోతికాన్న రీతపదము

గీ॥ విలస మరుభర విగళిత ఫలసుమధురము • మధుచరద లికుల కలర వనిచయముదిత
శుకవికస్వర సుస్వర సురుచిరంబు • నైనయానసత్య భామగృహాంగణంబు.

క॥ కనక మణీమయ కుడ్యము • లనయము లెనుగొన్న వేదికాంచల తలమున్
గనుగొనుచుం జనుమనుచున్ • జనుమనుచుండంగ శౌరిజని ఁ గనియెన్.

క॥ ముఖసీమమున దరియఁజని తోలు • కతికతి మొగపొరపు గరపుగలిని సుదతి నె
చ్చెలికఁ గని బిత్తరిలోక • నత్తతి సుత్తరమిచ్చెఁ జతురతర వైఖంగన్
లలనామద కలనాగవి • పళినాల నయాన మరుడదర వేసిళరం
బుల నామరువుల నామసు • కలసున నొక్కింత ప్రొద్దు గడుపుని మనుచున్.

ఉ॥ తాను సత్యభామయుని తాంత సమంచిత పంచ మస్వరా
నూనవ నప్రియాగతి వినోదన సాదర మేదురాళిసం
ధానవిధాన మూలఫలదానెళి ధూపన నప్రభేదచై
త్రాన నన క్రమోపవస మారసి యాంసిసుల్ ముదంబునన్.

సీ॥ మేలైన తళుకుల జాళువాకంబముల్ • గనవంగదాల జటంతులఁదనర
నిండువెన్నెల గాయు వెండి దూలంబులు • గరిగె పచ్చల చట్టమరివులర
పాలుపొంది బలువైన పోతురాల్ గోడలు • కెంపుల పట్టెల సొంపుజూప
జగడాలు గలమి న్తపగడాల చౌకట్లు • నెలరాల తలుపులు కలిమివెలయ

గీ॥ నగరుకుంకుమ సంకుమదాది శస్త • వస్తువులు గుమగుమ యని వలపుదెలుప
పాలుచు పూదోపులోపలఁ జెలగుచున్న • మేడఁగనుగొనికృష్ణు డుమెలతకనిమె

క॥ నవలామరు కయ్యమునం • నవలాలన సుమరవాయునా వఃపులనా
ననలాలసుఁడ క్రీడా। నవలాలిత పొధమిదియసన్ వినయమునన్.

వ॥ అని బహుప్రకారంబుల మారపీకారంబు లందవిలి.

సీ॥ జలజలం దొరగెడు వలపు పుప్పొడిగల్లు
మంజులతా కుంజ పుంజములను
మిసిమి యచ్చపుతెలి యిసుకదర్ల మెఱంగు
సరస మధూదక ఝరములందుఁ
బలు తెరంగుల రంగులలరు బంగరుచర్ల
రమణీయ కృత్రిమ శైలములయందు
లలియిడ తాళించు చలినీట నేర్పైన
సారవిస్తార కాసారములను
గీ॥ తావులకుఁ దావులగు తీవె మావులందు
పొదలుచున్నట్టి పొగడపూ బొదల లోన
సరసగతులను కృష్ణుండు సత్యభామ
మరుని బవరంబు నంబ్రొద్దు జరిపిరెలమి.

సీ॥ లేమావి తావుల వేమారు దిరుగుచు
చెలువుచే వెలయు కోవెల లనంగ
పొలుపొందు మేడలోపల మెలంగుచు రూప
కమనీయ పారావతము లనంగ
నొరపైన కొలనుల దరుల దిరుగుచు
నంచుచే మించు రాయంచలనఁగ
యొప్పైన తోపుల లోపల గలయుచు
తోరంపు టేనుగ దోయి యనఁగ
గీ॥ గులగరింపుల చుంబనంబులను వెంబ
డించి తారుటచే నలయించు వైపు
లను విలాసపు భేదంబు లనువుపడగ
నెడతెగని రతులను కడునడక దనరి.

కం॥ మలయుచు జలజాసనతోఁ గలయుచు కలకంఠకంఠ గానము వినుచున్
వలరాయుని వలనెఁ దగు నలరాయిడిఁ గూరి వెడలె నచ్యుతుఁడంతన్.

గీ॥ చెలువు దొరయంగ నంగజు డెలమి మెరయ
చిలువ దొరపాన్పు దొరతొలి నెలవుజేరె
వెలుగు గద్దియ నొద్దికయ్యలరియుండి
సంతసంతుండు శాంతత సనురెనంత.

గీ॥ చెలఁగి యాపంచమావస్థితుల నడంచి
తరుచు జడజాతములకెల్ల సిగ్గొసంగి
జగములకుఁ దాపమొనరించి నెగిడినట్టి
యినుఁడు విషనిధి బఁడకుండు బెల్లుఁలప.

గీ॥ తగుజగంబెల్ల నాతపత్త్రగాయ్యె
శీతలస్థితిఁ బొందంగ జేయువలయు
ననుచు దినలక్ష్మి సూర్యుఁడన్ గినక కలశ
మును చరము వార్ధిలోముంచె ననఁదలిర్చె.

। కలయ నలంది చందిరపుకాంతుల నింతగుసంబరాంచలో
జ్వలితపయోధరంబులపొసంగఁ బరాశను జేరి రక్తుఁడై
యలకరపాళి నూడిముఖ మంతయుఁ జుంబన మొప్పఁజేయుచున్
మలయుచు రాగసాగర నిమగ్నత నొందెవినుండు వెండియున్.

॥ అరసి కనుంగొనంగ శశిలాంగుఁడు తాపకరుండు సంకుచో
త్కరుఁడు విపాండురుక్తనుఁ డితండినుఁడాయని నిశ్చయింగి తాం
బరునిగఁజేసి క్రోఁచె బహుభంగు లరశ్మలొసంగు రాజుతా
మురయును వారుణీదిశసముస్నతి విష్ణుపదాలయంబునన్.

సీ॥ సరసరో వరమబ్జదురు సితద్వాపకిర
విలులిత కనకార విందిమునఁగ
సాయంస మయది ద్రుతసౌసభ శ్రీకన
త్కగగళద్వంధూళి కందుకిమున
చరమది గ్రాతునజయశీల నాగాయ
నాగంధోద్ధత సహస్రారమునఁగ
నస్త్రాద్రి మస్తకన్యస్త శుంభచ్ఛాత
కుంభశుభారంభ కుంభమనఁగ

గీ॥ పటుతిట జటాల సాలసంపద్విలోకి
నాంబబింబిత నిజకనాడంబరపర
హరిసమూహుణ దూతు క్ర్రతాతుపతన
చతుర హర్యశ్వుఁడన జగిచ్చాత్యుఁడలర.

గీ॥ అలగురుక్షేత్ర రాగాంధుఁడనుచువచ్చె
నొక కళావంతుఁడనుచు ద్విజోక్తు లెసఁగ
నినవసతులనినద్యుతి వనజ వదన
లనల ముఖమున కలుషంబు లడచి రఘను.

సీ॥ చరమాద్రి పరిసరావి రళప్రవాళజ
పుంజీభవత్కాంతి పుంజమనఁగ
వనధి తీరోద్భూత వాత సంతాహతి
స్థలనలీన పరాగ జాలమనఁగ
వేలాద్రి సాన్వయ గోళాక లావిల
వితత స్ఫులింగ దీధితియనంగ
రాజాను మతసింధు రాజమస్తకకన
న్మకుటరత్న ప్రభాప్రకర మనఁగ

గీ॥ పటుహరిద్ధయ హయఖుర పుటతట ప్ర
మథిత శిథిల కనకపృథు ..... వ
గైరికర జోధరంబన సారితరజ
వాంబరంబున సాంధ్య రాగంబుమించె.

వ॥ తదనంతరంబున.

సీ॥ ఆనీల నీరదాయన వర్షితోజ్జ్వల
త్కజ్జల ధారాప్రకార మనఁగ
వరుణాల యాజిర విరచితా సితచేల [మనఁగ]
మహితమంటప రుక్సమాజ
సమయ రక్షోధృత సంహార నాలిప్త
దీప్త మృగమద దీధితి యనంగ
తాండవారభటి కోద్దండ చండీశమే
చకగళ గరళ భాచయ మనంగ

గీ॥ దుర్నివార హవవహానాస హధూయమాన
మానసానేక కోక సంతానతాప
జాతనేక ప్రధూమ సంఘాత మనఁగ
నతిసమాన సమమైతమ స్తతిఁదలిర్చె.

చ॥ జలజ ముఖంబు లింపడఁగ జక్రకుచంబులమీఁద పత్రికో
త్కలికలు జార యుగ్మనుర కంబులు వీడ కచా విలాసమిం
పొలయఁగ మించు టాకుల వయోవిభవంబులులేక పద్మినుల్
వెలయుని నావలోకనము వేసురు నేసురకుండి రాత్మలో.

క॥ ఆయెడకులటలు చీకురు • వాయంగ బోగడంగఁ ద్రోవఁబట్టుచు ఖద్యో
తాయాత గుచాలు దివియలు • గాయ గశిత గుమ కులగఁ గౌతుకమలరెఁ.

చ॥ మురయుగ రాజుపెన్మొగిలి పువ్వుల పుష్పొడిగుప్ప గుప్పునన్
బరువడి నేటుగా దిరి పాటున నేటుల్వ్వయ నాయెడన్
తురుముత మించలింపవగలో కుప్పమాన్యులఁజేసి యామినుల్
దరహాసనంబొనర్చిన విధంబమరెన్ నగభేదికక్కులన్.

సీ॥ జలధరాధ్వత మాలసాలజాల ప్రసూ
నాంచత్కుసుమ సమూహంబనంగ
రవిమార్గతలమేచకవితాన సీరంధ్ర
ఖచిత ముక్తాఫల నిచయమనఁగ
నరకశాదుండంట గరచ మందరమున
మేనురంబుగఁదోచు పూదెలనఁగ
మహనీయ మందార మందాకినీతీర
వికచ ప్రమోదీ నీవిసరమనఁగ

గీ॥ చదల పొదలెను లక్ష్మీనంపదల నించు
మించు చాలని బట్ట జల్లించి చల్ల
వెలయు చండేశి మాక్తి కవితతులనఁగ
ప్రకట రుచిమించెఁ దారకానికర మపుడు.

సీ॥ స్థిరసింధుకామి నీసీమంత వీధికా
రమణీయ వరశిరోరత్న మనఁగ
సర్వలోకాలోక సావరాంబుధిరాజ
నంద నానందాన నంబనంగ
బహుకుంకుమాంకిత పౌరుహూతీదిశా
ఖండిత వక్షోజ మండలమన

కరదూర సంక్షిప్త కరిచర్మ సంగ్రహా
నర్త నర్తన మహా నటుఁడనంగ

గీ॥ చటుల నిశితోపలాంక విషాణకోటి
కోణ మితభూమి మండలోత్పన్న సమ్ము
దాదిమ వరాహమూర్తియో యనఁగఁ బూర్ణ
చంద్రుఁ డెలరారె సత్కళాసాంద్రుఁ డగుచు.

సీ॥ గుంపు చీకటి సొంపు సంపాదనము జేయు
తురుముఁ జుట్టుచు మెరుగులీను
తొలిదోచు లేఁజేతులడాలు తళుకొత్తు
మొగిలి రేకుంబువ్వులుగ ధరించి
యఱుత నపరభాగా కరముల సరములు
గాఁ జేసి మిక్కిలి కవల వెలసి
వెన్నెల లేనవ్వు వన్నె గన్పట్టఁగఁ
బొడతెడు యామినీ సుదతిఁజూడ

గీ॥ కలువచెలికాఁడు చెఱుకు విల్కాని జోడు
జక్కువలసూడు వేల్పుల చక్కివాఁడు
పొలుచు చలితోడు లచ్చితోఁ బుట్టువాఁడు
చందురుఁడు దోచె సౌజనానందుఁ డగుచు.

ఉ॥ కాలమహాహిజాతిని జగంబులు దష్టములైన నంధకా
రాళివిషంబుచేత విషమంతయుఁ బర్వఁగ చంద్ర నిర్విషో
ద్వేలవనిన్ ఘటించి యతివేల విజృంభిత చంద్రికాపయో
జాలములోన ముంచిన విషంబె తదంకమునై కనఁ దగెన్.

గీ॥ ఉదయగిరి దుర్గమున సముయుండు పూర్వ
దిక్పతిఘ్నుని తిమిర ప్రదీపి తోప
ధంబు గూర్చుచు నుదురంజకంబు జేసి
విధుమిషోపల మాన్యువైచె కిరవాలుదర.

గీ॥ అగ్రసితరశ్మి భద్రమై యలర మాధ్య
లాంఛన మహీధర సాంచిత లక్ష్మ మమర

చతుర్థోల్లాసము

చంద్ర బింబగంధ వహాపటచ క్రమునను
మదన బాలుండు క్రీడించు మాడ్కిఁ దోచె.

గీ॥ అభ్యుదయ మొందు శశికల శాంబురాశి
గని విజృంభింప తత్తరంగ ప్రవృద్ధ
బహుళ తరపర మా పూర్ణ బర్హిజగతి
చంద్రికా రూపమున సితచ్ఛ వినోదకేళి.

సీ॥ చండాంశుకిరణోగ్రచణశోణ కోణసం
క్రమణంబుచేత నాకాశమునను
కాలాయసంబునఁ గలుగు చూర్ణంబెల్ల
నిబిడాంధకారమై నిఖిలమునను
వ్యాపింప నంతలో నల పూర్ణచంద్రకై
తావశుద్ధపార దత్వప్రసిద్ధ
సిద్ధక్రియా సిద్ధిచేత తచ్చూర్ణంబు
రాజితోజ్జిత రజో రాజియగును

గీ॥ చంద్రికారూపమున జగజ్జాలములను
ధవళితాకారములు జేసి ధరణిగల్గు
కుశలవృత్తి చకోర పంక్తులకుముదము
సమ్మోదం బొనరించెఁ బ్రసన్నగతిని.

పాతాళతలస మాయాతి భుజంగాధి
రాజ రాజతకాంతి రాజినగఁగ
విమల పాండుద్వీప వీణావినోదన
భారతీతను కాంతి భారమనఁగ
హరజటా జూటాగ్ర ధరణీపతద్విశ
ద్గంగా ప్రవాహ ప్రకాశమనఁగ
కలశపయోరాశి ఘూర్ణంఘుళస్వన
తకల్లోల తేజః ప్రకాండ మనఁగ

గీ॥ కప్పుకలువలఁ గనిసొక్కి కాల్ప్రదొక్కి
యంబుజాకరముల చక్కి నుడగ ద్రొక్కి

వెలసె పొడవగు గిరులెక్కి కలయసిక్కి
నిండు వెన్నెల కన్నుల పండువగుచు.

గీ॥ సుధనుఁ డమృతంబు విషగర్భ మయము జేసి
చంద్రబింబము చలమున జగతిపైవ
తవిలి బహిరంత రసితా సితంబునగుచు
శోషితుల నెల్ల మునిహారి బుచ్చదొడఁగె

గీ॥ మలయు మసదంచి తాతను జ్వాలన మునను
శశికళాదళము శ్రీపుంస సరసవాజ్మ
ననను వర్ణంబు నొక్కటి పొసఁగఁ గరచె
దర్పణయటంకమున నట్టితతినిభువిని

సీ॥ సమయమహాభిఖ్య శబరుఁడుద్ధతవృత్తి
ఘనగగనారణ్య మునవనించి
యురుసుధా శనముఖ కోపహితామృత
క్షౌద్రరసాఁచ దత్తుద్రవటల
ఘనచంద్ర బింబంబు గని కళంకంబను
ధూపధూమము తొలుదొల్త వైచి
తల్పీడన మొనర్చి తతచంద్రికామయ
క్షౌద్రాతి మధురరసంబు జల్లి

గీ॥ ప్రచుర భూభాగ భాజన పాత్రయందుఁ
గలయునింపి చకోరి కాగణములకువి
నోద మొనరించి జనులెల్ల నుతులొనర్ప
వెలయుచుండెను తనదైన విభవమలర

గీ॥ అంక, కైవర్తుఁ, డంతరితాంబునిధిని
చంద్రికాతంతు సంతతి జాలమేసి
తారకామీనములబట్టి తతుణంబ
చంద్రతరినెక్కి పశ్చిమా చలముజెండె.

గీ॥ ఆకసంబనువన్నె రాయాందు నిలిచి
తారకాసైన్య మొన్న నీహారకరుఁడు

పాంథతతినిజ కరజిత ప్రాయగతిని
జేసి వేగపలాయన స్థితివహించె.

సీ॥ అక్షీణ బలమహా పక్షసితద్విప
జవనోత్ప తత్ప్రతి ధవుఁడనఁగ
ప్రాతస్సమయ యజ్వనూతనా చరితార్ధ్య
రాజోజ్వ్యలన్మరు దాప్త్రుఁడనఁగ
చరమాబ్ధి రాజ్ఞీగీపా ప్రాచ్యసాగర
తోపప్రధాన ప్రతాపమనఁగ
సమరాధి నాథ పట్టాభిషేక సమయ
జలధరోన్నత చంద్ర కలశమనఁగ

గీ॥ జలధిసుతకుహారిల్లలనలు చెలఁగి
ప్రచురతరరత్న సంచయం బుచితమగుచు
వెలయఁ బీఠంబుబెట్టిన విధము చిత్ర
భానుఁడుదయించె బహుచిత్ర భానుఁడగుచు

క॥ అటమును సుల్కాని, యఘటిత ఘటనా సామర్థ్యుఁడైన కంజాక్షుఁడు ప్రాకటసంధ్యా విధిదీర్చుచు • గుటిలాలకతోడఁగూడి కూరిమినుండెన్॥

గీ॥ ద్వారకా పురమునసుండి చారుఁడొకఁడు
నఖిల దేశంబుల చరింప నలరు మౌని
కదలి,త ద్ద్వీపమముల్ గనుచుమరల
నరుగుదెంచుతఱి పురోప వనియందు॥

వ॥ యొక్క యుద్యాన వనంబుగని

ఉ॥ ఆవనమంబు జాకరచయోవన మాహాతచిత్తభూ ఘన
శ్రీవనమధ్యసీన కృతసేవన మాతపతప్త కనం
భావన మత్స్యదార తరపావన మజ్ఞధ వావగోధితా
జీవన మాన తాగ ఫలలీన సుఖాళుల చేకనందగెన్

సీ॥ సురసాల నికరముల్ సురసాల ములగతి
బరఁగును మార్గణాస్పదములగుచు
రంభాదులు సజీవరం భాద్యులై తగు
నమృతాశనస్ఫూర్తి నతిశయిల్లి
హేమాగమంబులు హేమాగమంబులై
దనరు మరున్నికేతనము లగుచు
పూగముల్ సత్ఫల పూగంబు లనఁదగు
నవనతత్తద్విశేషములకలిమి

గీ॥ వఱలెడు ప్రవాళములు లేఁప్రవాళము లన
నొనరెనవి కుంకుమారుణ వనులఁ బొడమి
నందనవనంబనఁగఁ దోఁచు నందనవన
వప్రశస్త్రదు రాశి యవ్వరునఁజూడ

గీ॥ అట్టి వనభూమిగని ప్రేమ నందినంది
హాసమానసమున దేవ వాసవాటి
తోఁన పాటియగుచు నొక్క కోనలోనఁ
గలయ నాయా వినోదముల్ గనదలంచి

సీ॥ ఇనమనోరమములౌ ననుమస్థితిచక్ర
యానాంతికంబుల నలరఁ జూచి
పరశిలీముఖముల సరకుసేయకయుండు
పున్నాగ చయముల పొలుపుజూచి
హరిదూర్జితావయవరుచి శోభితములై
లలిమించు మావుల లావులెంచి
ఘనపదాతిక్రమమున దలిర్చినవిచి
త్రాగారముల మేలి మంతఁగాంచి

గీ॥ భోగినీభోగ భాజ్మణీ సౌగముగల
నగవిరాజత సౌధముల గమిగనుచు
హరిముఖవిలాస పత్పురమనుచు మదిని
దలఁచి చారుఁడు దారుఁడై మెలఁగి మెలఁగి

సీ॥ సింహంబులును గజసింహంబు లొకవంక
సొగసులు జూపంగఁ బొండి పొగడి
శార్దూలములు వృషశార్దూలములు నొక్క-
చోటఁ గ్రీడింపఁగఁ జూచిచూచి
నాగంబులును కేకి నాగంబు లొకచెంత
మేలముల్ సలుపంగ మెచ్చి మెచ్చి
మహిషీతతులు హయమహిషీతతులు నొక్క-
తలమున మెలఁగంగ నిలచి నిలచి

గీ॥ గవులు గట్టుక కృష్ణ సారములును శున
కములు వృషములు వృషదంశకములు వాన
రములు మేషకములును దిరసులువుగ
చూచి తలయూచి చేచాచి చోద్యమందె.

క॥ చైత్రరథమనఁగ వనమా • చైత్రరథంబగుచు మదనజైత్రరథంబై
నేత్రానంద మొసఁగె నా • గోత్రోద్ధరణాను చరునకుం బ్రియమొసఁగన్

క॥ అతులసమోన్మాద మలరించ నరిదియాలరి • నిటలతటీఘటితాంజలీపుటముదసర
వసరముకు వందిసమొనగ్నవనజనయను • గాంచ మదినెంచినాతఁడు కౌతుకమున

క॥ అటపోవ నెదుట నిలచెన్ • జటుల జటాపటలపటీర సారుహచంచూ
పుటపత్రపుటరట మరుక, రటబకపిక శుక శకుంత •పవనస్థలముల్

ఉ॥ తావలమైన తావులకు దావులనందగునట్టి పొట్టిలే
మావులువాటి చుట్టు పరిమంజుల వంజులకుంజ పుంజము
లోపల మానవిమాన ముఖలోక విలోకన సాధుమాధురీ
పావన జీవనంబుగల బావులు తస్థితి కేవలానలన్

గీ॥ పాలవాయజాల పాలజాలాంతర ప్ర
వాళపాళికలు నివాళులుగను
తత్ప్రసస్ఫురత్ప్రత స్థలనలలత్వ
మాణ రేణువులు సమంచితలుగ.

సీ॥ పగగుల్కు పగడంపు మొగరాల మగరాల
దూలంబు లొకపింతడాలు దెల్ప
పులుగు రేరాల నింపులగు రే రేరాల
పలభి పటలములు చెలువుగరప
పులునంటురాల కెంపుల నొంటురాలపై
జగిలి జగతులొక్క జిగిరయొసంగ
పలిసూడురాల నవ్వలజోడు వైడూర్య
ములభిత్తి జాలముల్ కళలసీన
గీ॥ చెలఁగు వెలఁగు రేవి చేతులను తలుపు
దొరయు మసుగుల మొరగుల వరలు తెరల
దగవు లొరయు నిరవుకొని సురగు తెరువ
లరిమురి వెలుంగ వెలయు నుప్పరిగెలోన

సీ॥ తగు మంద్ర మధ్యమా తారక క్రియ లొంటు
నస్తతంత్రుల మురదు సవరపరచి
సాలల పొందుగా సంధించి సంగమూ
దిస్వర స్థాననోద్దిష్య గాన
సప్తసప్తావృత్తి జగమూర్ఛ లిరెంచి
సూళాదికట్టుల మేళగించి
శ్రీపుంసరాగరా సి చతుష్షష్టిభే
దవివర్జితావర్జి తత్యాగతుల
గీ॥ నను మహాప్రాణ రీతుల దనరునట్ల
ముఖ్యనుప్రాణగతులను మోడమోడ
తాళకాలక్రియామాన తతులు నేర్చు
వీణచేబట్టి తనగొల్చు వెలదులరల

క॥ గానంబు సేయురాజీ వానన గానామృతాబ్ధిహాస్ల పమానా
నానాస మమానసుడయి యానక్రి నాత్మను చరుఁడు హర్షంబెసఁగన్

ఉ॥ ఈతతి వీనులందనిపి రెవ్వరొ, కాని యతాసతానతో
న్వీత వినీత గీత నవనీతర స్వప్రస్వర ప్రవాహాసం
జాతసుఖాప్తి నీనసరసారుహము లీ మునుగాద లిర్చునే
ప్రీతుడనై సనీపుడమి ప్రీతివహించెను గాన మాదుల

ఎక్కడివారో యివ్వన సమేధిత సౌధములో వసింపవీ
రెక్కడికిన్నరీ సతులో యెక్కడి చక్కని నాగకన్యలో
యెక్కడి దేవకామినులో యెక్కడి యక్షవధూ లాములో
తక్కిన వారికీ హయాయులు దక్కునె యిట్టి యమేయసంపదల్

౦॥ కనియెదగాక సేన చని గాంతిలతాంత మరంద బృందసం
జనిత సుఖప్రభూర భ్రమరసంఘుత సూరుహ జాతవాతసం
పనసమృదు ఫుల్లపల్లవనిబంధనజాల పథంబుచేతనే
గ్రొవరంగ గొంత తద్వనావనిలో దగ జూచిన సోచితంబుగా॥ వ॥ యుక్కంత

౦॥ హరిణాం కోపలవృత్తిభిత్తి తలబాహ్యాభ్యంత రోదీర్ణదే
హరుచుల్ జొప్పిల నొప్పున ప్పాంతలయ్యా భ్యాశకుంజాంతర
స్థిరకృష్ణాను చయంబు వొంచెనని రాచిల్కల్ విచించంగన
త్తరుణీరత్నములెల్ల నల్లసిలి రొత్తళ్ళ యోగ్యస్థితిన్

గీ॥ సమతవేది సద్విచారుంపు చారుంపు
దారదళిల రిందారు ముదిత
వారాహజగద్వి హారుంపు లక్ష్మి పి
హారునికిని మేలుగోర దలచి

। లీలాగత బాలాశత • శాలాతన విటపి విటప సమ్మీలితనులా
యాలయ లయనటదునవా • చాల శుకాలాపన నిపుణసరణి నరుగుచున్

। కాంచుమ తదంతరనట • కాంచీ గుణకింకిణీ ప్రకార నినాదో
దంచత్కాంచ జత్కారన • సంచయ సంచలిత హ్రాదయ సానుభవయున్

। దరియజని జనిత హర్షా • కరము కరంబునర కుసుమకతను కుసుమప
।త రచిత శైయ్యల జమ్మున • సరణులను జనంగ అంగజ ప్రతిమయుదన్

। సారమై ఘనకళా సారమైతిమిరప
సారమైక బరికాభారమమర
లలితమై కాశ్మీర కలితమై ఫాలసం
మిళితమై కస్తూరి తిలక మమర

రోప్యమై భ్రూవల్లి రూపమైనయు
తోరమై శ్రీగంధ సారమై నత్షోను
హారమై నవరత్నహార మొప్ప

గీ॥ మకుచిర విలాస విభ్రాంతి శుక్రకాంతి
హారణమైనట్టి నాసికా భరణ మొనర
నిఖిలలోక స్పృహాత్మ భూమి ఘృణ తావి
రచితమూర్తి యనందగు రాజ వదన.

సీ॥ ముత్తెంబులైనట్టి మిత్తైల తాటంక
ములుకపోల స్థలములు లసటింప
సొగసైన మగరాల జిగిగుల్కు చేస్వృక్కు
లలిత భాగంబులందళుకు లీన
వజ్ర ప్రభాజాల శుక్తిజంబులుగల్గు
ముంగరల్ మోవులం జాగలింప
ప్రవిమలస్థితిం జెందు భవ్యహారంబులు చూడ]
కుచకుంభములమీద గునిసి

గీ॥ కంకణంబులు నందియల్ కరపదముల
కళల నీనంగ హంసికా గతులబూసి
సకియలోకకోటి రాజ సారసాక్షి
ననుసరింపుచు చరియింపు టనువునేంచి.

గీ॥ పలుకుతలతి చిలుకలును నడకలకును నంచ
సంచులును మచ్చటల కెచ్చగించకోవె
లలును దరిజేరగా నేకంకలునుతోషు
నీడలై యుంచనా పువ్వుబోడులలరి.

ఉ॥ అబ్బుగ మొందియందియలు ఘల్లుఘుల్లనచు హెచ్చుగా
బొబ్బలిడన్ గడగి పువ్వుబోడులు బోనులు గూనుగొంచురా
గుబ్బల జొబ్బిలన్ మెదపుకుంకుమ సంకుమదంపుతావులా
గుబ్బెగొనంగ యాగజుని గుబ్బెతిలోయనవెల్గు నత్తఱిన్

పంచచామరము - వెలుంగుచున్న మున్నుజూడ వేదకల్ దొలంగనీ
పలానవై నిహారులై పరివారపాళికల్ చలా

చలాగనూ నతానలాజ జాలములే జెలంగ స్త్రీ
లలామసామి సోపపాల లక్షణ విచక్షణ

మహాస్రగ్ధర॥ ఘనుడా చారుండు రోచత్కనకమణిలతాకార సౌందర్య సక్తన్
వనసంచారాను రక్తన్ సరజకనక జైవాతృక స్ఫూర్జితాస్యన్
కనకాంగిన్ ల్లచాంఘ్రిన్ ఘనలి కుచకుచన్ కంబు కంఠిన్ సుహాసన్
వినమద్దిన్నర్తకచన్ సద్విమలతర నఖన్ విక్రమోష్ఠిన్ నెలంతన్

క॥ కనివిస్మయము వహింపగను • వనజాక్షుని భటుల దానా గ్నేఖరిన
వ్వనితామణి సన్నిధి కరుగు • తెనుపుగ్గల కనుమె మ్మాయలతర మధురోక్తిన్

క॥ ఎవ్వారలు జవ్వనులను • నివ్వనమున నవ్వనజ శరకేళ్లను వ్వెలుమీరా
రివ్విధిమసలుట హేతువు • నివ్వటిలన్ దెలుపు లెలము నిపుణత వెలయన్•

గీ॥ అనిన నొక్కప్రోడ చేడియ వినిచెనో మ
హాత్మ! సూర్యుతనూజ యీ హంస యాన
నామధేయంబు కాళింది నాగవెలసె
కృష్ణదేవుండు వరుడని కేరుచుండు

కాళిందీ పరిణయము

గీ॥ తెలియ మీ యున సుత ఏలితే విరాధు
వలల బడిబడివచ్చి యమ్మెలయ ఏలు
జవన పవనుని రాక వసంతసమయ
సమయ వనమున కేలించె నసమకు

శా॥ నీలావాల రసాల సాలములకున్ నీరాజన ప్రక్రియా
లోలాళిలములతో ప్రసూనకుల తలాలో కానకూల బులా
కేళాకూళుల సారసార సమధు క్రీడాని తాళుల్ నదీ
యాళీపాళు యజూడ వేడిన తదాయత్తంబు చిత్తంబునన్

ఉ॥ ఇచ్చటిమిచ్చటనొగు వంజులకుంజా ననుంజనంబులో
నిచ్చటి తేనెసో నజను లిచ్చటి నెచ్చలి డాక తీగెలా
గిచ్చటి గొప్ప కప్పురపు టీనము లిచ్చటి పొన్న గున్నలా
విచ్చటి లావి మావిగుము లెంతని యెంతయు పున్యమానసా

ఏటికివచ్చి తిచ్చటికి నెచ్చెలినిచ్చఁ జరించు వాఁడవి
చోటను గాటమైన ఘుపుజొంపము లింపుగఁ జూచి చూచినా
యాటల పాటలందవిలి యచ్చెరు వందుచు మెచ్చియుండితో
బోటితనంబులేక పలుబోకల బోక వచింపుమి స్పర్ధన్

అవివి వనజం యనుభటు, డవి యొనవలతాంగి నిగ్రహానుగ్రహాదు
ర్జనహాసుఁడైన గోపా, లునికే ననుచరుఁడ మదవిలోల మృగాక్షీ

నావినియా వినింద్యులల నాజనమెల్లను సంతసించియా
భావభవప్రభావు హరిపంకజ లోచను సచ్చరిత్రునిం
వావిఁగెల్చు కల్పతరువాటి కుటీరగతామృతాసకో
భావహాహవభావ ముఖభావములతో సమతన్ వహింపుచున్

సుఖపరవశత్వము నశశి, ముఖులతెసకిఁ బూజలొసఁగి ముదిత హృదయత
తృఖుఁడవు శ్రీకృష్ణునిమ, త్ఖుగైకొనదెమ్ము నహమ్మ సమ్మానములరన్

అనియనుప ననుపమాంగులు, కనుగొనఁగను గొనల వేడుకలు దెలుపుచు
నవ్వనితను వనితను సరణిన్, గనుగొనుమనవచ్చె ద్వారకా పురమునకున్

చారుఁడు ద్వారకా పురమున కేతెంచుట

వచ్చిరమా విహారుఁడగు వారిజలోచనుఁ బ్రేమసూచలన్
ముచ్చటలాడువారి, భవమోచను ముక్తిరసాను వేచనన్
సచ్చరితున్ వినిందితుని, సజ్జనపాలుఁ గృపావిశాలుడా
జెచ్చరఁగాంచెఁ బోషిత కుచేలుని గాంచనచేలు శ్రీహరిన్

ఇట్లుగని భక్తి పూర్వక ప్రణామంబు లొనరించి యిట్లనియె.

జలజాక్ష మీయాజ్ఞఁ దలమోప నిడుకొని
సకలదేశంబులు సంచరించి
తనర నానావినోదంబుల గనుగొంచు
కనదమితోద్యానవనములరసి
నగని ద్యోదకన దనదులంజూచి
రమణీయ కృతకశైలముల గనుచు

సకలవైభవ సంజనపదంబులగాంచి
సర్వోల్లసత్పట్టణంబు లెంచి

గీ. దేవభూములు నిత్యభూ దేవ భూము
లరసి విపుల ప్రజలనెల్ల నరసి తెలిసి
మగుడి వెచ్చునెడల నంశుమాలి తనయ
యైన కాళిందిం గనుగొంటి నతిముదమున

క॥ కనుంగొని తజ్జననాదిక • మనువొందంగం దెలిసితన్మహా మాహాముని
చెనుగొనుట గంటితత • జీవనము త్వదాయ త్తమైనవారణ భ కిన్

వ॥ మఱియు నయ్యమునా నాసమీపంబున.

మ॥ విలసిల్లున్ నదితీ స్తతః పటునటా విస్ఫార భూజాతభూ
షలితాంతా తంతాంత సంతత దరస్ఫు తనంజాతప
మ్మిళితామంద మరంద వారిలహరీమి శ్రీ భవద్వ్యస్త
త్యలఘు ప్రాభవవైభవం బులకు నిత్యానంద సంధానమై

ఉ॥ సుప్రకాశాఢ్య పుష్ప సమయోరు చరత్పికశారి కీరస
ల్లాపక లాపకోకిల విలాస విలాస విలాసి నీజని
స్వాపకృదుత్తృణద్యుతిల సద్ధరిశేఖర కంధరసప్రమీ
లాపహచకర్వాక సజలాశయ కేళివనంబు గన్గొనన్

ఉ॥ చిప్పిలు తేనెవాకలును సేతువులోయన నొప్పుపుప్పొడుల్
దెప్పరమైన కప్పురపు దిప్పలు నొప్పుల కప్పులైనపూ
చప్పరముల్ విరుల్ గలుగు జాజులపొంజులు మల్లెపూగాల్
గుప్పున వాసనల్ దొలుకు గుజ్జుమామావులు తావు రంజగన్

క॥ సుమహిత మతినావన మం • ధ్యములనంగలయందు చిరుగుసమ్మోదము మనో
రమణీయాంగి సుతంగజ • గమనన్ నిరుపమిత కన్య కామణి గంటిన్

ఉ॥ చూచితి దేవతా సతులం జూచితి యక్షపయోజ నేత్రలం
జూచితి నాగకన్యకలం జూచితి సాధ్యవధూల లామలం
జూచితి కిన్నరాంగనలం జూచితి సర్వజగల్ల తాంగులం
జూచితిగాని యీపడతి జోడగు చేడియం జూడనెచ్చటన్

గీ॥ పేరుకాళింద నీపయి ప్రేమయుంచి
నిలచె నన్నమోఘంగని నీరజాక్షి
యనిన సర్వజ్ఞమూర్తియా నబ్జనేత్రు
డాత్మలో హర్షమొందుచు నాక్షణంబ.

సీ॥ రాజీవనేత్రుఁ డింద్రప్రస్థ పురమునకి
నుజన్ముఁడైన సాత్యకియుఁ దాను
వచ్చి ధర్మజ భీమ వాసవతనయుల
దేయులఁ గనుఁగొని ప్రియమొసంగి
సతిపరీరంభముల తృప్తులుగఁ జేసి
కుంతిదేవికి మ్రొక్కి కుశలమడిగి
పాంచాలసుతను సంభావించి ధర్మజు
ననుమతి విశ్వకర్మను బిలంచి
గీ॥ చిత్రచిత్రసభ వారి కందముగ నొసఁగి
యక్కటను కొన్ని నెలలుండి యొక్కనాఁడు
స్వర్ణరథమెక్కి దేవతా సార్వభౌము
డడరి వాహ్యాళి వెడలు నయ్యవసరమున.

వ॥ తదభిప్రాయంబు గనుఁగొంచి ధర్మజుండును

గీ॥ మహితుఁ డర్జునుఁడును తాను హితులుగొలువ
గొలువు కూటంబు లోపలఁ గూరుచుండి
శౌరి మగనాఁట వినోదంబు సంధిఁ దెలిసి
తలపవలెనని యనిమొ భూతలవరుండు.

శా॥ వేగము వాఁడు విడనక వీనుఁ గూడిన వేటపోలరుల్
రాగము సేయుఁ దిప్పండన రాజ వరాజ్ఞను యోగ శౌరికిన్
సాగిలి కాము నీనుసుమ సాయకు నాయకు నాజ్ఞబూనివా
కేగి కిరాతజాతులు ననేకుల నేర్పడు వర్ రయంబునన్

మ॥ కరులుం దత్తమహాజి తళ్కత కసుల బృధురథచక్రములు కలిత రథులునో
హారులున్ ధిక్కృత భాస్కర హాస్యులై గొలువంగ బురవరాశి క్రమతన్
ఉ॥ తురగము నెక్కి బాణభరతూణ శరాసనభాసమానుఁడై
నరుఁడరు దేర తద్గతి సనాథుని యోజ్యులు వెంటనంటి రా

నిరతి శయాను మోదుఁడగు నీరజలోచనుఁ డర్జునుండును
స్ఫురమృగ సంఘ సంఘటిత భాసిగుహాటవిజాది వేద్యచే.

సీ॥ ఖర్జూర కదళీ కాకమ్రా కాంచన
క్రముక జంబూకదంబ కిర్మీరకా
బంధూక పాటల పారిభద్రక సిద్ధ
చందన మందార కుందనాళి
మాతులుంగలవంగ మాకందమాలూర
నారికేళనాల తిలకాలికాశ్వ
తాల తక్కోలకుల హింతాల సాలసాల
నాగకేసరాశోక నారంగ

గీ॥ పనస పున్నాగ శాల్మలీ సరళ ఖదిర
చంపకైలాలవంగాది మానపస్త్ర
సుమచిరామోద మానఫల భరితమగుచు
గహన రాజంబులోఁ జూచి కౌతుకమున.

ఉ॥ దుర్జయ విద్విషత్ప్రకర దుర్మద మోహన పాశుపత ప్రభో
పార్జిత సర్వభూమి భృదుపాయన సంభృతగేహ కాక వీ
ర్యార్జున విక్రమ క్రమ భుజార్గళ నిర్గళదస్త్ర శస్త్ర సం
భర్జిత కాలకేయుఁడగు పార్థుఁడు వేట సమింజ యుంపుచున్.

క॥ శంపాభవక్త్రీవక్త్రజ ఝంపావినిపాత ఘృష్ణ పాషాణ సే
సంపాతాభిరతిని స్త్రీ లింపాధిపసంభవుండు ఘనలోకస్తుత.

చ॥ శరభవనాభ్రమాన తన చాపము సజ్యము చేసి ద్వరిత
శరములు సామి సోమము ఖశిస్త్రి యుగ్మ గోనిచుండు చివ్వసన
గిరికిరి దాకసేయుమను కాంస్యకటం కృతుఁడంచు శంకఁ
శరధులు మ్రోయ చేయుచును సారసకాంబుజ వేగ ముప్పెనన్.

చ॥ గమిగొని దుష్ట సత్త్వములు కిష్కింధ బద్ద్వషి జేసినల్లు తమ
త్తుమురుగఁ జేసిడాసి బలుతూపులనేసి విధుంతుఁడ క్రియా

గమరధరత్వ సూతయుగముఖ్యుఁ డవృష్ణ్యుడ యుతుఁడై మహో
గ్రసుమృగలాంఛనాభ మృగప స్థితిమై పిలసిల్లి వెండియున్.

చ॥ కనకలతావితాన రుచికాయ విలాసనికుంజపుంజలన్
ఘనఘనధానగామ మృగకౌతుక సంగరయుక్తి దదన్యదు
ర్జన హరిణ ప్రకాశ [illegible] ప్రకటించెన్ మహా
వన మృగయా వినోద [illegible] క్రమ విక్రమంబుగన్.

వ॥ అర్జునుంగనుగొన నతండు.

క॥ పాదవంగలేక మదికిం పావునన్ నిలుచు మెకములకు గొప్పమి చేయున్
పదముగము జేయు వి[illegible] బలు [illegible] దమునకు మొకమున్.

గీ॥ [illegible] వీరిని [illegible] బెగడ జేసి
[illegible] మూ [illegible]
చటుల [illegible] జనితకాండ
సిద్ధవేదండ పటుతుండ [illegible].

క॥ కాంతారమే [illegible] తావని కాంతారమునుండు చిత్రకాయుని కాయూ
నంతారమణీయ గ్రహ [illegible] ప్రశమితాన్వేషణుండై.

గీ॥ పోటుమాసులైసట్టి రాటువేట
కాండ పెక్రుండ వేండవాగ జెన్ప
నసుక మోహా దోస్సార వనవిహార
మృగపిదార [illegible] చుకడరి.

సీ. ప తేక కుట్రత్త వలభోక మొకపుచే
వలనాక కడగించి మొగుచువారు
మగుల నేయక వాని [illegible] జేయక మేని
యురుల సాయకముల కొనగువారు
వివరంబులన్ జొచ్చి వివరంబులందాసి
వివరంబులం గ్రోసి వేయువారు
నెదురించు లేమితమ్మెదిరించు వానినే
యదురించు తూపుల గుదులుగాగ

తే॥ పరపురైసట్టివానిని బరువువారు
తరము లేనట్టి వానినిఁ దరుముువారు
తెంపుగలవాని నెల్లను దెంపువారు
వేయుదరపడి వానిని వ్రేయువారు.

క॥ పరచుచుఁ గడు వెరచుచుఁ గడు, నరచుచు సాధ్వసము నొంది యలతగనుమ్మ్యగో
త్కరముల పరిసరములగిరి • నరములలోఁ డాగఁ జూచి వారలు బదయుచే.

గీ॥ వేటఁ జాలించి యప్పుడ వ్రేలకాంచు
మిసిమిగల గోవజవ్యాజ మృగమదంబు
నగరుసారంబు శ్రీగంధ మొగి గ్రహించి
కృష్ణుని గొనంగ వారు తృప్తి గొనరె.

వ॥ అంత.

క॥ దాహము గొనుచు సంచరిసితే • వాహమ్ము స్పైకత గంధ పవ్యానిల
వ్యూహాన గల యమునాపురి • వాహంబున నిశ్ర్గోల నచ్చినయదుఁటఁ.

సీ॥ కలితాకలంక రాకాచంద్ర బింబంబు
లాలితస్ఫిర చంచ లాలతికయు
పిచ్ఛలపరకాన భిజ్ఞన్మృణాళముల్
సంతాత విశ్లేష చక్రయుగము
నిత్యవికసన్ప్రసూన జయుగళముల్
స్ఫూర్తతాళ గర్వ్య శశనములు
కీర ముఖాస్పృశ్య చారుబింబఫలంబు
చికిలిచాయనుంచగు మెరుగు మొలకు

గీ॥ నెనయుఁదగు నేమొ ముఖముతో తనువుతోడ
హస్తములతోడ వక్షోరుహములతోడ
వెడదకన్నులతోడ బొందొడలతోడ
వాతెఱతో పక్కుల తోనల నాతినరె.

సీ. పాదాంగుళీస్ఫుకా నానమ్ముల్ మంజీర
నాదంబు లేమి మోహా తెనుగ.

కంకణ ఝణఝణత్కార రవంబులు
కాంచీరవంబులు గలసినెలయ
నవరత్నమయచోళ భవదీప్తులను గబ్బి
గుబ్బల కాంతులు గూడుకొనఁగ
మాణిక్యతాటంక మహితద్యుతులు గండ
మండలంబులతో నిండుకొనఁగ

గీ॥ జఘనజచ్ఛవియు ధృతి యచ్ఛవిజలంగి
నాసికామౌక్తిక ప్రభల్ భాసమాన
భవ్యమాణామణి ప్రభల్ బలసియుండ
నొప్పు కాళింది యంచు మూర్తి యుర్వి వెలసె

వ॥ అటులు వెలయుచున్న కాళిందిఁ గాంచి.

గీ॥ ఇటులఁ గాంచి తదాకృతి నభినుతించి
తనదు చాతుర్య మెంచ విధాత్రఁ బొగడి
పాదము చేయించి రమ్మని పూనిపంపి
నాడసి గాంచి మరిగించ నయముగ నించి

గీ॥ తరుణి నీవెవ్వ రెవ్వరి దానవేడి
నీదునామంబు నీ కోర్కె నిక్కముగను
వినవలతు వచింపుమా యనుచు సెలవిడఁ
